
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5

విశాఖపట్నం
జిల్లా వార్తలు
శనివారం 5 జూలై 2025

రామావతారంలో జగన్నాథుడు



వన్‌టౌన్‌లోని టర్నర్ చౌల్ట్రీలో జగన్నాథస్వామి శుక్రవారం రామావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారికి రాష్ట్ర హోం శాఖా మంత్రి వంగలపూడి అనిత పట్టు వస్త్రాలు సమర్పించారు. విజయనగరం జిల్లా రామతీర్థం దేవస్థానం నుంచి స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

-మహారాణిపేట/ఆంధ్రజ్యోతి

మన్యం వీరునికి ఘన నివాళి



అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా పద్మనాభం మండలం పాండ్రంగిలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రి కందుల దుర్గేశ్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి సందీప్, తదితరులు

-వార్త 8వ పేజీలో



ఐకానిక్ టవర్ నమూనా

మధ్య తరగతికి ఫ్లాట్లు

మధురవాడలో 50 అంతస్థుల ఐకానిక్ టవర్

- వుడా మిథిలాపురి కాలనీ, మారికవలస, వేపగుంట తదితర ప్రాంతాల్లోనూ నిర్మాణం
- వీఎంఆర్‌డీఏ ప్రణాళిక

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

మధ్య తరగతి ప్రజలు భరించగల ధరలతో గృహాలు నిర్మించి ఇవ్వడానికి విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) కొత్త ప్రణాళికతో ముందుకువచ్చింది.

మధురవాడ (రుషికొండ)లో పెబ్బల్ టవర్స్ పక్కనే సంస్థకు ఉన్న 4.07 ఎకరాల విస్తీర్ణంలో 50 అంతస్థులతో ఐకానిక్ టవర్ నిర్మించాలని నిర్ణయించింది. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి కూడా తీసుకుంది. కేవలం భూమిని (సర్వే నంబరు 331/1) మాత్రమే పెట్టుబడిగా పెట్టి జాయింట్ వెంచర్/పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ)తో ఈ నిర్మాణం చేపడుతుంది. ఇందులో 3 బీహెచ్‌కే, 4 బీహెచ్‌కే, 4 బీహెచ్‌కే డ్యూప్లెక్స్ ఫ్లాట్లు ఉంటాయి. మొత్తం ఆరు టవర్లలో నిర్మాణం వస్తుంది. క్లబ్ హౌస్, స్విమ్మింగ్ పూల్, చిల్డ్రన్ ప్లే ఏరియా, పూల్ డెక్, సైక్లింగ్ ట్రాక్, జాగింగ్ ట్రాక్ తదితర అత్యాధునిక వసతులతో వీటిని నిర్మిస్తామని వీఎంఆర్‌డీఏ చైర్మన్ ... మిగతా 6వ పేజీలో

సీబీఎస్ఈ వైపు మొగ్గు

తగ్గుతున్న స్టేట్ సిలబస్ విద్యార్థులు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

స్టేట్ కంటే సీబీఎస్‌ఈ సిలబస్ అయితే తమ పిల్లలకు భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయని తల్లిదండ్రులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రస్తుత విద్యా సంవత్సరంలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గింది. కార్పొరేట్, పెద్దస్థాయి సీబీఎస్‌ఈ పాఠశాలల్లో మాత్రం పెరిగాయి. నగరంలో పిల్లలు ఎక్కువగా సీబీఎస్‌ఈ సిలబస్ బోధించే పాఠశాలల్లో చేరుతున్నారు. అదే గ్రామీణ ప్రాంతంలో తల్లికి వందనం పథకం అందిన పలువురు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపుతున్నారు.



గత విద్యా సంవత్సరంతో పోల్చితే ప్రస్తుత విద్యా సంవత్సరం జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు 16,587 మంది తగ్గారు. గత విద్యా సంవత్సరం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకూ 72,678 మంది విద్యార్థులు ఉండగా ప్రస్తుత ఏడాది బుధవారం వరకు 66,515 మంది ఉన్నారు. అంటే గత ఏడాది కంటే 6,163 మంది తగ్గారు. ఒకటో తరగతిలో గత ఏడాది 4,011 మంది చదవగా, ప్రస్తుతం అదే తరగతిలో ఇంతవరకు 3,048 మందే ప్రవేశాలు పొందారు. అంటే 963 మంది తగ్గారని విద్యా శాఖ ... మిగతా 6వ పేజీలో

- ప్రభుత్వ, స్టేట్ సిలబస్ కలిగిన ప్రైవేటు పాఠశాలల్లో కలిపి గత విద్యా సంవత్సరం **3,44,209** మంది విద్యార్థులు
- ప్రస్తుత విద్యా సంవత్సరంలో **3,24,180** మంది
- గత ఏడాదితో పోల్చితే **16,587** తగ్గుదల
- ఒకటో తరగతిలో పడిపోయిన అడ్మిషన్లు

ఓపెన్ స్పేస్‌కు ఎసరు!

- లేఅవుట్లలో ఎడాపెడా బదలాయింపులు
- కోటనరవలో 180 చదరపు గజాలు రహదారి కోసం ప్రైవేటు వ్యక్తికి అప్పగింత
- తెర వెనుక కూటమి నాయకులు

విశాఖపట్నం, జూలై 4 (ఆంధ్రజ్యోతి):

నగర శివార్లలో వివిధ లేఅవుట్లలో ఓపెన్ స్పేస్ కింద జీవీఎంసీకి దఖలు పడిన భూములను ఎడాపెడా కొల్లగొడుతున్నారు. తమ భూములకు మార్గం లేదని, ఎదురుగా, పక్కనున్న లేఅవుట్ ఓపెన్ స్పేస్ ఇస్తే దానికి బదులుగా వేరే భూమి ఇస్తామంటూ జీవీఎంసీకి దరఖాస్తు చేస్తున్నారు. ఆ తరువాత కూటమి నాయకులను పట్టుకొని గుట్టుచప్పుడు కాకుండా అనుకున్న పనులు పూర్తి చేసుకుంటున్నారు.

జీవీఎంసీ జోన్-2 పరిధిలోని ఆరో వార్డు..మధురవాడలో పార్కు స్థలాన్ని ఆ విధంగానే కూటమి నాయకులు వేరే వారికి ఇప్పించిన విషయాన్ని 'పార్కు స్థలం పాయె' శీర్షికతో శుక్రవారం 'ఆంధ్రజ్యోతి' వెలుగులోకి తెచ్చిన సంగతి తెలిసిందే. ఇలాంటిదే జోన్-6, 88వ వార్డులో జరిగింది. నరవ గ్రామంలోని కోటనరవలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాల కోసం వేసిన లేఅవుట్ (సర్వే నంబర్ 10/9బి)లో ఓపెన్ స్పేస్‌గా ఉన్న 180 చ.గజాల స్థలాన్ని తమ స్థలంలో రాకపోకలకు ఇవ్వాలని మళ్ల రమణ అనే వ్యక్తి దరఖాస్తు చేసుకున్నారు. దానికి బదులుగా అదే ప్రాంతంలో సర్వే నంబరు 10/9ఏలో 180 గజాలు ఇస్తామని ముందుకువచ్చారు. దీనికి స్థానిక ప్రజా ప్రతినిధి సహకారం అందించడంతో జీవీఎంసీ సిఫారసు మేరకు పురపాలన, పట్టణాభివృద్ధి శాఖ స్థలం మార్పిడికి ... మిగతా 6వ పేజీలో

వేపగుంట-పినగాడి రహదారికి మోక్షం

తొలి విడత 60 అడుగుల మేర విస్తరణ

- రూ.14.8 కోట్లతో 4 కి.మీ. రహదారి నిర్మాణానికి ముందుకు వచ్చిన వీఎంఆర్‌డీఏ
- జీవీఎంసీ నిధులతో మరో 3 కి.మీ....

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

వేపగుంట-పినగాడి మార్గానికి ఎట్టకేలకు మోక్షం లభించనున్నది. ఈ రోడ్డు పనులు చేపట్టడానికి వీఎంఆర్‌డీఏ ముందుకువచ్చింది. సుమారుగా రూ.14.8 కోట్ల వ్యయంతో 4 కి.మీ. రహదారి నిర్మించాలని శుక్రవారం జరిగిన బోర్డు సమావేశంలో తీర్మానం చేసింది. దీంతో ఏళ్ల తరబడి ప్రయాణికులు ఎదుర్కొంటున్న కష్టాలకు మోక్షం లభించనుంది.

విశాఖపట్నం నుంచి అనకాపల్లి మీదుగా తుని, అన్నవరం, కాకినాడ, రాజమహేంద్రవరం రోడ్డు మార్గాన వెళ్లే వారిలో 90 శాతం మంది వేపగుంట నుంచి పినగాడి మీదుగా కొత్తగా నిర్మించిన జాతీయ రహదారిపైకి వెళతారు. అయితే ఈ మార్గం మొత్తం పాడైపోయింది. గోతులు పడి ప్రయాణానికి అష్టకష్టాలు పడాల్సి వస్తోంది. ఈ రూటులో రెండు నెలలు తిరిగితే ఏ కారు అయినా, ద్విచక్ర వాహనమైనా కచ్చితంగా మరమ్మతుల కోసం షెడ్‌కు వెళ్లాల్సిందే. అంత దారుణంగా ఉంటుంది. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ కష్టాలు తీరిపోతాయని భావించారు. అన్ని రహదారులు బాగు చేసినా, దీనిని ... మిగతా 6వ పేజీలో



వేపగుంట-పినగాడి మార్గంలో చీమలాపల్లి వద్ద అధ్వానంగా ఉన్న రహదారి



దుర్గానగర్ వద్ద గతుకులమయం



కప్పస్తంభం వద్ద మాధవ్ దంపతులు

రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషిచేస్తా

- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్

సింహాచలం, జూలై 4 (ఆంధ్రజ్యోతి):

రాష్ట్రాన్ని దేశంలో ప్రథమ స్థానంలో నిలపాలనే లక్ష్యంతో పనిచేస్తానని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ అన్నారు. ఆయన కుటుంబ సమేతంగా శుక్రవారం సింహాచలం వరాహ లక్ష్మీనృసింహస్వామిని దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాధవ్ మాట్లాడుతూ కూటమి పార్టీల నేతలందరితో కలిసి రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని నిశ్చయించుకున్నట్టు ... మిగతా 6వ పేజీలో

వైద్యుడిపై సీబీఐ

- నగరానికి చెందిన డాక్టర్‌తో పాటు మెడికల్ కళాశాల డైరెక్టర్‌పై చార్జిషీట్
- అనుమతుల వ్యవహారంలో అక్రమాలు
- లంచాలతో అధికారులను ప్రలోభ పెట్టినట్టు అభియోగాలు
- వైద్య వర్గాల్లో కలకలం



విశాఖపట్నం, జూలై 4 (ఆంధ్రజ్యోతి):

మెడికల్ కాలేజీల తనిఖీల్లో అడ్డగోలు వ్యవహారాలకు పాల్పడిన పలువురిపై సీబీఐ అధికారులు కేసు నమోదు చేశారు. దేశవ్యాప్తంగా 36 మందిపై సీబీఐ అధికారులు కేసులు నమోదు చేయగా, వారిలో విశాఖకు చెందిన ఒక వైద్యుడు, మరో ప్రముఖ ఆస్పత్రి డైరెక్టర్ కూడా ఉండడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. సీబీఐ దాఖలు చేసిన చార్జిషీట్‌లో నగరానికి చెందిన డాక్టర్ కృష్ణకిషోర్, ఓ ఆస్పత్రి డైరెక్టర్ వెంకట్ పేర్లు ఉండడంతో వైద్య వర్గాల్లో కలకలం రేగింది. ఈ కేసు విషయానికి వస్తే...నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఎప్పటికప్పుడు మెడికల్ కళాశాలల్లో మౌలిక వసతులు, ఫ్యాకల్టీ, ఇతర వివరాలను పరిశీలిస్తుంటుంది. అక్కడి పరిస్థితులను బట్టి ప్రవేశాలకు అనుమతులు జారీచేస్తుంది. ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు చెందిన వైద్యులను తనిఖీల నిమిత్తం పంపిస్తుంటుంది. అయితే, ఇలా వెళ్లిన వైద్యులతోపాటు నేషనల్ మెడికల్ కౌన్సిల్‌కు చెందిన అధికారులను ప్రలోభపెట్టి కొన్ని కాలేజీలు అనుమతులను తెచ్చుకున్నట్టు సీబీఐ విచారణలో తేలింది. ఈ వ్యవహారంలో భారీ మొత్తం చేతులు మారినట్టు గుర్తించారు. విశాఖకు చెందిన డాక్టర్ కృష్ణకిశోర్ కూడా అడ్డగోలు వ్యవహారంలో కీలకంగా వ్యవహరించినట్టు సీబీఐ అధికారులు గుర్తించారు. నగర పరిధిలోని ఒక ప్రైవేటు మెడికల్ కాలేజీ నుంచి సుమారు రూ.50 లక్షల వరకు తీసుకున్నట్టు సీబీఐ అధికారులు తేల్చారు. సదరు ఆస్పత్రి డైరెక్టర్ అనుమతుల కోసం అడ్డగోలు వ్యవహారానికి పాల్పడినట్టు నిర్ధారించారు. ఈ మేరకు ... మిగతా 6వ పేజీలో

తహశీల్దారు చేరికపై సందిగ్ధం

- ఆనందపురం మండలానికి శ్రీవల్లి నియామకం
- వారం క్రితం పోస్టింగ్
- ఇప్పటివరకూ బాధ్యతలు స్వీకరించని వైనం



టి.శ్రీవల్లి

విశాఖపట్నం, జూలై 4 (ఆంధ్రజ్యోతి):

ఆనందపురం తహశీల్దారుగా టి.శ్రీవల్లి బాధ్యతల స్వీకారంపై ఇంకా సస్పెన్స్ కొనసాగుతుంది. తహశీల్దారుగా శ్రీవల్లికి పోస్టింగ్ ఇస్తూ గత నెల 28వ తేదీన కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ ఉత్తర్వులు జారీచేశారు. గత నెల 30వ తేదీ లేదా ఈ నెల ఒకటో తేదీన ఆమె విధుల్లో చేరాలి. కానీ ఇంకా చేరలేదు. ఆమెను ఆనందపురం తహశీల్దారుగా నియమించడంపై భీమిలి ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తంచేసినట్టు చెబుతున్నారు. పోస్టింగ్ గురించి ఆయనకు సమాచారం ఇవ్వకపోవడమే అందుకు కారణమంటున్నారు. వాస్తవానికి శ్రీవల్లిని ఆనందపురం తహశీల్దారుగా పంపేందుకు జిల్లా యంత్రాంగం కూడా సుముఖంగా లేదు. గాజువాక తహశీల్దారుగా ఆమె పనితీరుపై అంత సంతృప్తి చెందనందునే గత నెల తొమ్మిదో తేదీన చేపట్టిన సాధారణ బదిలీల్లో వీఎంఆర్‌డీఏలో ప్రత్యేక తహశీల్దారుగా పోస్టింగ్ ఇచ్చారు. అయితే ఆమె వీఎంఆర్‌డీఏలో చేరలేదు. భూపరిపాలన ముఖ్య కమిషనర్ కార్యాలయంలో పనిచేసే ఆమెను రెండేళ్ల క్రితం విశాఖ జిల్లాలో తహశీల్దారుగా పనిచేయాలని ఆదేశించారు. రెండేళ్లు పూర్తయిన తరువాత మరో ఏడాదికి అనుమతి పొందారు. ఈ దశలో చేపట్టిన బదిలీల్లో ఆమెను అప్రాధాన్యమైన వీఎంఆర్‌డీఏ ప్రత్యేక తహశీల్దారుగా నియమించడంతో తిరిగి భూపరిపాలన ముఖ్య కమిషనర్ కార్యాలయానికి వెళ్లిపోవాలని భావించారు. అయితే విశాఖ జిల్లాలో ప్రధానమైన మండలానికి తహశీల్దారుగా ఆమెకు పోస్టింగ్ ఇవ్వాలంటూ కలెక్టర్‌కు అమరావతి నుంచి ఆదేశాలు అందాయి. ఈ మేరకు శ్రీవల్లిని గత నెల 28న ఆనందపురం తహశీల్దారుగా నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఉన్నత స్థాయిలో ఒత్తిడి తీసుకువచ్చి పోస్టింగ్ సంపాదించుకున్నా భీమిలి ఎమ్మెల్యే ససేమిరా అనడంతో ... మిగతా 6వ పేజీలో

ఇళ్ల లబ్ధిదారులకు అదనపు సాయం

- బీసీ, ఎస్సీలకు రూ.50 వేలు, మైదాన ప్రాంత గిరిజనులకు రూ.75 వేలు
- ఇప్పటివరకూ రూ.2.87 కోట్లు మంజూరు
- 860 మంది లబ్ధిదారులకు ప్రయోజనం



ఆనందపురం మండలం శొంఠ్యాం గ్రామంలో అసంపూర్తిగా ఉన్న ఇంటి ముందు హౌసింగ్ పీడీ సత్తిబాబు. పక్కనే ప్రభుత్వ ఆర్థిక సాయంతో పూర్తిచేసిన ఇల్లు

విశాఖపట్నం, జూలై 4 (ఆంధ్రజ్యోతి):

వైసీపీ పాలనలో అసంపూర్తిగా ఉండిపోయిన ఇళ్ల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం అదనపు సాయం అందజేస్తోంది. బీసీ, ఎస్సీలకు రూ.50 వేలు, మైదాన ప్రాంత గిరిజనులకు రూ.75 వేలు, ఏజెన్సీ గిరిజనులకు రూ.లక్ష వంతున సాయం ఇస్తామని సీఎం నారా చంద్రబాబునాయుడు గత ఏడాది డిసెంబరులో ప్రకటించారు. అందుకు అనుగుణంగా విశాఖ జిల్లాలో 860 మంది బీసీ/ఎస్సీ/ఎస్టీ లబ్ధిదారులకు రూ.2.87 కోట్లు మంజూరుచేశారు. పనులు చేపట్టిన మేరకు లబ్ధిదారుల ఖాతాలకు సొమ్ములు జమ చేస్తున్నారు.

గత ప్రభుత్వం గ్రామీణ మండలాల్లో మూడు వేలకు పైగా ఇళ్లు మంజూరుచేసింది. ఇంటికి కేంద్రం ఇచ్చిన రూ.1.5 లక్షలకు అదనంగా ఉపాధి హామీ పథకం కింద రూ.30 వేలు రాష్ట్రం మంజూరుచేసింది. మొత్తం రూ.1.8 లక్షలతో లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం చేపట్టారు. సొంత స్థలాలు లేని వారి కోసం గ్రామాల్లో ప్రభుత్వ స్థలాల్లో లేఅవుట్‌లు వేశారు. అయితే పెరిగిన ఇళ్ల సామగ్రి ధరలతో స్థోమత లేని వారు నిర్మాణాలు పూర్తిచేయలేకపోయారు. కొందరు స్లాబ్‌ల వరకు, మరికొందరు గోడల వరకూ నిర్మించి విడిచిపెట్టేశారు. అయితే కూటమి ప్రభుత్వం రాగానే అసంపూర్తి ఇళ్లకు కేటగిరీల వారీగా కొంత సాయం అందించాలని నిర్ణయించి నిధులు మంజూరుచేసింది. ఈ నేపథ్యంలో 2024 డిసెంబరు పదో తేదీ నాటికి బీసీ, ఎస్సీ ఎస్టీ వర్గాలకు చెందిన 860 మందిని గుర్తించి వారి ... మిగతా 6వ పేజీలో

సమ్మెకు మద్దతుగా సీఐటీయూ బైక్ ర్యాలీ

భీమునిపట్నం (రూరల్), జూలై 4 (ఆంధ్రజ్యోతి) : ఈనెల 9న జరగనున్న అఖిల భారత సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సీఐటీయూ నాయకులు శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వ హించారు. చిట్టివలసలోని సీటూ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ గొల్లవీధి, బైపాస్ రోడ్డు, ఆటోస్టాండు, రాములమ్మ థియేటర్ మీదుగా చిప్పాడ గ్రామం వరకూ జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ సమ్మెలో కార్మికులు భారీ ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలని, నాలుగు లేబర్ చట్టాలను రద్దు చేయాలని, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీటూ జోన్ అధ్యక్షుడు మూర్తి, ప్రధాన కార్యదర్శి అప్పలనాయుడు, నాయకులు నీలాతి రాము, రాజు, నమ్మినాయుడు, ముగడ ఈశ్వరరావు, రీసు చెన్నారావు, పంపాన సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థుల్లో కళా వికాసం పెంచాలి'

తగరపువలస, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థుల్లో కళా వికాసం పెంచాలని కోరుతూ వివిధ ఉన్నత పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాళ్లకు కళా సాహితీ సంస్థ సభ్యులు శుక్రవారం వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సంస్థ తరపున ఉచితంగా శిక్షణ అందిస్తామని, పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందిస్తామని తెలిపారు. ఈమేరకు తగరపువలసలో నాలుగు ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మూడు ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో వినతి పత్రాలు ఇచ్చి, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాసాహితీ సంస్థ అధ్యక్షుడు, వర్మ, సభ్యులు సన్యాసినాయుడు, కోటేశ్వరరావు సూర్య శ్రీనివాసరావు, లక్ష్మణరావు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

దివీస్‌లో భద్రతా ప్రమాణాలు పరిశీలన

భీమునిపట్నం (రూరల్), జూలై 4 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణలోని ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదం నేపథ్యంలో రాష్ట్ర పరిశ్రమల చీఫ్ ఇన్‌స్పెక్టర్ వి. సురేశ్ శుక్రవారం చిప్పాడ దివీస్ కర్మాగారాన్ని సందర్శించారు. కంపెనీలో పలు విభాగాలను సందర్శించి, భద్రతా ప్రమాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా దివీస్ భద్రతా విభాగం మాక్ డ్రిల్ ప్రదర్శించింది. అనంతరం సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కంపెనీ డైరెక్టర్ ఎస్. దేవేందరరావు, ఉపాధ్యక్షుడు ఎల్‌వీ రమణ, భద్రతా విభాగం కమిటీ చైర్మన్ రమణ, కార్యదర్శి ఎం. చంద్రశేఖర్, జనరల్ మేనేజర్లు కె. సుబ్బారావు, ఏజీఎం ఐఎల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టాఫీసు భవనం మార్పు

భీమునిపట్నం, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని పెద్దబజారు శివాలయం వీధిలో ఉన్న సబ్ పోస్టాఫీసును మెయిన్ రోడ్‌లో ఉన్న భవనానికి మార్పు చేశామని సబ్ పోస్ట్ మాస్టర్ బోని చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. చిన్నబజారు పాత శ్రీనివాసా సినిమా హాలు ఎదురుగా ఉన్న ఎస్‌బీఐ ఏటీఎం, మీసేవా కేంద్రాలున్న వాణిజ్య సముదాయం భవనంలోకి భవనాన్ని మార్పు చేశామని చెప్పారు. పట్టణవాసులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

అప్పన్నకు ఒడిశా భక్తుల పుష్ప సేవ

సింహాచలం, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామికి ఒడిశాకు చెందిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త లక్ష్మీకాంత్ నాయక్ శిష్య బృందం శుక్రవారం పుష్ప సేవ చేశారు. వేకువజామున ప్రభాతారాధనలు తరువాత చామంతి, గులాబీ, మల్లె, జాజి, లిల్లీ, తదితర పలు రకాల పుష్పాలను, అరటి, మామిడి, జామ వంటి పలు రకాల పండ్లను బుట్టల్లో తీసుకువచ్చి అంతరాలయంలో పూజలు చేశారు.

వంగవీటి రంగాకు నివాళి

సింహాచలం, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : వంగవీటి మోహన రంగా జయంతి పురస్కరించుకుని 98వ వార్డు గోశాల కూడలిలో ఉన్న ఆయన విగ్రహానికి పలు పార్టీల నాయకులు శుక్రవారం పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో అడివివరం సహకార పరపతి సంఘం పాలక మండలి అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి, డైరెక్టర్లు ఆకుల నాగరాజు, మజ్జి దర్మరాజు, గ్రామ మాజీ సర్పంచ్ పాశర్ల ప్రసాద్, ఎస్‌వీఎల్ఎస్ వాకర్స్ క్లబ్ అధ్య క్షుడు గొర్లె నాగార్జున, తూర్పు కాపు సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర నేతలు పాల్గొన్నారు.

పర్యాటక రంగంతో ఉపాధి : మంత్రి దుర్గేశ్



విద్యార్థుల అభినందన కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, సన్ స్కూల్ సీఎండీ శ్రీకాంత్ జాస్తి

డాబాగార్డెన్స్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): పర్యాటక రంగంలో విస్తృతమైన ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే ఉజ్వలమైన భవిష్యత్ దక్కుతుందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సన్ ఇంటర్నేషనల్ సిటీ క్యాంపస్ విద్యార్థులతో ఆయన 'పర్యాటక రంగ అభివృద్ధి.. ఉపాధి అవకాశాలు' అనే అంశంపై ముఖాముఖి నిర్వహించారు. ప్రధానమంత్రి మోదీ సైతం విశాఖను ఇష్టమైన నగరంగా చెప్పారని, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లు విశాఖ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారన్నారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏపీలో 'ది బెస్ట్'గా రెండు దశాబ్దాలుగా సన్ తన ఒరవడిని కొనసాగిస్తుందన్నారు. సన్ సీఎండీ శ్రీకాంత్ జాస్తి మాట్లాడుతూ టూరిజం రంగంలో స్థిరపడాలనే సంకల్పం ఉన్నవారికి ప్రోత్సహిస్తామన్నారు. సన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆశాజాస్తి మాట్లాడారు. ఏపీపీజీసీఈటీ 2025లో రాష్ట్రంలోనే ప్రథమ ర్యాంకులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను మంత్రి, ఎమ్మెల్యే అభినందించారు.

తహశీల్దారు చేరికపై సందిగ్ధం

... 5వ పేజీ తరువాయి

సందిగ్ధం నెలకొంది. ఈ నేపథ్యంలో ఏం జరుగుతుందో చూడాలి. ఆమెనే కొనసాగిస్తారా, లేక మరొకరిని నియమిస్తారా అనే చర్చ రెవెన్యూ వర్గాల్లో సాగుతుంది. ఇదిలావుండగా సీనియర్ డీటీలకు త్వరలో అడ్‌హాక్ తహశీల్దార్లు పదోన్నతి కల్పించాలని జిల్లా యంత్రాంగం నిర్ణయించింది.

వైద్యుడిపై సీబీఐ

... 5వ పేజీ తరువాయి

డాక్టర్ కృష్ణకిశోర్‌తోపాటు సదరు ఆస్పత్రి డైరెక్టర్‌పై సీబీఐ అధికారులు చార్జిషీట్ దాఖలు చేశారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్‌కు చెందిన వైద్యులు తనిఖీలకు వచ్చిన సమయంలో డమ్మీ బోధకులను ఏర్పాటు చేసి ఆస్పత్రికి అనుమతులు రావడంలో వీరు కీలకంగా వ్యవహరించినట్టు సీబీఐ అధికారులు తేల్చినట్టు తెలిసింది. డాక్టర్ కృష్ణకిశోర్ విశాఖలో ఎక్కువగా ఉండరని, విజయవాడకు చెందిన మరో వైద్యుడికి సహాయకుడిగా ఉంటూ ఈవ్యవహారాన్ని సాగించినట్టు చెబుతున్నారు.

బహిర్గతమైన డొల్లతనం..

నేషనల్ మెడికల్ కౌన్సిల్ అనుమతులు తెచ్చుకునేందుకు అనేక మెడికల్ కాలేజీలు ఈ తరహా అడ్డగోలు వ్యవహారాలకు పాల్పడడం ఎప్పటి నుంచో జరుగుతోందని చెబుతున్నారు. అయితే, ఇప్పుడు వెలుగులోకి రావడంతో దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. నేషనల్ మెడికల్ కౌన్సిల్ మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని కూడా తాజా ఉదంతం నొక్కి చెప్పింది.



భీమిలిలో నివాళులు అర్పిస్తున్న టీడీపీ నాయకులు



రిజర్వు కార్యాలయంలో అల్లూరి చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న డీఎస్పీ నాగేశ్వరరావు

ఘనంగా అల్లూరి జయంతి

భీమునిపట్నం, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజును యువత ఆదర్శంగా తీసుకోవాలని 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు చెప్పారు. శుక్రవారం అల్లూరి 128వ జయంతి పురస్కరించుకుని బీచ్ రోడ్‌లోని అల్లూరి థీమ్ పార్క్‌లో సీతారామరాజు విగ్రహానికి వారు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు సైతం లెక్క చేయకుండా వీరోచితంగా పోరాడిన మహోన్నత వ్యక్తి అల్లూరి అన్నారు. ఈ కార్యక్రమంలో మారోజు సంజీవరావు, కొక్కిరి అప్పన్న, పుక్కళ్ళ లక్ష్మీకుమారి, తెడ్డు వెంకటలక్ష్మి, రేగాని శంకర్, అప్పికొండ నరసింగరావు, కాసరపు దుర్గారావు, అర్థపాకల గురునాథ్, జలగడుగుల మురళి పాల్గొన్నారు. అలాగే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనూ అల్లూరి జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ విష్ణుమూర్తి, అధ్యాపకులు పాల్గొన్నారు.

తగరపువలసలో...

తగరపువలస : స్థానిక సీపీఐ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు జయంతి ఘనంగా నిర్వహించారు. కార్మిక నాయకుడు కొండపు ఈశ్వరరావు అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళి అర్పించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ మన్యం ప్రజల్ని చైతన్యం చేసిన అల్లూరి స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కె. రాంబాబు, ఎం. అప్పలరాజు, చిల్ల అప్పలసూరి, రామ్ పైడయ్య, తౌడు బాబు, లక్ష్మణరావు, దుంప శ్రీను పాల్గొన్నారు.

ఏడో వార్డులో...

మధురవాడ : విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి ఏడో వార్డులో ఘనంగా నిర్వహించారు. ఏఎస్ఆర్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఉన్న అల్లూరి విగ్రహానికి మధురవాడ పౌర సంక్షేమ సంఘం అధ్యక్షుడు నాగోతి సూర్యప్రకాశరావు, ఆసుపత్రి వైద్యాధికారి పి. మానసలక్ష్మి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు మరుపిళ్ళ పైడిరాజు, సీఐటీయూ మద్దిలపాలెం జోన్ అధ్యక్షుడు డి. అప్పలరాజు, టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతి శివాజీ, సీఐటీయూ, సీపీఐ నాయకులు, మధురవాడ పౌర సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సాగర్‌నగర్‌లో...

సాగర్‌నగర్/విశాలాక్షినగర్ : అల్లూరి సీతారామరాజు చిరస్మరణీయుడని 8వ వార్డు బీజేపీ అధ్యక్షుడు గరికిన ఎల్లాజీ అన్నారు. సాగర్‌నగర్‌లోని అల్లూరి విగ్రహానికి శుక్రవారం ఆయన పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కేశవకాంత్, దిలీప్ వర్మ, ఎండాడ మండల బీజేపీ అధ్యక్షుడు నాగరాజు , రాఘవకుమార్, తదితరులు పాల్గొన్నారు. అలాగే కైలాసగిరి ఆర్మ్‌డ్ రిజర్వు కార్యాలయంలో ఏఆర్ డీఎస్పీ పి. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అల్లూరి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్‌స్పెక్టర్లు బి. రామకృష్ణ, అరవింద్, కిశోర్, సంజీవరావు, ఆర్మ్‌డ్ సిబ్బంది పాల్గొన్నారు.

కొమ్మాదిలో..

కొమ్మాది : అల్లూరి పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు కెఎన్‌సి చక్రవర్తి అన్నారు. చంద్రంపాలెం జాతీయ నాయకుల విగ్రహాల వద్ద ఉన్న అల్లూరి విగ్రహానికి శుక్రవారం ఆయన పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు నాగరాజు, ఆరోవార్డు అధ్యక్షుడు రాజు, మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, పెండ్యాల శ్రీనివాస్, మండల కోశాధికారి సత్యసాయి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కె. రఘునాథ్, యువ మోర్చా అధ్యక్షుడు గణేష్ పాల్గొన్నారు. చంద్రంపాలెం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సింహాచలం ట్రస్టు మాజీ సభ్యుడు పిళ్లా కృష్ణమూర్తిపాత్రుడు, పిళ్లా సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఐటీబీపీ బెటాలియన్‌లో...

ఆనందపురం : మండలంలోని పందలపాక గ్రామంలో వున్న ఐటీబీపీ 56వ బెటాలియన్‌లో అల్లూరి సీతారామరాజు జయంతి ఘనంగా నిర్వహించారు. కమాండెంట్ హరిసింగ్, అధికారులు అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ జవాన్లు, తర్లువాడ, పందలపాక గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన

- ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో అభివృద్ధి పరుగులు
- వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని విధాలా నాశనం
- ఎమ్మెల్యే గంటా
- పరదేశిపాలెంలో 'తొలి అడుగు'



వసతి గృహం భవనాన్ని పునఃప్రారంభించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

కొమ్మాది, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పరితపించే వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు అని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన పరదేశిపాలెంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లల్లో రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని రుణాంధ్ర ప్రదేశ్‌గా మారిస్తే, అప్పుల ఊబి నుంచి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్న ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని చెప్పారు. కాగా రెడ్డి కులస్తులు తమను బిసిల్లో చేర్చాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో 5వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత, గాడు చిన్ని కుమారి, లొడగల అప్పారావు, మొల్లి లక్ష్మణరావు, వాండ్రాసి అప్పలరాజు, మన్యాల సోంబాబు, గరే గురునాథ్, గొల్లంగి ఆనందబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వసతి గృహం భవనం పునః ప్రారంభం

పరదేశిపాలెంలో దివీస్ ల్యాబ్ సీఎస్ఆర్ నిధులతో మరమ్మతులు చేసిన ఎస్సీ బాలికల వసతి గృహం భవనాన్ని ఎమ్మెల్యే గంటా పునఃప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమిలి నియోజక వర్గంలోని తొమ్మిది ఎస్సీ వసతి గృహాల్లో వెయ్యి మంది విద్యార్థులు చదువుతున్నారని, వారికి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో దివీస్ కంపెనీ ఉపాధ్యక్షుడు కోటేశ్వరరావు, సీఎస్ఆర్ ప్రతినిధి సురేశ్, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ రామారావు, జడ్సీ కనకమహాలక్ష్మి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పంచకర్ల సందీప్, కార్పొరేటర్లు మొల్లి హేమలత, పిళ్లా మంగమ్మ, అప్పారావు, జనసేన నాయకులు శాఖరి శ్రీనివాస్, గాడు అప్పలనాయుడు, గరే గురునాథ్, మొల్లి లక్ష్మణరావు,పిళ్లా వెంకట్రావు, అప్పలరాజు పాల్గొన్నారు.



9వ వార్డులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

విశాలాక్షినగర్ : ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని 9వ వార్డు టీడీపీ నాయకులు వేజెళ్ల సుబ్బరాజు, అక్కరబోయిన రాంబాబు అన్నారు. వార్డు పరిధిలోని కొండవాలు ప్రాంతాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు.



రామావతారంలో జగన్నాథుడు

భీమునిపట్నం, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ఇంద్రద్యుమ్న మందిరంలో జరుగుతున్న జగన్నాథ స్వామి రథోత్సవాల్లో భాగంగా స్వామివారు రామావతారంలో భక్తులకు శుక్రవారం దర్శనం ఇచ్చారు. తెల్లవారుజామున ఆలయ అర్చకుడు రొంపిచెర్ల లక్ష్మీనరసింహ ప్రసాదాచార్యులు స్వామివారిని మేల్కొలిపి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనాలు కల్పించారు. భీమిలి, పద్మనాభం, ఆనందపురం, తగరపువలస, మధురవాడ, బీచ్ రోడ్ పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. సాయంత్రం శివ, కేశవ ఆలయ సముదాయం ఎగ్జిక్యూటివ్ అథారిటీ రొంపిచెర్ల సింగరాచార్యులు ఆధ్యాత్మిక ప్రవచనాలు చేస్తూ, రామావతార విశిష్టతను భక్తులకు వివరించారు.

శాకంబరిదేవీగా దుర్గాలమ్మ



కొమ్మాది, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : చంద్రంపాలెంలో దుర్గాలమ్మ అమ్మవారిని ఆషాఢ మాసం నవమి పురస్కరించుకుని శుక్రవారం శాకంబరిదేవీగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు పట్నాల హరి ప్రసాద్ ఆధ్వర్యంలో భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి చంద్రంపాలెం గ్రామస్తులు మేళతాళాలతో సారె తీసుకువచ్చి సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పిళ్లా చంద్రశేఖర్, కమిటీ అధ్యక్షుడు పిళ్లా సూరిబాబు, కార్యదర్శి నాగోతి తాతారావు, తదితరులు పాల్గొన్నారు.

గిరి ప్రదక్షిణ ఏర్పాట్లలో నిర్లక్ష్యం వద్దు : ఈఓ

సింహాచలం, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : గిరి ప్రదక్షిణ ఉత్సవ ఏర్పాట్లలో ఎటువంటి అలక్ష్యం తగదని దేవస్థానం ఈఓ వేంద్ర త్రినాథరావు ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన అధికారులతో కలిసి ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింహగిరిపై, దిగువన భక్తుల తాకిడికి అనుగుణంగా క్యూలైన్లు ఏర్పాటు చేయాలన్నారు. పోలీసు శాఖతో సమన్వయం చేసుకుంటూ సిసి కెమెరాలు, క్యూలు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే భక్తులకు స్వామివారి దర్శనాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దర్శనానంతరం ఉచిత అన్నప్రసాద వితరణ, తాగునీటి సరఫరాతో పాటు పరిసరాల్లో పారిశుధ్య నిర్వహణపై దృష్టిసారించాలని చెప్పారు. అందుకు తగ్గట్టుగా సిబ్బందికి విధుల కేటాయింపు జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈలు సీహెచ్ వెంకటరమణ, రామకృష్ణ, ఏఈఓ రమణమూర్తి, డీఈఈ రామరాజు (హరి), తదితరులు పాల్గొన్నారు.



ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఈఓ త్రినాథరావు

సీబీఎస్ఈ వైపు మొగ్గు

... 5వ పేజీ తరువాయి

గుర్తించింది. అలాగే గత ఏడాది ఐదో తరగతిలో 7,777 మంది ఉండగా వారిలో 7,169 మంది ప్రభుత్వ పాఠశాలల్లో ఆరో తరగతిలో చేరారు. మిగిలిన తరగతుల్లో మాత్రం స్వల్పంగా పెరుగుదల కనిపించింది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు (స్టేట్ సిలబస్) కలిపి గత విద్యా సంవత్సరంలో 3,44,209 మంది విద్యార్థులు ఉండగా, ప్రస్తుత విద్యా సంవత్సరంలో బుధవారం వరకు 3,24,180 మంది ఉన్నారు. అంటే 16,587 మంది తగ్గారన్నమాట. గత ఏడాది ఒకటో తరగతిలో 33,531 మంది ఉండగా, ఇప్పుడు 26,813 మంది చేరారు. ఒకటో తరగతిలోనే 6,718 మంది తగ్గారు. ఐదో తరగతిలో 34,068 మంది ఉండగా వారంతా ఆరో తరగతిలో చేరాలి. కానీ ప్రస్తుత విద్యా సంవత్సరంలో 31,892 మంది చేరగా 2,194 మంది సీబీఎస్ఈ సిలబస్‌లో చేరి ఉంటారని ఉపాధ్యాయులు చెబుతున్నారు. మిగిలిన తరగతులకు సంబంధించి గత ఏడాదితో పోల్చితే తగ్గుదలే కనిపించింది. ఒకటో తరగతిలో ప్రవేశాల తగ్గడానికి జనన రేటు తగ్గడం ఒక కారణం కాగా, సీబీఎస్ఈ సిలబస్‌లో చదివించాలని చాలామంది తల్లిదండ్రులు భావించడం మరో కారణమని ఉపాధ్యాయులు విశ్లేషిస్తున్నారు. స్టేట్ సిలబస్‌తో పోల్చితే సీబీఎస్ఈ సిలబస్ వైపునకు మొగ్గుచూపడానికి అనేక కారణాలు ఉన్నాయంటున్నారు. స్టేట్ సిలబస్ ప్రశ్నలు, జవాబులతో సాగుతుందని, గైడ్లు, మెటీరియల్ నోట్స్ చదువుకుంటే పరీక్షలలో 90 శాతానికి మించి మార్కులు వస్తున్నాయని, అయితే జాతీయ స్థాయిలో పరీక్షల్లో చతికిలపడుతున్నారని ఆనందరావు అనే గణితం టీచర్ వ్యాఖ్యానించారు. సీబీఎస్ఈ సిలబస్‌లో చేర్పిస్తే ఉదయం వెళ్లిన విద్యార్థి రాత్రి వరకు స్కూలులో ఉండే అవసరం లేదని, మధ్యాహ్నం మూడు గంటలకు ఇంటికి చేరతాడని, సాయంత్రం ఆటలు, ఇతర యాక్టివిటీస్ దిశగా వెళ్లేందుకు సమయం ఉంటుందని పేర్కొన్నారు.

సీబీఎస్ఈ సిలబస్‌లో పూర్తిగా పాఠ్యపుస్తకం చదవాల్సి ఉంటుందని, దాంతో పోటీ పరీక్షలలో సునాయాసంగా విజయం సాధించేందుకు అవకాశం ఉంటుందని నారాయణ మెడికల్ అకాడమీ డీన్ హనుమంతరావు అన్నారు. జిల్లాలో సీబీఎస్ఈ పాఠశాలల్లో చేరే పిల్లల సంఖ్య పెరిగిందన్నారు. ఈ ఏడాది నీట్, ఐఐటీ అడ్వాన్స్‌డ్‌లో మన పిల్లలకు జాతీయ స్థాయి ర్యాంకులు తగ్గాయని పేర్కొన్నారు. పిల్లలు మానసికంగా అభివృద్ధి చెందేందుకు చదువుతో పాటు ఆటలు, ఇతరత్రా కోర్సులు నేర్చుకోవడం ముఖ్యమని, అందుకు సీబీఎస్ఈ స్కూళ్లలో సమయం దొరుకుతుందని కేంద్రీయ విద్యాలయం టీచర్ లలితకుమారి వివరించారు. భవిష్యత్తులో రాష్ట్ర సిలబస్ నుంచి సీబీఎస్ఈ సిలబస్‌లో మారే పిల్లల సంఖ్య పెరుగుతుందని అన్నారు.

ఇళ్ల లబ్ధిదారులకు అదనపు సాయం

... 5వ పేజీ తరువాయి

వివరాలు ప్రభుత్వానికి పంపారు. వారికి దశల వారీగా ఇంతవరకూ రూ.2.87 కోట్లు నిధులు మంజూరుచేశారు. ఇంకా అర్హులైన లబ్ధిదారులను గుర్తించే పనిలో గృహ నిర్మాణ సంస్థ అధికారులు ఉన్నారు. కాగా ఇప్పటివరకూ 100 మంది ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయగా మరికొందరు పనులు కొనసాగిస్తున్నారని జిల్లా గృహ నిర్మాణ సంస్థ పీడీ సత్తిబాబు తెలిపారు. ఇటీవల ఆనందపురం మండలం శొంఠ్యాంలో అదనపు సాయంతో పూర్తిచేసిన ఇంటిని తనిఖీ చేశామన్నారు. అదే ఇంటికి పక్కన అసంపూర్తిగా ఉన్న ఇంటిని పరిశీలించి అదనపు సాయం కోసం ప్రతిపాదించామన్నారు.

లేఅవుట్‌లలో ఇళ్లకు కూడా...

నగరానికి ఆనుకుని వేసిన 65 లేఅవుట్‌లలో గల బీసీ, ఎస్సీ, ఎస్టీ కేటగిరీ వర్గాల వారికి అదనపు సాయం ఇవ్వనున్నారు. ప్రస్తుతం లక్ష ఇళ్లను కాంట్రాక్టర్లు నిర్మిస్తున్నారు. ప్రభుత్వం మంజూరుచేసిన రూ.1.8 లక్షలతో స్లాబ్ వరకూ నిర్మిస్తారు.

వాటిలో రూ.35 వేలు డిపాజిట్ చేసిన డ్వాక్రా సభ్యుల ఇళ్లకు మాత్రమే లోపల, బయట ప్లాస్టింగ్ చేస్తారు. మొత్తం 65 లేఅవుట్‌లలో సుమారు 32 వేల మంది డ్వాక్రా సభ్యులు రూ.35వేలు వంతున డిపాజిట్ చేశారు. అయితే ప్రభుత్వం ఇచ్చిన సొమ్ములు, డ్వాక్రా సభ్యులు చెల్లించిన సొమ్ములతో కాంట్రాక్టర్లు పనులు పూర్తిచేయాలి. ఆ తరువాత ఆయా లేఅవుట్‌ల నుంచి కాంట్రాక్టర్లు పూర్తిగా వైదొలగాలి. అప్పుడు అర్హులైన బీసీ, ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులను గుర్తించి అదనపు సాయం అందిస్తామని హౌసింగ్ పీడీ సత్తిబాబు తెలిపారు.

వేపగుంట-పినగాడి రహదారికి మోక్షం

... 5వ పేజీ తరువాయి

మాత్రం ముట్టుకోలేదు. ఆ మధ్య వీఎంఆర్‌డీఏ దానిని మాస్టర్ ప్లాన్‌లో భాగంగా అభివృద్ధి చేస్తామని ముందుకువచ్చింది. 150 అడుగుల వెడల్పుతో పనులు చేపట్టాలని ప్రతిపాదించింది. అయితే ఇది రోడ్లు భవనాల శాఖకు చెందిన మార్గం కావడంతో వారికే విడిచిపెట్టింది. ఆ శాఖలో నిధులు లేనందున పనులు ప్రారంభం కాలేదు. ఆ ప్రాంతానికి చెందిన రైతులు కూడా 150 అడుగులు విస్తరిస్తే తమ భూములు పోతాయని, విస్తరణ వద్దని అభ్యంతరం తెలిపారు.అయితే ప్రయాణికులకు కష్టాలు, ప్రమాదాల సంఖ్య రోజురోజుకూ పెరగడంతో ఈ రోడ్డు పనులు చేపట్టాలని ప్రజా ప్రతినిధులు కోరడంతో వీఎంఆర్‌డీఏ బోర్డు సమావేశంలో శుక్రవారం చర్చించారు. ఈ మార్గంలో 4 కి.మీ. మార్గం తొలి దశలో 60 అడుగుల వెడల్పున అభివృద్ధి చేయాలని తీర్మానించారు. దీనికి అయ్యే మొత్తం రూ.14.8 కోట్లు ఇవ్వడానికి అంగీకరించారు. మిగిలిన మూడు కి.మీ. మార్గాన్ని జీవీఎంసీ నిధులతో పూర్తి చేయనున్నారు.

రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తా

... 5వ పేజీ తరువాయి

చెప్పారు. అదేవిధంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సింహాచలం ఆలయ వైభవాన్ని, అవతార విశిష్టతలను ప్రపంచానికి తెలిపేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. పుష్కరిణి, పూదోట, గోశాల వంటి వాటి అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ, భైరవస్వామి క్షేత్రానికి వెళ్లే మార్గాన్ని సంబంధిత అధికారులతో చర్చించి వినియోగంలోకి తీసుకువస్తామన్నారు. మాధవ్‌కు సింహాచల దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాథరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆయన గోత్రనామాలతో అంతరాలయంలో అర్చకులు పూజలు చేశారు. ఆ తరువాత కప్ప స్తంభ ఆలింగనం, గోదాదేవి దర్శనం చేసుకున్న మాధవ్‌కు పండితులు వేదాశీర్వచనాలీయగా, ఈఓ శాలువాతో సత్కరించి స్వామి వారి చిత్రపటాన్ని, ప్రసాదాలను అందజేశారు. మాధవ్ వెంట బీజేపీ నగర అధ్యక్షులు పరశు రామరాజు, 98వ వార్డు పార్టీ అధ్యక్షుడు రచ్చా ఆనందవర్మ, తదితరులు ఉన్నారు.

ఓపెన్ స్పేస్‌కు ఎసరు!

... 5వ పేజీ తరువాయి

అనుమతించింది. దీనికి సంబంధించి మార్చి నెలలో ఉత్తర్వులు వచ్చాయి. తీసుకున్న స్థలాన్ని 12 మీటర్ల వెడల్పున రహదారికి ఉపయోగించుకుంటామని మళ్ల రమణ పేర్కొన్నారు. ఈ రహదారిని దరఖాస్తుదారుడు భవిష్యత్తులో బ్లాక్ చేయకూడదని ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

మధ్య తరగతికి ఫ్లాట్లు

... 5వ పేజీ తరువాయి

ప్రణవ్ గోపాల్, కమిషనర్ కె.విశ్వనాథన్‌లు శుక్రవారం తెలిపారు. ఇది కాకుండా మిథిలాపురి, మధురవాడ, మారికవలస, వేపగుంట తదితర ప్రాంతాల్లో సంస్థకు ఉన్న స్థలాల్లో మధ్య తరగతి కుటుంబాలకు అందుబాటులో 2 బీహెచ్‌కే, 2.5 బీహెచ్‌కే, 3 బీహెచ్‌కే బహుళ అంతస్థుల అపార్ట్‌మెంట్లు పీపీపీ విధానంలో నిర్మించనున్నామని వెల్లడించారు.

అప్పన్న సన్నిధిలో నేటి నుంచి ఉత్సవాలు

సింహాచలం, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామి సన్నిధిలో శనివారం నుంచి పలు ఉత్సవాలు జరగనున్నాయి. 6న శుద్ధపక్ష ఏకాదశి సందర్భంగా స్వామివారికి స్వర్ణ తులసీ దళార్చన, 7న ప్రథమాంధ్రా వచన సంకీర్తనాచార్యులు కాంతా కృష్ణమాచార్యులు సంకీర్తనల జయంతి, 9న మూల నక్షత్రం పురస్కరించుకుని నరసింహస్వామి మాస జయంతి, గిరి ప్రదక్షిణ ప్రారంభం, 10న గిరి పూర్ణిమ పురస్కరించుకుని స్వామివారికి తుది విడత చందనం సమర్పణ, ఢిల్లీ విజయోత్సవం నిర్వహించనున్నారు.



పెదవాల్తేర్ : అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఎంఎంఎన్ పరశురామ రాజు, బీజేపీ ఇతర నేతలు



వెంకోజీపాలెం : ఏయూలో అల్లూరికి నివాళులర్పిస్తున్న ఆచార్యులు, విద్యార్థులు



ఆరిలోవ : రామకృష్ణాపురంలో గల మన్యం వీరుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న టీడీపీ నేతలు

అల్లూరి పోరాటం స్ఫూర్తిదాయకం

- జయంతి వేడుకల్లో వక్తలు
- మన్యం వీరుడికి ఘనంగా నివాళులు

పెదవాల్తేరు, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : అల్లూరి సీతారామరాజు 128వ జయంతి పురస్కరించుకుని బీజేపీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు ఎంఎంఎన్ పరశురామ్ రాజు అధ్వర్యంలో శుక్రవారం బీచ్ రోడ్డులో గల అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పలువురు బీజేపీ నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పరశురామ్‌రాజు మాట్లాడుతూ మన్యం ప్రజల హక్కుల కోసం, భారతదేశ స్వాతంత్ర్య కోసం పోరాడిన ఆ మహాయోధుడు మరణించి వందేళ్లయినా ఆయన అందించిన స్ఫూర్తి సదా నిలిచి ఉంటుందన్నారు. ఆయన చిరస్మరణీయుడు అని కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ పార్వతీపురం జిల్లా ఇన్‌చార్జి ఎస్వీఎస్ ప్రకాష్ రెడ్డి, బీజేపీ శ్రీకాకుళం జిల్లా ఇన్‌చార్జి ఎన్.విజయానంద రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.దామోదర్ యాదవ్, శ్రీరంగం ధనేశ్వరరావు, రవిరాజ్ ట్రావెల్స్ అధినేత రవిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరిలోవలో..

ఆరిలోవ, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం జీవీఎంసీ 13వ వార్డులో గల రామకృష్ణాపురంలోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి స్థానిక కార్పొరేటర్ కెల్ల సునీత పూలమాలలువేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండా లని, అల్లూరి అందించిన స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మారిక జక్కన కొండపల్లి పైడిరాజు, నేతల త్రినాథ్, వడిసెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఏయూలో...

వెంకోజీపాలెం, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక భూమిక పోషించిన అల్లూరి సీతారామరాజు తెలుగు జాతిలో జన్మించడం గర్వకారణమని ఏయూ ఉపకులపతి జీపీ రాజశేఖర్ పేర్కొన్నారు. అల్లూరి జయంతిని పురస్కరించుకుని ఏయూ న్యాయ కళాశాల వద్దనున్న అల్లూరి విగ్రహానికి శుక్రవారం పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వీసీ మాట్లాడుతూ తెలుగుజాతి రత్నంగా అల్లూరిని అభివర్ణించారు. స్వయంగా అల్లూరి సీతారామరాజుపై ఒక కవితను రాసి చదివి వినిపించారు. ఆదివాసీ హక్కులను పరిరక్షిస్తూ బ్రిటిష్ వారిపై పోరాటం చేసిన స్వాతంత్ర్య సమరయోధుడిగా అల్లూరి చిరస్థాయిగా దేశ చరిత్రలో నిలిచిపోతారన్నారు. దేశం కోసం, ఆదివాసీల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన అల్లూరి త్యాగాన్ని నిత్యం స్మరించుకోవాలన్నారు. దేశ స్వాతంత్రం కోసం అల్లూరి సీతారామరాజు ఎనలేని త్యాగాన్ని చేసిన విధానాన్ని వివరించారు.



అల్లూరికి నివాళులు అర్పిస్తున్న వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్, కమిషనర్ విశ్వనాథన్

కార్యక్రమంలో న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ కె.సీతామాణిక్యం, రెక్టార్ ఎన్.కిషోర్‌బాబు, రిజిస్ట్రార్ ఈఎన్ ధనుంజయరావు, వివిధ విభాగాల ప్రిన్సిపాల్స్, అధికారులు, పలువురు ఆచార్యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

వీఎంఆర్డీఏలో..

సిరిపురం, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు నేటి యువతకు ఆదర్శమని వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవీ ప్రణవ్‌గోపాల్ అన్నారు. అల్లూరి సీతామరాజు 128వ జయంతి సందర్భంగా వీఎంఆర్డీఏ కార్యాలయంలో శుక్రవారం అల్లూరి చిత్రపటానికి వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, కమిషనర్ కేఎస్ విశ్వనాథన్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ బ్రిటిష్ వారు మన్యంలో గిరిజనులను రెవెన్యూ యాక్ట్, రెంట్ యాక్ట్‌ల ద్వారా వారి ఆస్తులను కొల్లగొడుతుంటే వారికి అండగా బ్రిటిష్ వాటిరిని ఎదురొడ్డి నిలిచిన ధీశాలి అల్లూరి అన్నారు. ఆయన స్వాతంత్ర్యానికి సలిపిన పోరాట స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ కె.విశ్వనాథన్, చీఫ్ ఇంజనీర్ వినయ్‌కుమార్, ఇంజనీర్లు భవానీశంకర్, బలరామరాజు, ఉన్నతాధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

నగర ట్రాఫిక్ నియంత్రణకు ఏఐ సేవలు

- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

సిరిపురం, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : విశాఖ నగర పరిధిలో ట్రాఫిక్ నియంత్రణకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ నిర్వహణ చాలా అవసరమని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఛాంబర్‌లో ట్రాఫిక్ అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ రామరాజు, ట్రాఫిక్ పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పరిధిలో ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఏఐ ఆధారిత రోడ్డు ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అమలు పర్చేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని తెలియజేశారు. దేశంలోని ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలను ఆహ్వానించడం జరిగిందన్నారు. నోయిడా నుంచి మేటాఫ్యూజన్, నెక్, బెంగళూరు నుంచి డేటా క్రోప్, ముంబై నుంచి సీఎంఎస్ కంప్యూటర్, హైదరాబాద్ నుంచి త్రిషపాతి టెక్నాలజీస్ తదితర కంపెనీలు ముందుకు వచ్చాయన్నారు. హెల్మెట్ లేకుండా వాహనం నడపడం, రెడ్‌సిగ్నల్‌ను ధిక్కరించి ప్రయాణం చేయడం, రాంగ్ పార్కింగ్, వ్యతిరేక మార్గాల్లో ప్రయాణించడం వంటి వాటిని ఆటోమేటిక్‌గా కనిపెట్టి ట్రాఫిక్ చలానా జారీ చేయడం జరుగుతుందన్నారు. సమావేశంలో ట్రాఫిక్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

ఆరిలోవ, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : ఆదర్శనగర్‌లో గల ప్రభుత్వ ఆస్పత్రి సమీపంలో సుమారు 2,750 కిలోల పీడీఎస్ బియ్యాన్ని శుక్రవారం వేకువ జామున పట్టుకున్నట్టు ఆరిలోవ సీఐ మల్లేశ్వరరావు తెలిపారు. ఆదర్శనగర్ నుంచి మద్ది గ్రామానికి వ్యానులో పీడీఎస్ బియ్యం తరలిస్తున్నట్టు సమాచారం అందడంతో దాడి చేసి పట్టుకున్నట్టు సీఐ చెప్పారు. భోగాపురానికి సమీపంలో గల యాతపేటకు చెందిన చెల్లిబొయిన శ్రీనివాస్ ఈ బియ్యాన్ని కార్డుదారుల నుంచి కొనుగోలు చేసి తరలిస్తున్నట్టు తెలిపారు. వ్యానుతో పాటు డ్రైవర్ సోమేశ్వరావును కూడా అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్టు సీఐ వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని పౌర సరఫరాల అధికారులకు అప్పగించినట్టు తెలిపారు. వ్యానును సీజ్ చేసినట్టు చెప్పారు. కేసును ఎస్ఐ కృష్ణ దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు.



పీడీఎస్ బియ్యంతో పట్టుబడిన వ్యాను

ఐఎన్ఎస్ డేగాలో ఘనంగా రెండో బేసిక్ హాక్ కన్వర్షన్ గ్రాడ్యుయేషన్

విశాఖపట్నం, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : ఐఎన్ఎస్ డేగాలో రెండవ బేసిక్ హాక్ కన్వర్షన్ గ్రాడ్యుయేషన్ వేడుక శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రతిష్టాత్మక వింగ్ ఆఫ్ గోల్డ్‌ను రియల్ అడ్మిరల్ జనక్ బెవిల్ చేతుల మీదుగా లెఫ్టినెంట్ అతుల్ కుమార్ ధుల్, సబ్ లెఫ్టినెంట్ ఆస్తా పూనియా అందుకున్నారు. ఈ సందర్భంగా జనక్ బెవిల్ మాట్లాడుతూ భారత నావికాదళంలో ఇప్పటికే ఎంఆర్ ఎయిర్‌క్రాఫ్ట్, హెలీ కాప్టర్లతో పైలట్లుగా, నేవల్ ఎయిర్ ఆపరేషన్స్ ఆఫీసర్లుగా మహిళా అధికారులను నియమించామని తెలిపారు. తాజాగా నావికాదళంలోని ఫైటర్ స్ట్రీమ్‌లోకి ఫైటర్ పైలెట్‌గా సబ్ లెఫ్టినెంట్ ఆస్తా పూనియా అడుగుపెట్టడం ద్వారా నవశకానికి నాందిపలికామని చెప్పారు.



అడ్మిరల్ జనక్ బెవిల్ నుంచి వింగ్ ఆఫ్ గోల్డ్ అందుకుంటున్న ఆస్తా పూనియా

పిల్లల్ని ప్రభుత్వ బడుల్లో చేర్చండి

- బైక్‌కు లౌడ్ స్పీకర్ ఏర్పాటు చేసుకుని ఉపాధ్యాయుడి వినూత్న ప్రచారం

గోపాలపట్నం, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 91వ వార్డు లక్ష్మీనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు మెట్ట మోహనరావు పిల్లలను ప్రభుత్వ పాఠశా లల్లో చేర్పించాలని కోరుతూ వినూత్నంగా ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుతం పాఠశాలల్లోఅడ్మిషన్లు జరుతుండడంతో విద్యాశాఖ ఎన్‌రోల్మెంట్ డ్రైవ్‌లు నిర్వహిస్తుంది. ఈమేరకు మోహనరావు ఖాళీ సమయంలో బైక్‌పై లౌడ్ స్పీకర్ ఏర్పాటు చేసుకుని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలంటూ ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరిస్తున్నారు.



ద్విచక్ర వాహనానికి లౌడ్‌స్పీకర్ ఏర్పాటు చేసుకుని వీధుల్లో ప్రచారం చేస్తున్న అధ్యాపకుడు మెట్ట మోహనరావు

సినిమా గైడ్

- **తమ్ముడు** : మెలోడి, శ్రీ వెంకటేశ్వర, శ్రీరామా, కామేశ్వరి, గోకుల్, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక)
- **జురాసిక్ వరల్డ్** : జగదాంబ, రమాదేవి
- **కన్నప్ప** : జగదాంబ, కిన్నెర, శ్రీకన్య, లీలామహల్, నరసింహ (గోపాలపట్నం), నటరాజ్ (పెందుర్తి). లిఖిత (శ్రీహరిపురం), అరుణ (పెదగంట్యాడ),
- **కుబేర** : సంగం, ఊర్వశి (కంచరపాలెం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)
- **ఎఫ్.1** : రమాదేవి, జగదాంబ.
- **మార్గన్ :** శారద, శరత్, లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 23, టమాటా 34, వంకాయలు (తెలుపు) 42, వంకాయలు (నలుపు) 40, బెండకాయలు 36, పచ్చిమిర్చి 64, కాకరకాయలు 34, బీరకాయలు 38, ఆనపకాయ 18, కాలీఫ్లవర్ 40, క్యాబేజి 20, క్యారెట్ 42, దొండకాయలు 42, బంగాళదుంపలు 20, అరటికాయ (పె)10, మునక్కాడలు (కిలో) 80, అల్లం (పాతది)50, బరబాటి 38, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 50, బద్దచిక్కుడు 50, దోసకాయలు 16, వెల్లుల్లి (పెద్దవి) 90, కొబ్బరి కాయ (పెద్దది) 28, బీన్స్ (పెన్సిల్) 100, కీరదోస 32, కాప్సికమ్ 70, పొట్లకాయ (పెద్దది) 40, చేమదుంపలు 34, చిలగడ దుంపలు 36, కంద 64, దేముడు చిక్కుడు 78, గోరు చిక్కుడు 42, కూరపెండలం 30, బ్రకోలి 45, పనసపొట్టు 160, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 4, చుక్క కూర (కట్ట) 4, పాల కూర (కట్ట) 4, తోట కూర (కట్ట) 3, మామిడికాయలు 20, బూడిద గుమ్మడికాయ 20, కర్ర పెండలం 24, మామిడి అల్లం 56, బొప్పాయి 30, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)	
విశాఖపట్నం	560
విజయనగరం	564
శ్రీకాకుళం	564

బ్రాయిలర్	
రైతు ధర	75
లైవ్ ధర	95
విత్ స్కిన్	160
స్కిన్‌లెస్	170

ఆపరేషన్ కాలనీలో కొండచలువ



వాటర్ ట్యాంకు వద్ద కొండచలువను పట్టుకొన్న అటవీ శాఖ సిబ్బంది

ఆరిలోవ, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : స్థానిక ఆపరేషన్ కాలనీ సమీపంలో గల కొండవాలు ప్రాంతంలోని వాటర్ ట్యాంకు వద్ద కొండ చలువ హల్ చేసింది. శుక్రవారం రాత్రి దీన్ని చూసిన స్థానికులు భయభ్రాంతులకు గురై అటవీ శాఖాధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. వెంటనే అటవీ శాఖ సిబ్బంది చేరుకొని 40 నిమిషాల పాటు శ్రమించి కొండచలువను పట్టుకున్నారు. దీన్ని కంబాల కొండకు తీసుకెళ్లి అక్కడ అడవిలో విడిచిపెట్టారు. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

కూటమితోనే సుపరిపాలన

- ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు
- పలు ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి కరపత్రాల పంపిణీ



పెదవాల్తేర్ : కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, టీడీపీ నేతలు



వెంకోజీపాలెం : 17వ వార్డులో స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెలగపూడి



15వ వార్డులో కరపత్రాలను పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

పెదవాల్తేరు, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రంలో సుపరిపాలన సాధ్యమని, నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు తూర్పు నియోజకవర్గ ప్రజలను కోరారు. జీవీఎంసీ 17వ వార్డులోని పెదవాల్తేర్‌లో శుక్రవారం సుపరిపాలన తొలి అడుగు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కూటమి పార్టీల నేతలు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది గడిచిన సందర్భంగా ప్రజలకు పార్టీ అందించే సంక్షేమ పథకాలు చేరుతున్నాయా, ఏ విధమైన సందేహాలు, సమస్యలను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చోడే వెంకట పట్టాభిరామ్, 17వ వార్డు కార్పొరేటర్ గేదెల లావణ్య నాగరాజు, వార్డు అధ్యక్షుడు కాళ్ళ శంకర్, నెక్కంటి సత్తిబాబు, బైరెడ్డి పోతన్న రెడ్డి, నరేంద్ర, గోపి, తారక, కాకి శివ, వాసు, ఆనంద్, వెంకటేష్, సీహెచ్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

వెంకోజీపాలెంలో..

వెంకోజీపాలెం, జూలై 4(ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పాలన పట్ల ప్రజల్లో చక్కని ఆదరణ కనిపిస్తోందని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పేర్కొన్నారు. జీవీఎంసీ 17 వార్డులో శుక్రవారం సుపరపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెలగపూడి, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చోడే వెంకట పట్టాభిరామ్, 17వ వార్డు కార్పొరేటర్ గేదెల లావణ్యతో కలిసి వార్డులో పర్యటించి ప్రభుత్వ పనితీరు గురించి వివరించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి వెళ్లి, ప్రజల యోగ క్షేమాలు అడిగి తెలుసుకుంటున్నామన్నారు. ఎన్నికల ముందు తాము ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే చాలా వరకు సమర్థవంతంగా అమలు చేస్తున్నామని, మిగిలినవి కూడా అతి త్వరలో పూర్తిగా అమలు చేస్తామన్నారు. సోషల్ ఇంజనీరింగ్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యం ఇస్తారని, సమాజంలోని అన్ని వర్గాలకు అభివృద్ధి, సంక్షేమం సమర్థవంతంగా అందించడమే టీడీపీ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో టీడీపీ వార్డు అధ్యక్షుడు కాళ్ల శంకర్, నెక్కంటి సత్తిబాబు, టీడీపీ సీనియర్ నాయకుడు బైరెడ్డి పోతనరెడ్డి, బైరెడ్డి గోవిందరెడ్డి, చిన్న పిల్లి నరేంద్రరెడ్డి, గోపి, తారక్, కాకి శివ, వాసు, ఆనంద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

15వ వార్డులో..

వెంకోజీపాలెం, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ విశాఖ 15వ వార్డులో టీడీపీ వార్డు అధ్యక్షుడు బుగత సత్యనారాయణ, గవర కార్పొరేషన్ డైరెక్టర్ మళ్ల రవికుమార్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డులోని సింహాద్రిపురం కొండవాలు ప్రాంతంలో ఇంటింటికి తిరిగి ఏడాదిలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎవరికైనా సంక్షేమ పథకాలు అందకపోతే వాటి కారణాలు ఏమిటో తెలుసుకొని టీడీపీ సెంట్రల్ కార్యాలయానికి తెలియజేసి, లబ్ధిదారుడికి సంక్షేమ పథకం అందే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న, అందజేయబోయే సంక్షేమ పథకాల గురించి తెలియజేస్తూ ఇంటింటికి కర పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సీహెచ్ గోవింద్, కె.మహేష్, సత్యనారాయణ, కర్రి గౌరీ ఇతర నాయకులు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి నుంచి సత్యభామ యువ నృత్యోత్సవం

ఎంవీపీ కాలనీ, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : పిఠాపురం కళాభారతి ఆడిటోరియంలో శని, ఆదివారాల్లో 11వ సత్యభామ యువ నృత్యోత్సవం నిర్వహించనున్నుటుట్టు నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ తెలిపింది. మొదటి రోజైన శనివారం ఆంధ్రప్రదేశ్ తరఫున గీతా నారాయణ సుదగాని కూచిపూడి నృత్యం, సంజనా పుట్ట (అమెరికా) కూచిపూడి నృత్యం, తమిళనాడుకు చెందిన డాక్టర్ మనీషా మిట్టల్ భరత నాట్యం, కేరళకు చెందిన అపర్ణ శర్మ కథక్ నృత్యం ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. అలాగే ఆదివారం పశ్చిమ బెంగాల్‌కు చెందిన పరమిత ముఖర్జీ, సుమా కథకళి, మణిపురి, తమళనాడు నుంచి నివేదిత సతీష్‌కుమార్ భరత నాట్యం, పశ్చిమ బెంగాల్ నుంచి సుమనా చటర్జీ మణిపురి, కర్ణాటక నుంచి పృథ్వీ జన భరత నాట్యం, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అవ్వారు దివ్యశ్రీ, ఎస్.జైశ్య శ్రీరెడ్డిల కూచిపూడి నృత్యాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుంచి నృత్య దర్శకులు పాల్గొంటారని తెలిపారు.

వంగవీటి రంగాకు నివాళి

ఆరిలోవ, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : పేదల కోసం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన జననేత వంగవీటి మోహనరంగా అని టీడీపీ 11వ వార్డు ఇన్‌చార్జి రాగతి అచ్యుతరావు అన్నారు. మోహన రంగా78వ జయంతి సందర్భంగా శుక్రవారం ఆరిలోవ ఆఖరి బస్టాపు వద్ద గల మోహన రంగా విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో స్థానిక నేతలు సేనాపతి వెంకటేష్, మూది అప్పారావు, ఫణీంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.



రంగా విగ్రహానికి పూల మాలు వేసి నివాళులు అర్పిస్తున్న స్థానికులు

కార్యాలయం ఫోన్ నంబరుకు మాత్రమే సంప్రతించండి

- సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రామారావు

ఎంవీపీ కాలనీ, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : 'తల్లికి వందనం' పథకానికి సంబంధించి కొద్ది రోజుల క్రితం పత్రికల్లో వచ్చిన ప్రకటన నేపథ్యంలో అందులో ఉన్న మొబైల్ నెంబరుకు ఇకపై సంప్రదించవద్దని ఆ సంస్థ డెప్యూటీ డైరెక్టర్ కె.రామారావు ఒక ప్రకటనలో కోరారు.

సదరు నెంబరు గల ఉద్యోగి కొద్ది రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందారని, ఇకపై ఎలాంటి సంప్రదింపులకైనా కార్యాలయం ఫోన్ నెంబరు 0891-2551001లో మాత్రమే సంప్రదించాలని కోరారు.

తొమ్మిది, పది, ఇంటర్మీడియట్ చదువుతున్న షెడ్యూల్డ్ కులాలకు చెందిన విద్యార్థులకు స్కాలర్‌షిప్ మంజూరు విషయంలో బ్యాంకు, పోస్టాఫీసుల్లో ఖాతాలు ప్రారంభించడం, ఆధార్ అనుసంధానం వంటి విషయంలో సందేహాలకు ఈ నెంబరులో మాత్రమే సంప్రదించాలని తెలిపారు. ఇది విశాఖ జిల్లాకు మాత్రమే పరిమితమని పేర్కొన్నారు.

9న ఆటోల బంద్

వెంకోజీపాలెం, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాల కారణంగా ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ నెల 9న నిర్వహించనున్న ఆటోల బంద్ విజయవంతం చేయాలని ఆటో డ్రైవర్ల ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి పడాల గోవింద్ పిలుపునిచ్చారు. ఎంఎంటీసీ కాలనీ వుడా అపార్ట్‌మెంట్ వద్ద ఉన్న షిర్డీ సాయి ఆటోస్టాండ్ వద్ద శుక్రవారం జరిగిన ఆటో డ్రైవర్ల జనరల్ బాడీ సమావేశంలో గోవింద్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే పరిష్కరించాలని, డ్రైవర్లకు ఇబ్బందిగా ఉన్న మోటారు సవరణ చట్టంలో పొందుపరిచిన జీవో నెంబరు 21, 31 రద్దు చేయాలని, ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, తమ జీవనోపాధిని దెబ్బతీసే రాపిడ్, ఓలా, ఓబర్, ప్రైవేటు ఆన్‌లైన్ యాప్‌లను రద్దు చేసి డ్రైవర జీవన ప్రమాణాలకు మెరుగపరిచే ప్రభుత్వ యాప్‌లను అమలు చేయాలన్న తదితర డిమాండ్లతో ఆటోల బంద్ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు ఎస్.మధురెడ్డి, యూనియన్ నాయకులు అవనాపు శ్రీను, ముత్యాల నాయడు, హరి, రమణ, సత్య తదతరులు పాల్గొన్నారు.

విప్లవ వీరుడు అల్లూరికి ఘననివాళి



సీతమ్మధార కూడలిలో అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న క్షత్రియ సంక్షేమ సమితి, యువజన విభాగం ప్రతినిధులు



మహారాణిపేటలోని జిల్లా తెలుగుదేశం కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఆ పార్టీ నాయకులు



పేదలకు దుప్పట్లు అందజేస్తున్న స్వామి వివేకానంద స్వచ్ఛంద సంస్థ గౌరవాధ్యక్షుడు డాక్టరు సీఎంఏ. జహీర్ అహ్మద్

సీతమ్మధార, జులై 4 (ఆంధ్రజ్యోతి): విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు శుక్రవారం పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. సీతమ్మధార కూడలిలో అల్లూరి విగ్రహానికి క్షత్రియ సంక్షేమ సమితి, యువజన విభాగం పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్షత్రియ కల్యాణ మండపంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబూరావు, సమితి ప్రతినిధులు ఆచార్య జీఎస్ఎన్ రాజు, కేకే రాజు, కార్పొరేటర్ అనిల్‌కుమార్ రాజు, జి.వి. రవిరాజు, ఆర్‌వీ గణపతి రాజు, ఎస్ఎస్ఎన్ రాజు, జి.పృథ్వి రాజు, జి.శ్రవణ్‌కుమార్, ఎం.కిషోర్‌వర్మ, డి.చేతన వర్మ పాల్గొన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ, జె.రామకృష్ణ, తదితరులు నివాళులర్పించారు. బాలయ్యశాస్త్రి లే అవుట్‌లోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన సీతారామరాజు జయంతి వేడుకల్లో ఆ పార్టీ నాయకులు సునీల్ అగర్వాల్, శ్యామల దీపిక, రాంబాబు, అరుణ్‌బాబు పాల్గొని అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్యాలయం ఆవరణలో అల్లూరి చిత్రపటానికి సంస్థ డైరెక్టర్లు డి.చంద్రం, టి.వి. సూర్యప్రకాష్, టి.వనజ, సీజీఎంలు వి.విజయలలిత, డి.సుమన్ కల్యాణి, బి.రామచంద్ర ప్రసాద్, అచ్చి రవికుమార్, ఎన్.హరిబాబు, బి.అశోక్‌కుమార్, బి.సురేఖరాణి, జనరల్ మేనేజర్లు, సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు.

మురళీనగర్: అల్లూరి జయంతి వేడుకల్ని బర్మాక్యాంప్ ఏఎస్సార్ నగర్ జీవీఎంసీ పాఠశాల వద్ద ఘనంగా నిర్వహించారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీరాములు, సభ్యులు అల్లూరి స్మారక విగ్రహానికి పూలమాలలు వేశారు. రు. దేశ స్వాతంత్ర్య పోరాట చరిత్రలో మరిచిపోలేని అల్లూరి సీతారామరాజు జ్ఞాపకాలు విశాఖ వాసులకు మరింత ప్రత్యేకమని గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీరాములు పేర్కొన్నారు. మాధవధార కళింగనగర్ ఈస్ట్ పార్కు సమీపంలోని స్మారక విగ్రహం వద్ద కార్పొరేటర్ ఆర్.వెంకటరమణ, పార్కు కమిటీ సభ్యులు నివాళులర్పించారు.

మహారాణిపేట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): టీడీపీ జిల్లా కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఉత్తర నియోజకవర్గ సమీక్షా సమావేశం జిల్లా టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేశారు. సమావేశానికి ముందుగా నాయకులు అల్లూరి జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా పార్టీ విజయనగరం జిల్లా గజపతినగరం మాజీ శాసన సభ్యుడు కొండపల్లి అప్పలనాయుడు,శాసన మండలి మాజీ సభ్యుడు దువ్వారపు రామారావు, నాయకులు మహ్మద్ నజీర్, పొలమరశెట్టి శ్రీనివాసరావు, కర్రోతు వెంకట నర్సింగరావు, బర్ల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. వార్డు కమిటీలకు కొత్త కార్యవర్గాల ఏర్పాటుపై నాయకులు చర్చించారు.

విశాఖపట్నం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని పార్లమెంటు ఆవరణలో ఏర్పాటుచేయాలని స్వామి వివేకానంద స్వచ్ఛంద సంస్థ గౌరవాధ్యక్షుడు డాక్టరు సీఎంఏ. జహీర్ అహ్మద్ కోరారు. 2002లో అనుమతి వచ్చినా ఇంతవరకు అది కార్యరూపం దాల్చకపోవడం బాధాకరమన్నారు. సంస్థ కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లు అందజేశారు. సంస్థ అధ్యక్షుడు అప్పారావు, సభ్యులు సీహెచ్.అప్పారావు, టి.కృష్ణ పాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి స్ఫూర్తితో స్టీల్‌ప్లాంట్‌ను రక్షించుకుంటాం

▸ ఆంధ్రప్రదేశ్ మేధావుల ఫోరం కన్వీనర్ చలసాని శ్రీనివాస్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మేధావుల ఫోరం కన్వీనర్ చలసాని శ్రీనివాస్

డాబాగార్డెన్స్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): అల్లూరు సీతారామరాజు స్ఫూర్తితో పోరాడి స్టీల్‌ప్లాంట్‌ను రక్షించుకుంటామని ఆంధ్రప్రదేశ్ మేధావుల ఫోరం కన్వీనర్ చలసాని శ్రీనివాస్ స్పష్టం చేశారు. శుక్రవారం విశాఖ ఉక్కు పోరాట కమిటీ ఆధ్వర్యంలో డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. స్టీల్‌ప్లాంట్ అమ్మకం నిర్ణయాన్ని రద్దు చేస్తూ పార్లమెంట్ సమావేశాల్లో కేంద్రం తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. సొంత గనులు కేటాయించేలా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఎంపీల సహకారంతో కేంద్రంపై ఒత్తిడి తెచ్చేలా కార్యాచరణ రూపొందిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బస్సుయాత్ర చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఉక్కు పరిరక్షణ ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు ఐక్యంగా పోరాడుదామని పిలుపునిచ్చారు. పోరాట కమిటీ చైర్మన్ సీహెచ్ నరసింగరావు మాట్లాడుతూ ఉక్కును ప్రైవేటీకరణ చేయవద్దని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని డిమాండ్ చేయాలన్నారు.మరో చైర్మన్ మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్రభుత్వ రంగంలోనే కొనసాగేలా కృషి చేయాలన్నారు. కన్వీనర్ కె.ఎ స్.ఎన్.రావు, కో-కన్వీనర్ అయోధ్యరామ్ మాట్లాడుతూ ఉద్యోగులపై నిర్బంధం, కాంట్రాక్టు కార్మికుల తొలగింపు ఆపాలన్నారు. కార్మిక సంఘాల నాయకులు ఎం.జగ్గునాయుడు, ఎం.మన్మథరావు, ఎన్.కనకారావు, కె.సత్యనారాయణ తదితరులు ప్రసంగించారు. ఉక్కు పరిశ్రమను సెయిల్‌లో విలీనం చేయడం, కాంట్రాక్టు కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవడం తదితర ఐదు డిమాండ్లపై తీర్మానించారు.

పర్యాటక రంగంతో ఉపాధి : మంత్రి దుర్గేశ్



ఏపీ పీసీసీఈటీలో ర్యాంకులు పొందిన విద్యార్థుల అభినందన కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, సన్ స్కూల్ సీఎండీ శ్రీకాంత్ జాస్తి తదితరులు

డాబాగార్డెన్స్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): పర్యాటక రంగంలో విస్తృతమైన ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే ఉజ్వలమైన భవిష్యత్ దక్కుతుందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సన్ ఇంటర్నేషనల్ సిటీ క్యాంపస్ విద్యార్థులతో ఆయన 'పర్యాటక రంగ అభివృద్ధి.. ఉపాధి అవకాశాలు' అనే అంశంపై ముఖాముఖి నిర్వహించారు. ప్రధానమంత్రి మోదీ సైతం విశాఖను ఇష్టమైన నగరంగా చెప్పారని, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లు విశాఖ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారన్నారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏపీలో 'ది బెస్ట్'గా రెండు దశాబ్దాలుగా సన్ తన ఒరవడిని కొనసాగిస్తుందన్నారు. సన్ సీఎండీ శ్రీకాంత్ జాస్తి మాట్లాడుతూ టూరిజం రంగంలో స్థిరపడాలనే సంకల్పం ఉన్నవారికి ప్రోత్సహిస్తామన్నారు. సన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆశాజాస్తి మాట్లాడారు. ఏపీపీజీసీఈటీ 2025లో రాష్ట్రంలోనే ప్రథమ ర్యాంకులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను మంత్రి, ఎమ్మెల్యే అభినందించారు.

పరశురామరాజు ఇంటికి మాధవ్



కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న మాధవ్

సీతమ్మధార, జులై 4 (ఆంధ్రజ్యోతి): సీతమ్మధార బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పరుశురామరాజు ఇంటికి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ శుక్రవారం విచ్చేశారు. అక్కడ అల్పాహారం తీసుకొని కుటుంబ సభ్యులను పలకరించారు. పలు అంశాలపై ఇద్దరూ మాట్లాడుకున్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

సీతమ్మధార, జులై 4 (ఆంధ్రజ్యోతి): రేసపువానిపాలెంలో శాంతి స్వరూపిణి దుర్గా అమ్మవారి ఆలయ 23వ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి పంచామృతాభిషేకం, అష్టోత్తర కుంకుమ పూజలు, దుర్గాదేవి శాంతి హోమం, సహస్రనామాలతో సామూహిక కుంకుమార్చనలు జరిపారు. సాయంత్రం తిరువీధుల్లో మేళతాళాలతో వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు బి.గురునాథ్‌రెడ్డి, కార్యదర్శి ఎం.భాస్కర్‌రావు సేవలందించారు.

కంచరపాలెం సీఐగా రవికుమార్



కంచరపాలెం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): కంచరపాలెం శాంతిభద్రతల విభాగం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా రవికుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. సీసీఎస్‌లో ఇంతవరకు పనిచేసిన ఆయన బదిలీపై కంచరపాలెం వచ్చారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. స్టేషన్ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు. 2009 బ్యాచ్‌కు చెందిన రవికుమార్ గతంలో ఉమ్మడి విజయనగరం జిల్లాలో పనిచేశారు.

అవినీతికి పాల్పడిన కానిస్టేబుళ్లు, హోంగార్డు సస్పెన్షన్

మహారాణిపేట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో అవినీతికి పాల్పడిన కంచరపాలెం పోలీసు స్టేషన్‌లోని ఇద్దరు కానిస్టేబుళ్లు, ఒక హోంగార్డును సస్పెండ్ చేస్తున్నట్లు నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి శుక్రవారం వెల్లడించారు. ఈ ఏడాది మే 13, 14 తేదీల్లో రాత్రి విధులు నిర్వహించిన కానిస్టేబుళ్లు వి.సన్నిబాబు, ఎస్ రామకృష్ణ, హోంగార్డు కేఎస్ఎస్ గురునాయుడులు లారీ డ్రైవర్‌ను బలవంతంగా ఆపి నగదు వసూలు చేసిన విషయం ప్రత్యేక నిఘా ద్వారా కమిషనర్ దృష్టికి వెళ్లింది. ప్రాథమిక విచారణలో అభియోగం నిజమని తేలడంతో చర్య తీసుకున్నారు.

మత్తు పదార్థాలపై అవగాహన ర్యాలీ

జ్ఞానాపురం, జులై 4 (ఆంధ్రజ్యోతి): మత్తు పదార్థాల సేవనం అనర్థదాయకమని హెచ్చరిస్తూ జ్ఞానాపురం సెయింట్ జోసెఫ్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు, ఈగల్ క్లబ్ బృందం శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కళాశాల నుంచి కాన్వెంటు కూడలి వరకు చేపట్టిన ర్యాలీలో మత్తు పదార్థాల సేవనంతో కలిగే దుష్ఫలితాలను నినాదాల ద్వారా తెలియజేశారు. అనంతరం విద్యార్థినులు మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.సిస్టర్ షైజీ, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ హేమ, ఈగల్ క్లబ్ ఇన్‌చార్జ్ డా.ఇ.హరిణి, డా.సుధాప్రియ, డా.ఎల్.ప్రవీణ్ కుమార్, కె.మాణిక్యకుమారి పాల్గొన్నారు.

తహశీల్దారు చేరికపై సందిగ్ధం

(5వ పేజీ తరువాయి)

సందిగ్ధం నెలకొంది. ఈ నేపథ్యంలో ఏం జరుగుతుందో చూడాలి. ఆమెనే కొనసాగిస్తారా, లేక మరొకరిని నియమిస్తారా అనే చర్చ రెవెన్యూ వర్గాల్లో సాగుతుంది. ఇదిలావుండగా సీనియర్ డీటీలకు త్వరలో అడ్‌హాక్ తహశీల్దార్లు పదోన్నతి కల్పించాలని జిల్లా యంత్రాంగం నిర్ణయించింది.

ఘనంగా రోశయ్య జయంతి వేడుకలు

మహారాణిపేట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలను కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. 30వ వార్డు హైస్కూల్ సెంటరులో సీనియర్ నాయకుడు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కస్తూరి వెంకటరావు నాయకత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో రోశయ్య చిత్రపటం వద్ద పుష్ప గుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ సుదీర్ఘకాలం రాష్ట్ర మంత్రిగా, ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా అభివృద్ధికి తోడ్పడి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తూ ప్రజల మనసులలో చిరస్థాయిగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో నాయకులు మాడుగుల సత్యనారాయణ, గుర్రం కనకరాజు, తుపాకుల ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ స్పేస్‌కు ఎసరు!

(5వ పేజీ తరువాయి)

అనుమతించింది. దీనికి సంబంధించి మార్చి నెలలో ఉత్తర్వులు వచ్చాయి. తీసుకున్న స్థలాన్ని 12 మీటర్ల వెడల్పున రహదారికి ఉపయోగించుకుంటామని మళ్ల రమణ పేర్కొన్నారు. ఈ రహదారిని దరఖాస్తుదారుడు భవిష్యత్తులో బ్లాక్ చేయకూడదని ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

కొండచరియలు విరిగిపడిన ప్రాంతంలో లైన్‌క్లియర్

▸ మలిగూడ-జిరాటి స్టేషన్ల మధ్య ట్రాక్ పునరుద్ధరణ

▸ రికార్డు సమయంలో శిథిలాల తొలగింపు

విశాఖపట్నం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): కెకె. మార్గంలో సవాల్‌తో కూడిన రైల్వే ట్రాక్ పునరుద్ధరణ పనులను తూర్పుకోస్తారైల్వే అధికారులు రికార్డు సమయంలో పూర్తి చేశారు. ఎడతెరిపిలేని వర్షాల కారణంగా కేకే లైనులోని మలిగూడ-జిరాటి స్టేషన్ల మధ్య ట్రాక్‌పై కొండ చరియలు విరిగిపడి రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. బండ రాళ్లతోపాటు ట్రాక్‌లో దాదాపు 25 వేల క్యూబిక్ మీటర్ల బురద కూరుకుపోయింది. దీంతో వాల్తేరు రైల్వే డీఆర్ఎం లలిత్ బొహ్రా, రాయగడ డివిజన్ డీఆర్ఎం అమితాబ్ సింఘాల్, వివిధ విభాగాల అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణలో 16 ఎస్కలేటర్లు, భారీ ఆధునిక యంత్రాలతోపాటు సుమారు 300 మంది సిబ్బంది, కార్మికులు యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టి బండరాళ్లు, బురదను తొలగించారు. పనులు చేస్తున్నప్పుడు కూడా ఏకధాటిగా వర్షం కురుస్తున్నా ఎటువంటి ప్రమాదాలకు తావివ్వకుండా వేగంగా పూర్తి చేయడం విశేషం. శుక్రవారం సాయంత్రానికి ఓవర్ హెడ్ ఎక్విప్‌మెంట్, సిగ్నలింగ్ వ్యవస్థ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రభావిత ప్రాంతంలో పరిమిత వేగంతో రైళ్ల కార్యకలాపాలకు అనుమతి లభించింది. ఈ సందర్భంగా తూర్పుకోస్తారైల్వే జనరల్ మేనేజర్ పరమేశ్వర్ ఫంక్వాల్ మాట్లాడుతూ ప్రతికూల ప్రాంతం, అననుకూల వాతావరణం లో పునరుద్ధరణ పనులను వేగంగా పూర్తి చేయడంలో అధికారులు, సిబ్బంది సామర్థ్యంతోపాటు సమన్వయం, నిబద్ధత, అంకితభావం కనిపిస్తోందని పేర్కొన్నారు. పనులు పూర్తయిన వెంటనే పూర్తిస్థాయిలో రైళ్ల రాకపోకలను ప్రారంభిస్తామని సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు.

సికింద్రాబాద్ వందేభారత్‌కు నేటి నుంచి అదనపు కోచ్‌లు

విశాఖపట్నం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): విశాఖ-సికింద్రాబాద్ మధ్య రాకపోకలు సాగిస్తున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ సర్వీసులకు (20707/20708) శాశ్వత ప్రాతిపదికన నాలుగు ఏసీ చైర్‌కార్ కోచ్‌లను జత చేస్తున్నామని రైల్వే అధికారులు తెలిపారు. శాశ్వత ప్రాతిపదికన జత చేసి కోచ్‌లు ఈ నెల 5 (శనివారం) నుంచే అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.

రూర్కెలా రైలుకు శాశ్వత ప్రాతిపదికన అదనపు కోచ్

జగదల్‌పూర్-రూర్కెలా మధ్య రెండు వైపులా రాకపోకలు సాగిస్తున్న ఎక్స్‌ప్రెస్ రైళ్లకు శాశ్వత ప్రాతిపదికన అదనంగా ఒక స్లీపర్ క్లాసు కోచ్ జత చేస్తున్నామని సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. శుక్రవారం నుంచే ప్రయాణికులకు ఈ సౌకర్యం అందుబాటులోకి వచ్చినట్లు పేర్కొన్నారు.

పరిహారం ఇవ్వకుండా ఇళ్ల కూల్చివేతపై అభ్యంతరం



అంబేడ్కర్ కాలనీలో జేసీబీతో ఇళ్లను తొలగిస్తున్న దృశ్యం

మాధవధార, జూలై 4 (ఆంధ్రజ్యోతి): మాధవధార అంబేడ్కర్ కాలనీ-3లోని రోడ్డు పక్క నివాసితుల ఇళ్లను శుక్రవారం సాయంత్రం తొలగించేందుకు జోన్-5 టౌన్‌ప్లానింగ్ అధికారులు యత్నించారు. నష్టపరిహారం ఇవ్వకపోతే ఇళ్ల తొలగింపునకు ఒప్పుకోమని ఇక్కడి నివాసితులు స్పష్టంచేశారు. మూకుమ్మడిగా టౌన్ ప్లానింగ్ ఏసీపీ శాస్త్రి, సహాయ బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ సిబ్బంది, 10 మంది టౌన్ ప్లానింగ్ సెక్రటరీలను అడ్డుకున్నారు. జేసీబీకి అడ్డంగా నిల్చుని కూల్చివేత పనుల్ని అడ్డుకున్నారు. దీంతో ఒకింత ఆవేశంగా అక్కడి నివాసితులపై ఏసీపీ శాస్త్రి దురుసుగా ప్రవర్తించారు. జేసీబీ మెషీన్ ఆపరేటరుకు ఆదేశాలిస్తూ కేకలు వేశారు. 2023 అక్టోబరు నుంచి 60 అడుగుల రోడ్డు విస్తరణ పనులకు ఆటంకం కలిగిస్తున్నారని ఏసీపీ పేర్కొన్నారు. రోడ్డు విస్తరణలో నష్టపోతున్న 22 ఇళ్ల వారు తమకు భవనాల నష్టపరిహారం కూడా పూర్తిగా అందలేదని, టీడీఆర్ జారీ చేస్తామన్న అధికారులు బి-ఫామ్ పట్టాలు కనుక ఇవ్వడానికి అంగీకరించనందునే ముగ్గురు భవన యజమానులు కోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. అక్కడి నుంచి కాలనీ వాసులు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది గోపాలపట్నం అర్బన్ తహసీల్దారు కార్యాలయానికి వెళ్లారు. వీరి పట్టాలను తనిఖీ చేయాలని తహసీల్దార్‌ను ఏసీపీ కోరారు. నాలుగు దశాబ్దాల క్రితమే ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసిందని కాలనీవాసులు తహసీల్దార్ దృష్టికి తెచ్చారు. తహసీల్దారు పర్యవేక్షణలో విచారణ, నష్ట పరిహారం, టీడీఆర్‌లు అందిన తర్వాతే మిగిలిన రోడ్డు విస్తరణ పనులు చేసే లా అంగీకరించిన మేరకు ఇళ్ల కూల్చే పనులు పాక్షికంగా వాయిదా పడ్డాయి.

నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పనులు చేపట్టాలి: కలెక్టర్

మహారాణిపేట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టాలని వివిధ విభాగాల అధికారులను జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ఇటీవల డీఆర్‌సీ దిశా సమాశాల్లో చర్చించిన అంశాలపై శుక్రవారం కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో సమావేశమయ్యారు. ప్రజా ప్రతినిధులు ప్రస్తావించిన అంశాలపై సమీక్షించుకోవాలని, సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రస్తావించిన అంశాలపై చర్యలు తీసుకోవాలని, నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకు శ్రమించాలని కోరారు. అభివృద్ధి ప్రాజెక్టులు, సంక్షేమ కార్యక్రమాలు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం చేపట్టాలని సూచించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకుని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా లక్ష్యాలు చేరుకోవాలన్నారు. సమావేశంలో డీఆర్‌వో భవానీ శంకర్, జెడ్పీ డిప్యూటీ సీఈవో రాజ్‌కుమార్, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

అప్పన్న సన్నిధిలో నేటి నుంచి ఉత్సవాలు

సింహాచలం, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామి సన్నిధిలో శనివారం నుంచి పలు ఉత్సవాలు జరగనున్నాయి. 6న శుద్ధపక్ష ఏకాదశి సందర్భంగా స్వామివారికి స్వర్ణ తులసీ దళార్చన, 7న ప్రథమాంధ్రా వచన సంకీర్తనాచార్యులు కాంతా కృష్ణమాచార్యులు సంకీర్తనల జయంతి, 9న మూల నక్షత్రం పురస్కరించుకుని నరసింహస్వామి మాస జయంతి, గిరి ప్రదక్షిణ ప్రారంభం, 10న గిరి పూర్ణిమ పురస్కరించుకుని స్వామివారికి తుది విడత చందనం సమర్పణ, ఢిల్లీ విజయోత్సవం నిర్వహించనున్నారు.

మధ్య తరగతికి ఫ్లాట్లు

(5వ పేజీ తరువాయి)

ప్రణవ్ గోపాల్, కమిషనర్ కె.విశ్వనాథన్‌లు శుక్రవారం తెలిపారు. ఇది కాకుండా మిథిలాపురి, మధురవాడ, మారికవలస, వేపగుంట తదితర ప్రాంతాల్లో సంస్థకు ఉన్న స్థలాల్లో మధ్య తరగతి కుటుంబాలకు అందుబాటులో 2 బీహెచ్‌కే, 2.5 బీహెచ్‌కే, 3 బీహెచ్‌కే బహుళ అంతస్థుల అపార్ట్‌మెంట్లు పీపీపీ విధానంలో నిర్మించనున్నామని వెల్లడించారు.

వైద్యుడిపై సీబీఐ

(5వ పేజీ తరువాయి)

డాక్టర్ కృష్ణకిశోర్‌తోపాటు సదరు ఆస్పత్రి డైరెక్టర్‌పై సీబీఐ అధికారులు చార్జిషీట్ దాఖలు చేశారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్‌కు చెందిన వైద్యులు తనిఖీలకు వచ్చిన సమయంలో డమ్మీ బోధకులను ఏర్పాటుచేసి ఆస్పత్రికి అనుమతులు రావడంలో వీరు కీలకంగా వ్యవహరించినట్టు సీబీఐ అధికారులు తేల్చినట్టు తెలిసింది. అయితే, డాక్టర్ కృష్ణకిశోర్ విశాఖలో ఎక్కువగా ఉండరని, విజయవాడకు చెందిన మరో వైద్యుడికి సహాయకుడిగా ఉంటూ ఈ వ్యవహారాన్ని సాగించినట్టు చెబుతున్నారు.

బహిర్గతమైన డొల్లతనం..

నేషనల్ మెడికల్ కౌన్సిల్ అనుమతులు తెచ్చుకునేందుకు అనేక మెడికల్ కాలేజీలు ఈ తరహా అడ్డగోలు వ్యవహారాలకు పాల్పడడం ఎప్పటి నుంచో జరుగుతోందని చెబుతున్నారు. అయితే, ఇప్పుడు వెలుగులోకి రావడంతో దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. నేషనల్ మెడికల్ కౌన్సిల్ మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని కూడా తాజా ఉదంతం నొక్కి చెప్పింది.

వేపగుంట-పినగాడి రహదారికి మోక్షం

(5వ పేజీ తరువాయి)

మాత్రం ముట్టుకోలేదు. ఆ మధ్య వీఎంఆర్‌డీఏ దానిని మాస్టర్ ప్లాన్‌లో భాగంగా అభివృద్ధి చేస్తామని ముందుకువచ్చింది. 150 అడుగుల వెడల్పుతో పనులు చేపట్టాలని ప్రతిపాదించింది. అయితే ఇది రోడ్లు భవనాల శాఖకు చెందిన మార్గం కావడంతో వారికే విడిచిపెట్టింది. ఆ శాఖలో నిధులు లేనందున పనులు ప్రారంభం కాలేదు. ఆ ప్రాంతానికి చెందిన రైతులు కూడా 150 అడుగులు విస్తరిస్తే తమ భూములు పోతాయని, విస్తరణ వద్దని అభ్యంతరం తెలిపారు. అయితే ప్రయాణికులకు కష్టాలు, ప్రమాదాల సంఖ్య రోజురోజుకూ పెరగడంతో ఈ రోడ్డు పనులు చేపట్టాలని ప్రజాప్రతినిధులు కోరడంతో వీఎంఆర్‌డీఏ బోర్డు సమావేశంలో శుక్రవారం చర్చించారు. ఈ మార్గంలో 4 కి.మీ. మార్గం తొలి దశలో 60 అడుగుల వెడల్పున అభివృద్ధి చేయాలని తీర్మానించారు. దీనికి అయ్యే మొత్తం రూ.14.8 కోట్లు ఇవ్వడానికి అంగీకరించారు. మిగిలిన మూడు కి.మీ. మార్గాన్ని జీవీఎంసీ నిధులతో పూర్తిచేయనున్నారు. వీలైనంత త్వరగా ఈ పనులు పూర్తి చేయాలని భావిస్తున్నారు.

'రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషిచేస్తా'

(5వ పేజీ తరువాయి)

చెప్పారు. అదేవిధంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సింహాచలం ఆలయ వైభవాన్ని, అవతార విశిష్టతలను ప్రపంచానికి తెలిపేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. వరాహ పుష్కరిణి, పూదోట, గోశాల వంటి వాటి అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ, భైరవస్వామి క్షేత్రానికి వెళ్లే మార్గాన్ని సంబంధిత అధికారులతో చర్చించి వినియోగంలోకి తీసుకువస్తామన్నారు. మాధవ్‌కు సింహాచల దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాథరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆయన గోత్రనామాలతో అంతరాలయంలో అర్చకులు పూజలు చేశారు. ఆ తరువాత కప్ప స్తంభ ఆలింగనం, గోదాదేవి దర్శనం చేసుకున్న మాధవ్‌కు పండితులు వేదాశీర్వచనాలీయగా, ఈఓ శాలువాతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని, ప్రసాదాలను అందజేశారు. మాధవ్ వెంట బీజేపీ నగర అధ్యక్షులు పరశురామరాజు, 98వ వార్డు పార్టీ అధ్యక్షుడు రచ్చా ఆనందవర్మ ఉన్నారు.

ఇళ్ల లబ్ధిదారులకు అదనపు సాయం

(5వ పేజీ తరువాయి)

వివరాలు ప్రభుత్వానికి పంపారు. వారికి దశల వారీగా ఇంతవరకూ రూ.2.87 కోట్లు నిధులు మంజూరుచేశారు. ఇంకా అర్హులైన లబ్ధిదారులను గుర్తించే పనిలో గృహ నిర్మాణ సంస్థ అధికారులు ఉన్నారు. కాగా ఇప్పటివరకూ 100 మంది ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయగా మరికొందరు పనులు కొనసాగిస్తున్నారని జిల్లా గృహ నిర్మాణ సంస్థ పీడీ సత్తిబాబు తెలిపారు. ఇటీవల ఆనందపురం మండలం శొంఠ్యాంలో అదనపు సాయంతో పూర్తిచేసిన ఇంటిని తనిఖీ చేశామన్నారు. అదే ఇంటికి పక్కన అసంపూర్తిగా ఉన్న ఇంటిని పరిశీలించి అదనపు సాయం కోసం ప్రతిపాదించామన్నారు.

లేఅవుట్‌లలో ఇళ్లకు కూడా...

నగరానికి ఆనుకుని వేసిన 65 లేఅవుట్‌లలో గల బీసీ, ఎస్సీ, ఎస్టీ కేటగిరీ వర్గాల వారికి అదనపు సాయం ఇవ్వనున్నారు. ప్రస్తుతం లక్ష ఇళ్లను కాంట్రాక్టర్లు నిర్మిస్తున్నారు. ప్రభుత్వం మంజూరుచేసిన రూ.1.8 లక్షలతో స్లాబ్ వరకూ నిర్మిస్తారు. వాటిలో రూ.35 వేలు డిపాజిట్ చేసిన డ్వాక్రా సభ్యుల ఇళ్లకు మాత్రమే లోపల, బయట ప్లాస్టింగ్ చేస్తారు. మొత్తం 65 లేఅవుట్‌లలో సుమారు 32 వేల మంది డ్వాక్రా సభ్యులు రూ.35 వేలు వంతున డిపాజిట్ చేశారు. అయితే ప్రభుత్వం ఇచ్చిన సొమ్ములు, డ్వాక్రా సభ్యులు చెల్లించిన సొమ్ములతో కాంట్రాక్టర్లు పనులు పూర్తిచేయాలి. ఆ తరువాత ఆయా లేఅవుట్‌ల నుంచి కాంట్రాక్టర్లు పూర్తిగా వైదొలగాలి. అప్పుడు అర్హులైన బీసీ, ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులను గుర్తించి అదనపు సాయం అందిస్తామని హౌసింగ్ పీడీ సత్తిబాబు తెలిపారు.

సీబీఎస్ఈ వైపు మొగ్గు

(5వ పేజీ తరువాయి)

గుర్తించింది. అలాగే గత ఏడాది ఐదో తరగతిలో 7,777 మంది ఉండగా వారిలో 7,169 మంది ప్రభుత్వ పాఠశాలల్లో ఆరో తరగతిలో చేరారు. మిగిలిన తరగతుల్లో మాత్రం స్వల్పంగా పెరుగుదల కనిపించింది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు (స్టేట్ సిలబస్) కలిపి గత విద్యా సంవత్సరంలో 3,44,209 మంది విద్యార్థులు ఉండగా, ప్రస్తుత విద్యా సంవత్సరంలో బుధవారం వరకు 3,24,180 మంది ఉన్నారు. అంటే 16,587 మంది తగ్గారన్నమాట. గత ఏడాది ఒకటో తరగతిలో 33,531 మంది ఉండగా, ఇప్పుడు 26,813 మంది చేరారు. ఒకటో తరగతిలోనే 6,718 మంది తగ్గారు. ఐదో తరగతిలో 34,068 మంది ఉండగా వారంతా ఆరో తరగతిలో చేరాలి. కానీ ప్రస్తుత విద్యా సంవత్సరంలో 31,892 మంది చేరగా 2,194 మంది సీబీఎస్ఈ సిలబస్‌లో చేరి ఉంటారని ఉపాధ్యాయులు చెబుతున్నారు. మిగిలిన తరగతులకు సంబంధించి గత ఏడాదితో పోల్చితే తగ్గుదలే కనిపించింది.

ఒకటో తరగతిలో ప్రవేశాల తగ్గడానికి జనన రేటు తగ్గడం ఒక కారణం కాగా, సీబీఎస్ఈ సిలబస్‌లో చదివించాలని చాలామంది తల్లిదండ్రులు భావించడం మరో కారణమని ఉపాధ్యాయులు విశ్లేషిస్తున్నారు. స్టేట్ సిలబస్‌తో పోల్చితే సీబీఎస్ఈ సిలబస్ వైపునకు మొగ్గుచూపడానికి అనేక కారణాలు ఉన్నాయంటున్నారు. స్టేట్ సిలబస్ ప్రశ్నలు, జవాబులతో సాగుతుందని, గైడ్లు, మెటీరియల్ నోట్స్ చదువుకుంటే పరీక్షలలో 90 శాతానికి మించి మార్కులు వస్తున్నాయని, అయితే జాతీయ స్థాయిలో పరీక్షల్లో చతికిలపడుతున్నారని ఆనందరావు అనే గణితం టీచర్ వ్యాఖ్యానించారు. సీబీఎస్ఈ సిలబస్‌లో చేర్పిస్తే ఉదయం వెళ్లిన విద్యార్థి రాత్రి వరకు స్కూలులో ఉండే అవసరం లేదని, మధ్యాహ్నం మూడు గంటలకు ఇంటికి చేరతాడని, సాయంత్రం ఆటలు, ఇతర యాక్టివిటీస్ దిశగా వెళ్లేందుకు సమయం ఉంటుందని పేర్కొన్నారు. సీబీఎస్ఈ సిలబస్‌లో పూర్తిగా పాఠ్యపుస్తకం చదవాల్సి ఉంటుందని, దాంతో పోటీ పరీక్షలలో సునాయాసంగా విజయం సాధించేందుకు అవకాశం ఉంటుందని నారాయణ మెడికల్ అకాడమీ డీన్ హనుమంతరావు అన్నారు. జిల్లాలో సీబీఎస్ఈ పాఠశాలల్లో చేరే పిల్లల సంఖ్య పెరిగిందన్నారు. ఈ ఏడాది నీట్, ఐఐటీ అడ్వాన్స్‌డ్‌లో మన పిల్లలకు జాతీయ స్థాయి ర్యాంకులు తగ్గాయని పేర్కొన్నారు. పిల్లలు మానసికంగా అభివృద్ధి చెందేందుకు చదువుతోపాటు ఆటలు, ఇతరత్రా కోర్సులు నేర్చుకోవడం ముఖ్యమని, అందుకు సీబీఎస్ఈ స్కూళ్లలో సమయం దొరుకుతుందని కేంద్రీయ విద్యాలయం టీచర్ లలితకుమారి వివరించారు. భవిష్యత్తులో రాష్ట్ర సిలబస్ నుంచి సీబీఎస్ఈ సిలబస్‌లో మారే పిల్లల సంఖ్య పెరుగుతుందని అన్నారు.



పెదవాల్తేర్ : అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఎంఎంఎన్ పరశురామ రాజు, బీజేపీ ఇతర నేతలు



వెంకోజీపాలెం : ఏయూలో అల్లూరికి నివాళులర్పిస్తున్న ఆచార్యులు, విద్యార్థులు



ఆరిలోవ : రామకృష్ణాపురంలో గల మన్యం వీరుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న టీడీపీ నేతలు

అల్లూరి పోరాటం స్ఫూర్తిదాయకం

- జయంతి వేడుకల్లో వక్తలు
- మన్యం వీరుడికి ఘనంగా నివాళులు

పెదవాల్తేరు, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : అల్లూరి సీతారామరాజు 128వ జయంతి పురస్కరించుకుని బీజేపీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు ఎంఎంఎన్ పరశురామ్ రాజు అధ్వర్యంలో శుక్రవారం బీచ్ రోడ్డులో గల అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పలువురు బీజేపీ నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పరశురామ్‌రాజు మాట్లాడుతూ మన్యం ప్రజల హక్కుల కోసం, భారతదేశ స్వాతంత్ర్య కోసం పోరాడిన ఆ మహాయోధుడు మరణించి వందేళ్లయినా ఆయన అందించిన స్ఫూర్తి సదా నిలిచి ఉంటుందన్నారు. ఆయన చిరస్మరణీయుడు అని కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ పార్వతీపురం జిల్లా ఇన్‌చార్జి ఎస్వీఎస్ ప్రకాష్ రెడ్డి, బీజేపీ శ్రీకాకుళం జిల్లా ఇన్‌చార్జి ఎన్.విజయానంద రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.దామోదర్ యాదవ్, శ్రీరంగం ధనేశ్వరరావు, రవిరాజ్ ట్రావెల్స్ అధినేత రవిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరిలోవలో..

ఆరిలోవ, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం జీవీఎంసీ 13వ వార్డులో గల రామకృష్ణాపురంలోని అల్లూరి సీతారామ రాజు విగ్రహానికి స్థానిక కార్పొరేటర్ కెల్ల సునీత పూలమాలలువేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండా లని, అల్లూరి అందించిన స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మారిక జ్యన కొండపల్లి పైడిరాజు, నేతల త్రినాథ్, వడిసెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఏయూలో...

వెంకోజీపాలెం, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక భూమిక పోషించిన అల్లూరి సీతారామరాజు తెలుగు జాతిలో జన్మించడం గర్వకారణమని ఏయూ ఉపకులపతి జీపీ రాజశేఖర్ పేర్కొన్నారు. అల్లూరి జయంతిని పురస్కరించుకుని ఏయూ న్యాయ కళాశాల వద్దనున్న అల్లూరి విగ్రహానికి శుక్రవారం పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వీసీ మాట్లాడుతూ తెలుగుజాతి రత్నంగా అల్లూరిని అభివర్ణించారు. స్వయంగా అల్లూరి సీతారామ రాజుపై ఒక కవితను రాసి చదివి వినిపించారు. ఆదివాసీ హక్కులను పరిరక్షిస్తూ బ్రిటిష్ వారిపై పోరాటం చేసిన స్వాతంత్ర్య సమరయోధుడిగా అల్లూరి చిరస్థాయిగా దేశ చరిత్రలో నిలిచిపోతారన్నారు. దేశం కోసం, ఆదివాసీల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన అల్లూరి త్యాగాన్ని నిత్యం స్మరించుకోవాలన్నారు. దేశ స్వాతంత్రం కోసం అల్లూరి సీతారామరాజు ఎనలేని త్యాగాన్ని చేసిన విధానాన్ని వివరించారు.



అల్లూరికి నివాళులు అర్పిస్తున్న వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్, కమిషనర్ విశ్వనాథన్

కార్యక్రమంలో న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ కె.సీతామాణిక్యం, రెక్టార్ ఎన్.కిషోర్‌బాబు, రిజిస్ట్రార్ ఈఎన్ ధనుంజయరావు, వివిధ విభాగాల ప్రిన్సిపాల్స్, అధికారులు, పలువురు ఆచార్యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

వీఎంఆర్డీఏలో..

సిరిపురం, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజు నేటి యువతకు ఆదర్శమని వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవీ ప్రణవ్‌గోపాల్ అన్నారు. అల్లూరి సీతామరాజు 128వ జయంతి సందర్భంగా వీఎంఆర్డీఏ కార్యాలయంలో శుక్రవారం అల్లూరి చిత్రపటానికి వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, కమిషనర్ కేఎస్ విశ్వనాథన్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ బ్రిటిష్ వారు మన్యంలో గిరిజనులను రెవెన్యూ యాక్ట్, రెంట్ యాక్ట్‌ల ద్వారా వారి ఆస్తులను కొల్లగొడుతుంటే వారికి అండగా బ్రిటిష్ వాటిరిని ఎదురొడ్డి నిలిచిన ధీశాలి అల్లూరి అన్నారు. ఆయన స్వాతంత్ర్యానికి సలిపిన పోరాట స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ కె.విశ్వనాథన్, చీఫ్ ఇంజనీర్ వినయ్‌కుమార్, ఇంజనీర్లు భవానీశంకర్, బలరామరాజు, ఉన్నతాధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

నగర ట్రాఫిక్ నియంత్రణకు ఏఐ సేవలు

- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

సిరిపురం, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : విశాఖ నగర పరిధిలో ట్రాఫిక్ నియంత్రణకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నిర్వహణ చాలా అవసరమని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఛాంబర్‌లో ట్రాఫిక్ అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ రామరాజు, ట్రాఫిక్ పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పరిధిలో ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఏఐ ఆధారిత రోడ్డు ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అమలు పర్చేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని తెలియజేశారు. దేశంలోని ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలను ఆహ్వానించడం జరిగిందన్నారు. నోయిడా నుంచి మేటాఫ్యూజన్, నెక్, బెంగళూరు నుంచి డేటా క్రోప్, ముంబై నుంచి సీఎంఎస్ కంప్యూటర్, హైదరాబాద్ నుంచి త్రిపాతి టెక్నాలజీస్ తదితర కంపెనీలు ముందుకు వచ్చాయన్నారు. హెల్మెట్ లేకుండా వాహనం నడపడం, రెడ్‌సిగ్నల్‌ను ధిక్కరించి ప్రయాణం చేయడం, రాంగ్ పార్కింగ్, వ్యతిరేక మార్గాల్లో ప్రయాణించడం వంటి వాటిని ఆటోమేటిక్‌గా కనిపెట్టి ట్రాఫిక్ చలానా జారీ చేయడం జరుగుతుందన్నారు. సమావేశంలో ట్రాఫిక్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

ఆరిలోవ, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : ఆదర్శనగర్‌లో గల ప్రభుత్వ ఆస్పత్రి సమీపంలో సుమారు 2,750 కిలోల పీడీఎస్ బియ్యాన్ని శుక్రవారం వేకువ జామున పట్టుకున్నట్టు ఆరిలోవ సీఐ మల్లేశ్వరరావు తెలిపారు. ఆదర్శనగర్ నుంచి మద్ది గ్రామానికి వ్యానులో పీడీఎస్ బియ్యం తరలిస్తున్నట్టు సమాచారం అందడంతో దాడి చేసి పట్టుకున్నట్టు సీఐ చెప్పారు. భోగాపురానికి సమీపంలో గల యాతపేటకు చెందిన చెల్లిబోయిన శ్రీనివాస్ ఈ బియ్యాన్ని కార్డుదారుల నుంచి కొనుగోలు చేసి తరలిస్తున్నట్టు తెలిపారు. వ్యానుతో పాటు డ్రైవర్ సోమేశ్వరావును కూడా అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్టు సీఐ వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని పౌర సరఫరాల అధికారులకు అప్పగించినట్టు తెలిపారు. వ్యానును సీజ్ చేసినట్టు చెప్పారు. కేసును ఎస్ఐ కృష్ణ దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు.



పీడీఎస్ బియ్యంతో పట్టుబడిన వ్యాను

ఐఎన్ఎస్ డేగాలో ఘనంగా రెండో బేసిక్ హాక్ కన్వర్షన్ గ్రాడ్యుయేషన్

విశాఖపట్నం, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : ఐఎన్ఎస్ డేగాలో రెండవ బేసిక్ హాక్ కన్వర్షన్ గ్రాడ్యుయేషన్ వేడుక శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రతిష్టాత్మక వింగ్ ఆఫ్ గోల్డ్‌ను రియల్ అడ్మిరల్ జనక్ బెవిల్ చేతుల మీదుగా లెఫ్టినెంట్ అతుల్ కుమార్ ధుల్, సబ్ లెఫ్టినెంట్ ఆస్తా పూనియా అందుకున్నారు. ఈ సందర్భంగా జనక్ బెవిల్ మాట్లాడుతూ భారత నావికాదళంలో ఇప్పటికే ఎంఆర్ ఎయిర్‌క్రాఫ్ట్, హెలీ కాప్టర్‌లతో పైలట్లుగా, నేవల్ ఎయిర్ ఆపరేషన్స్ ఆఫీసర్లుగా మహిళా అధికారులను నియమించామని తెలిపారు. తాజాగా నావికాదళంలోని ఫైటర్ స్ట్రీమ్‌లోకి ఫైటర్ పైలెట్‌గా సబ్ లెఫ్టినెంట్ ఆస్తా పూనియా అడుగుపెట్టడం ద్వారా నవశకానికి నాందిపలికామని చెప్పారు.



అడ్మిరల్ జనక్ బెవిల్ నుంచి వింగ్ ఆఫ్ గోల్డ్ అందుకుంటున్న ఆస్తా పూనియా

కూటమితోనే సుపరిపాలన

- ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు
- పలు ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి కరపత్రాల పంపిణీ



పెదవాల్తేర్ : కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, టీడీపీ నేతలు



వెంకోజీపాలెం : 17వ వార్డులో స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెలగపూడి



15వ వార్డులో కరపత్రాలను పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

పెదవాల్తేరు, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రంలో సుపరిపాలన సాధ్యమని, నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు తూర్పు నియోజకవర్గ ప్రజలను కోరారు. జీవీఎంసీ 17వ వార్డులోని పెదవాల్తేర్‌లో శుక్రవారం సుపరిపాలన తొలి అడుగు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కూటమి పార్టీల నేతలు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది గడిచిన సందర్భంగా ప్రజలకు పార్టీ అందించే సంక్షేమ పథకాలు చేరుతున్నాయా, ఏ విధమైన సందేహాలు, సమస్యలను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చోడే వెంకట పట్టాభిరామ్, 17వ వార్డు కార్పొరేటర్ గేదెల లావణ్య నాగరాజు, వార్డు అధ్యక్షుడు కాళ్ళ శంకర్, నెక్కంటి సత్తిబాబు, బైరెడ్డి పోతన్న రెడ్డి, నరేంద్ర, గోపి, తారక, కాకి శివ, వాసు, ఆనంద్, వెంకటేష్, సీహెచ్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

వెంకోజీపాలెంలో..

వెంకోజీపాలెం, జూలై 4(ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పాలన పట్ల ప్రజల్లో చక్కని ఆదరణ కనిపిస్తోందని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పేర్కొన్నారు. జీవీఎంసీ 17 వార్డులో శుక్రవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెలగపూడి, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చోడే వెంకట పట్టాభిరామ్, 17వ వార్డు కార్పొరేటర్ గేదెల లావణ్యతో కలిసి వార్డులో పర్యటించి ప్రభుత్వ పనితీరు గురించి వివరించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి వెళ్లి, ప్రజల యోగ క్షేమాలు అడిగి తెలుసుకుంటున్నామన్నారు. ఎన్నికల ముందు తాము ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే చాలా వరకు సమర్థవంతంగా అమలు చేస్తున్నామని, మిగిలినవి కూడా అతి త్వరలో పూర్తిగా అమలు చేస్తామన్నారు. సోషల్ ఇంజనీరింగ్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యం ఇస్తారని, సమాజంలోని అన్ని వర్గాలకు అభివృద్ధి, సంక్షేమం సమర్థవంతంగా అందించడమే టీడీపీ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో టీడీపీ వార్డు అధ్యక్షుడు కాళ్ల శంకర్, నెక్కంటి సత్తిబాబు, టీడీపీ సీనియర్ నాయకుడు బైరెడ్డి పోతనరెడ్డి, బైరెడ్డి గోవిందరెడ్డి, చిన్న పిల్లి నరేంద్రరెడ్డి, గోపి, తారక్, కాకి శివ, వాసు, ఆనంద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

15వ వార్డులో..

వెంకోజీపాలెం, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ విశాఖ 15వ వార్డులో టీడీపీ వార్డు అధ్యక్షుడు బుగత సత్యనారాయణ, గవర కార్పొరేషన్ డైరెక్టర్ మళ్ల రవికుమార్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డులోని సింహాద్రిపురం కొండవాలు ప్రాంతంలో ఇంటింటికి తిరిగి ఏడాదిలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎవరికైనా సంక్షేమ పథకాలు అందకపోతే వాటి కారణాలు ఏమిటో తెలుసుకొని టీడీపీ సెంట్రల్ కార్యాలయానికి తెలియజేసి, లబ్ధిదారుడికి సంక్షేమ పథకం అందే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న, అందజేయబోయే సంక్షేమ పథకాల గురించి తెలియజేస్తూ ఇంటింటికి కర పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సీహెచ్ గోవింద్, కె.మహేష్, సత్యనారాయణ, కర్రి గౌరీ ఇతర నాయకులు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

పిల్లల్ని ప్రభుత్వ బడుల్లో చేర్చండి

- బైక్‌కు లౌడ్ స్పీకర్ ఏర్పాటు చేసుకుని ఉపాధ్యాయుడి వినూత్న ప్రచారం

గోపాలపట్నం, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 91వ వార్డు లక్ష్మీనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు మెట్ట మోహనరావు పిల్లలను ప్రభుత్వ పాఠశా లల్లో చేర్పించాలని కోరుతూ వినూత్నంగా ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుతం పాఠశాలల్లోఅడ్మిషన్లు జరుతుండడంతో విద్యా శాఖ ఎన్‌రోల్మెంట్ డ్రైవ్‌లు నిర్వహిస్తుంది. ఈమేరకు మోహనరావు ఖాళీ సమయంలో బైక్‌పై లౌడ్ స్పీకర్ ఏర్పాటు చేసుకుని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలంటూ ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరిస్తున్నారు.



ద్విచక్ర వాహనానికి లౌడ్‌స్పీకర్ ఏర్పాటు చేసుకుని వీధుల్లో ప్రచారం చేస్తున్న అధ్యాపకుడు మెట్ట మోహనరావు

సినిమా గైడ్

- **తమ్ముడు** : మెలోడి, శ్రీ వెంకటేశ్వర, శ్రీరామా, కామేశ్వరి, గోకుల్, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక)
- **జురాసిక్ వరల్డ్** : జగదాంబ, రమాదేవి
- **కన్నప్ప** : జగదాంబ, కిన్నెర, శ్రీకన్య, లీలామహల్, నరసింహ (గోపాలపట్నం), నటరాజ్ (పెందుర్తి), లిఖిత (శ్రీహరిపురం), అరుణ (పెదగంట్యాడ),
- **కుబేర** : సంగం, ఊర్వశి (కంచరపాలెం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)
- **ఎఫ్.1** : రమాదేవి, జగదాంబ,
- **మార్గన్** : శారద, శరత్, లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక)

ఆపరేషన్ కాలనీలో కొండచలువ



వాటర్ ట్యాంకు వద్ద కొండచలువను పట్టుకొన్న అటవీ శాఖ సిబ్బంది

ఆరిలోవ, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : స్థానిక ఆపరేషన్ కాలనీ సమీపంలో గల కొండవాలు ప్రాంతంలోని వాటర్ ట్యాంకు వద్ద కొండ చలువ హల్ చేసింది. శుక్రవారం రాత్రి దీన్ని చూసిన స్థానికులు భయభ్రాంతులకు గురై అటవీ శాఖాధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. వెంటనే అటవీ శాఖ సిబ్బంది చేరుకొని 40 నిమిషాల పాటు శ్రమించి కొండచలువను పట్టుకున్నారు. దీన్ని కంబాల కొండకు తీసుకెళ్లి అక్కడ అడవిలో విడిచిపెట్టారు. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 23, టమాటా 34, వంకాయలు (తెలుపు) 42, వంకాయలు (నలుపు) 40, బెండకాయలు 36, పచ్చిమిర్చి 64, కాకరకాయలు 34, బీరకాయలు 38, ఆనపకాయ 18, కాలీఫ్లవర్ 40, క్యాబేజి 20, క్యారెట్ 42, దొండకాయలు 42, బంగాళ దుంపలు 20, అరటికాయ (పె)10, మునక్కాడలు (కిలో) 80, అల్లం (పాతది)50, బరబాటి 38, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 50, బద్దచిక్కుడు 50, దోసకాయలు 16, వెల్లుల్లి (పెద్దవి) 90, కొబ్బరికాయ (పెద్దది) 28, బీన్స్ (పెన్సిల్) 100, కీరదోస 32, కాప్సికమ్ 70, పొట్లకాయ (పెద్దది) 40, చేమదుంపలు 34, చిలగడ దుంపలు 36, కంద 64, దేముడు చిక్కుడు 78, గోరు చిక్కుడు 42, కూరపెండలం 30, బ్రకోలి 45, పనసపొట్టు 160, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 4, చుక్క కూర (కట్ట) 4, పాలకూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 20, బూడిద గుమ్మడికాయ 20, కర్ర పెండలం 24, మామిడి అల్లం 56, బొప్పాయి 30, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)	
విశాఖపట్నం	560
విజయనగరం	564
శ్రీకాకుళం	564

బ్రాయిలర్	
రైతు ధర	75
లైవ్ ధర	95
విత్ స్కిన్	160
స్కిన్‌లెస్	170

నేటి నుంచి సత్యభామ యువ నృత్యోత్సవం

ఎంవీపీ కాలనీ, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : పిఠాపురం కళాభారతి ఆడిటోరియంలో శని, ఆదివారాల్లో 11వ సత్యభామ యువ నృత్యోత్సవం నిర్వహించన్నుటుట్టు నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ తెలిపింది. మొదటి రోజైన శనివారం ఆంధ్రప్రదేశ్ తరఫున గీతా నారాయణ సుదగాని కూచిపూడి నృత్యం, సంజనా పుట్ట (అమెరికా) కూచిపూడి నృత్యం, తమిళనాడుకు చెందిన డాక్టర్ మనీషా మిట్టల్ భరత నాట్యం, కేరళకు చెందిన అపర్ణ శర్మ కథక్ నృత్యం ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. అలాగే ఆదివారం పశ్చిమ బెంగాల్‌కు చెందిన పరమిత ముఖర్జీ, సుమా కథకళి, మణిపురి, తమిళనాడు నుంచి నివేదిత సతీష్‌కుమార్ భరత నాట్యం, పశ్చిమ బెంగాల్ నుంచి సుమనా చటర్జీ మణిపురి, కర్ణాటక నుంచి పృథ్వీ జన భరత నాట్యం, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అవ్వారు దివ్యశ్రీ, ఎన్.జైశ్య శ్రీరెడ్డిల కూచిపూడి నృత్యాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుంచి నృత్య దర్శకులు పాల్గొంటారని తెలిపారు.

వంగవీటి రంగాకు నివాళి

ఆరిలోవ, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : పేదల కోసం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన జననేత వంగవీటి మోహనరంగా అని టీడీపీ 11వ వార్డు ఇన్‌చార్జి రాగతి అచ్యుతరావు అన్నారు. మోహన రంగా78వ జయంతి సందర్భంగా శుక్రవారం ఆరిలోవ ఆఖరి బస్టాపు వద్ద గల మోహన రంగా విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో స్థానిక నేతలు సేనాపతి వెంకటేష్, మూది అప్పారావు, ఫణీంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.



రంగా విగ్రహానికి పూల మాలు వేసి నివాళులు అర్పిస్తున్న స్థానికులు

కార్యాలయం ఫోన్ నంబరుకు మాత్రమే సంప్రతించండి

- సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రామారావు

ఎంవీపీ కాలనీ, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : 'తల్లికి వందనం' పథకానికి సంబంధించి కొద్ది రోజుల క్రితం పత్రికల్లో వచ్చిన ప్రకటన నేపథ్యంలో అందులో ఉన్న మొబైల్ నెంబరుకు ఇకపై సంప్రదించవద్దని ఆ సంస్థ డెప్యూటీ డైరెక్టర్ కె.రామారావు ఒక ప్రకటనలో కోరారు.

సదరు నెంబరు గల ఉద్యోగి కొద్ది రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందారని, ఇకపై ఎలాంటి సంప్రదింపులకైనా కార్యాలయం ఫోన్ నెంబరు 0891-2551001లో మాత్రమే సంప్రదించాలని కోరారు.

తొమ్మిది, పది, ఇంటర్మీడియట్ చదువుతున్న షెడ్యూల్డ్ కులాలకు చెందిన విద్యార్థులకు స్కాలర్‌షిప్ మంజూరు విషయంలో బ్యాంకు, పోస్టాఫీసుల్లో ఖాతాలు ప్రారంభించడం, ఆధార్ అనుసంధానం వంటి విషయంలో సందేహాలకు ఈ నెంబరులో మాత్రమే సంప్రదించాలని తెలిపారు. ఇది విశాఖ జిల్లాకు మాత్రమే పరిమితమని పేర్కొన్నారు.

9న ఆటోల బంద్

వెంకోజీపాలెం, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాల కారణంగా ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ నెల 9న నిర్వహించనున్న ఆటోల బంద్ విజయవంతం చేయాలని ఆటో డ్రైవర్ల ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి పడాల గోవింద్ పిలుపునిచ్చారు. ఎంఎంటీసీ కాలనీ వుడా అపార్ట్‌మెంట్ వద్ద ఉన్న షిర్డీ సాయి ఆటోస్టాండ్ వద్ద శుక్రవారం జరిగిన ఆటో డ్రైవర్ల జనరల్ బాడీ సమావేశంలో గోవింద్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే పరిష్కరించాలని, డ్రైవర్లకు ఇబ్బందిగా ఉన్న మోటారు సవరణ చట్టంలో పొందుపరిచిన జీవో నెంబరు 21, 31 రద్దు చేయాలని, ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, తమ జీవనోపాధిని దెబ్బతీసే రాపిడ్, ఓలా, ఓబర్, ప్రైవేటు ఆన్‌లైన్ యాప్‌లను రద్దు చేసి డ్రైవర జీవన ప్రమాణాలకు మెరుగపరిచే ప్రభుత్వ యాప్‌లను అమలు చేయాలన్న తదితర డిమాండ్లతో ఆటోల బంద్ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు ఎన్.మధురెడ్డి, యూనియన్ నాయకులు అవనాపు శ్రీను, ముత్యాల నాయడు, హరి, రమణ, సత్య తదతరులు పాల్గొన్నారు.

విప్లవ వీరుడు అల్లూరికి ఘననివాళి



సీతమ్మధార కూడలిలో అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న క్షత్రియ సంక్షేమ సమితి, యువజన విభాగం ప్రతినిధులు



మహారాణిపేటలోని జిల్లా తెలుగుదేశం కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఆ పార్టీ నాయకులు



పేదలకు దుప్పట్లు అందజేస్తున్న స్వామి వివేకానంద స్వచ్ఛంద సంస్థ గౌరవాధ్యక్షుడు డాక్టరు సీఎంఎ. జహీర్ అహ్మద్

సీతమ్మధార, జులై 4 (ఆంధ్రజ్యోతి): విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు శుక్రవారం పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. సీతమ్మధార కూడలిలో అల్లూరి విగ్రహానికి క్షత్రియ సంక్షేమ సమితి, యువజన విభాగం పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్షత్రియ కల్యాణ మండపంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబూరావు, సమితి ప్రతినిధులు ఆచార్య జీఎస్ఎన్ రాజు, కేకే రాజు, కార్పొరేటర్ అనిల్‌కుమార్ రాజు, జీ.వి. రవిరాజు, ఆర్‌వీ గణపతి రాజు, ఎస్ఎస్ఎన్ రాజు, జి.పృథ్వి రాజు, జి.శ్రవణ్‌కుమార్, ఎం.కిషోర్‌వర్మ, డి.చేతన వర్మ పాల్గొన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ, జె.రామకృష్ణ, తదితరులు నివాళులర్పించారు. బాలయ్యశాస్త్రి లే అవుట్‌లోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన సీతారామరాజు జయంతి వేడుకల్లో ఆ పార్టీ నాయకులు సునీల్ అగర్వాల్, శ్యామల దీపిక, రాంబాబు, అరుణ్‌బాబు పాల్గొని అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్యాలయం ఆవరణలో అల్లూరి చిత్రపటానికి సంస్థ డైరెక్టర్లు డి.చంద్రం, టి.వి. సూర్యప్రకాష్, టి.వనజ, సీజీఎంలు వి.విజయలలిత, డి.సుమన్ కల్యాణి, బి.రామచంద్ర ప్రసాద్, అచ్చి రవికుమార్, ఎన్.హరిబాబు, బి.అశోక్‌కుమార్, బి.సురేఖరాణి, జనరల్ మేనేజర్లు, సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు.

మురళీనగర్: అల్లూరి జయంతి వేడుకల్ని బర్మాక్యాంప్ ఏఎస్ఆర్ నగర్ జీవీఎంసీ పాఠశాల వద్ద ఘనంగా నిర్వహించారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీరాములు, సభ్యులు అల్లూరి స్మారక విగ్రహానికి పూలమాలలు వేశారు. రు. దేశ స్వాతంత్ర్య పోరాట చరిత్రలో మరిచిపోలేని అల్లూరి సీతారామరాజు జ్ఞాపకాలు విశాఖ వాసులకు మరింత ప్రత్యేకమని గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీరాములు పేర్కొన్నారు. మాధవధార కళింగనగర్ ఈస్ట్ పార్కు సమీపంలోని స్మారక విగ్రహం వద్ద కార్పొరేటర్ ఆర్.వెంకటరమణ, పార్కు కమిటీ సభ్యులు నివాళులర్పించారు.

మహారాణిపేట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): టీడీపీ జిల్లా కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఉత్తర నియోజకవర్గ సమీక్షా సమావేశం జిల్లా టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేశారు. సమావేశానికి ముందుగా నాయకులు అల్లూరి జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా పార్టీ విజయనగరం జిల్లా గజపతినగరం మాజీ శాసన సభ్యుడు కొండపల్లి అప్పలనాయుడు,శాసన మండలి మాజీ సభ్యుడు దువ్వారపు రామారావు, నాయకులు మహ్మద్ నజీర్, పొలమరశెట్టి శ్రీనివాసరావు, కర్రోతు వెంకట నర్సింగరావు, బర్ల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. వార్డు కమిటీలకు కొత్త కార్యవర్గాల ఏర్పాటుపై నాయకులు చర్చించారు.

విశాఖపట్నం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని పార్లమెంటు ఆవరణలో ఏర్పాటుచేయాలని స్వామి వివేకానంద స్వచ్ఛంద సంస్థ గౌరవాధ్యక్షుడు డాక్టరు సీఎంఎ. జహీర్ అహ్మద్ కోరారు. 2002లో అనుమతి వచ్చినా ఇంతవరకు అది కార్యరూపం దాల్చకపోవడం బాధాకరమన్నారు. సంస్థ కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లు అందజేశారు. సంస్థ అధ్యక్షుడు అప్పారావు, సభ్యులు సీహెచ్.అప్పారావు, టి.కృష్ణ పాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి స్ఫూర్తితో స్టీల్‌ప్లాంట్‌ను రక్షించుకుంటాం

- ఆంధ్రప్రదేశ్ మేధావుల ఫోరం కన్వీనర్ చలసాని శ్రీనివాస్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మేధావుల ఫోరం కన్వీనర్ చలసాని శ్రీనివాస్

డాబాగార్డెన్స్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): అల్లూరు సీతారామరాజు స్ఫూర్తితో పోరాడి స్టీల్‌ప్లాంట్‌ను రక్షించుకుంటామని ఆంధ్రప్రదేశ్ మేధావుల ఫోరం కన్వీనర్ చలసాని శ్రీనివాస్ స్పష్టం చేశారు. శుక్రవారం విశాఖ ఉక్కు పోరాట కమిటీ ఆధ్వర్యంలో డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. స్టీల్‌ప్లాంట్ అమ్మకం నిర్ణయాన్ని రద్దు చేస్తూ పార్లమెంట్ సమావేశాల్లో కేంద్రం తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. సొంత గనులు కేటాయించేలా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఎంపీల సహకారంతో కేంద్రంపై ఒత్తిడి తెచ్చేలా కార్యాచరణ రూపొందిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బస్సుయాత్ర చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఉక్కు పరిరక్షణ ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు ఐక్యంగా పోరాడుదామని పిలుపునిచ్చారు. పోరాట కమిటీ ఛైర్మన్ సీహెచ్ నరసింగరావు మాట్లాడుతూ ఉక్కును ప్రైవేటీకరణ చేయవద్దని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని డిమాండ్ చేయాలన్నారు.మరో ఛైర్మన్ మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్రభుత్వ రంగంలోనే కొనసాగేలా కృషి చేయాలన్నారు. కన్వీనర్ కె.ఎస్.ఎన్.రావు, కో-కన్వీనర్ అయోధ్యరామ్ మాట్లాడుతూ ఉద్యోగులపై నిర్బంధం, కాంట్రాక్టు కార్మికుల తొలగింపు ఆపాలన్నారు. కార్మిక సంఘాల నాయకులు ఎం.జగ్గునాయుడు, ఎం.మన్మథరావు, ఎన్.కనకారావు, కె.సత్యనారాయణ తదితరులు ప్రసంగించారు. ఉక్కు పరిశ్రమను సెయిల్‌లో విలీనం చేయడం, కాంట్రాక్టు కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవడం తదితర ఐదు డిమాండ్లపై తీర్మానించారు.

పర్యాటక రంగంతో ఉపాధి : మంత్రి దుర్గేశ్



ఏపీ పీసీసీఈటీలో ర్యాంకులు పొందిన విద్యార్థుల అభినందన కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, సన్ స్కూల్ సీఎండీ శ్రీకాంత్ జాస్తి తదితరులు

డాబాగార్డెన్స్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): పర్యాటక రంగంలో విస్తృతమైన ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే ఉజ్వలమైన భవిష్యత్ దక్కుతుందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సన్ ఇంటర్నేషనల్ సిటీ క్యాంపస్ విద్యార్థులతో ఆయన 'పర్యాటక రంగ అభివృద్ధి.. ఉపాధి అవకాశాలు' అనే అంశంపై ముఖాముఖి నిర్వహించారు. ప్రధానమంత్రి మోదీ సైతం విశాఖను ఇష్టమైన నగరంగా చెప్పారని, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లు విశాఖ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారన్నారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏపీలో 'ది బెస్ట్'గా రెండు దశాబ్దాలుగా సన్ తన ఒరవడిని కొనసాగిస్తుందన్నారు. సన్ సీఎండీ శ్రీకాంత్ జాస్తి మాట్లాడుతూ టూరిజం రంగంలో స్థిరపడాలనే సంకల్పం ఉన్నవారికి ప్రోత్సహిస్తామన్నారు. సన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆశాజాస్తి మాట్లాడారు. ఏపీపీజీసీఈటీ 2025లో రాష్ట్రంలోనే ప్రథమ ర్యాంకులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను మంత్రి, ఎమ్మెల్యే అభినందించారు.

పరశురామరాజు ఇంటికి మాధవ్



కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న మాధవ్

సీతమ్మధార, జులై 4 (ఆంధ్రజ్యోతి): సీతమ్మధార బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పరుశురామరాజు ఇంటికి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ శుక్రవారం విచ్చేశారు. అక్కడ అల్పాహారం తీసుకొని కుటుంబ సభ్యులను పలకరించారు. పలు అంశాలపై ఇద్దరూ మాట్లాడుకున్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

సీతమ్మధార, జులై 4 (ఆంధ్రజ్యోతి): రేసపువానిపాలెంలో శాంతి స్వరూపిణి దుర్గా అమ్మవారి ఆలయ 23వ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి పంచామృతాభిషేకం, అష్టోత్తర కుంకుమ పూజలు, దుర్గాదేవి శాంతి హోమం, సహస్రనామాలతో సామూహిక కుంకుమార్చనలు జరిపారు. సాయంత్రం తిరువీధుల్లో మేళతాళాలతో వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు బి.గురునాథ్‌రెడ్డి, కార్యదర్శి ఎం.భాస్కర్‌రావు సేవలందించారు.

కంచరపాలెం సీఐగా రవికుమార్



కంచరపాలెం, జులై 4 (ఆంధ్రజ్యోతి): కంచరపాలెం శాంతిభద్రతల విభాగం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా రవికుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. సీసీఎస్‌లో ఇంతవరకు పనిచేసిన ఆయన బదిలీపై కంచరపాలెం వచ్చారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. స్టేషన్ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు. 2009 బ్యాచ్‌కు చెందిన రవికుమార్ గతంలో ఉమ్మడి విజయనగరం జిల్లాలో పనిచేశారు.

అవినీతికి పాల్పడిన కానిస్టేబుళ్లు, హోంగార్డు సస్పెన్షన్

మహారాణిపేట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో అవినీతికి పాల్పడిన కంచరపాలెం పోలీసు స్టేషన్‌లోని ఇద్దరు కానిస్టేబుళ్లు, ఒక హోంగార్డును సస్పెండ్ చేస్తున్నట్లు నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి శుక్రవారం వెల్లడించారు. ఈ ఏడాది మే 13, 14 తేదీల్లో రాత్రి విధులు నిర్వహించిన కానిస్టేబుళ్లు వి.సన్నిబాబు, ఎస్ రామకృష్ణ, హోంగార్డు కేఎస్ఎస్ గురునాయుడులు లారీ డ్రైవర్‌ను బలవంతంగా ఆపి నగదు వసూలు చేసిన విషయం ప్రత్యేక నిఘా ద్వారా కమిషనర్ దృష్టికి వెళ్లింది. ప్రాథమిక విచారణలో అభియోగం నిజమని తేలడంతో చర్య తీసుకున్నారు.

మత్తు పదార్థాలపై అవగాహన ర్యాలీ

జ్ఞానాపురం, జులై 4 (ఆంధ్రజ్యోతి): మత్తు పదార్థాల సేవనం అనర్థదాయకమని హెచ్చరిస్తూ జ్ఞానాపురం సెయింట్ జోసెఫ్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు, ఈగల్ క్లబ్ బృందం శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కళాశాల నుంచి కాన్వెంటు కూడలి వరకు చేపట్టిన ర్యాలీలో మత్తు పదార్థాల సేవనంతో కలిగే దుష్ఫలితాలను నినాదాల ద్వారా తెలియజేశారు. అనంతరం విద్యార్థినులు మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.సిస్టర్ షైజీ, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ హేమ, ఈగల్ క్లబ్ ఇన్‌చార్జ్ డా.ఇ.హరిణి, డా.సుధాప్రియ, డా.ఎల్.ప్రవీణ్ కుమార్, కె.మాణిక్యకుమారి పాల్గొన్నారు.

ఘనంగా రోశయ్య జయంతి వేడుకలు

మహారాణిపేట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలను కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. 30వ వార్డు హైస్కూల్ సెంటరులో సీనియర్ నాయకుడు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కస్తూరి వెంకటరావు నాయకత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో రోశయ్య చిత్రపటం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ సుదీర్ఘకాలం రాష్ట్ర మంత్రిగా, ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా అభివృద్ధికి తోడ్పడి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తూ ప్రజల మనసులలో చిరస్థాయిగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో నాయకులు మాడుగుల సత్యనారాయణ, గుర్రం కనకరాజు, తుపాకుల ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దారు చేరికపై సందిగ్ధం

(5వ పేజీ తరువాయి)

సందిగ్ధం నెలకొంది. ఈ నేపథ్యంలో ఏం జరుగుతుందో చూడాలి. ఆమెనే కొనసాగిస్తారా, లేక మరొకరిని నియమిస్తారా అనే చర్చ రెవెన్యూ వర్గాల్లో సాగుతుంది. ఇదిలావుండగా సీనియర్ డీటీలకు త్వరలో అడ్‌హాక్ తహశీల్దార్లు పదోన్నతి కల్పించాలని జిల్లా యంత్రాంగం నిర్ణయించింది.

ఓపెన్ స్పేస్‌కు ఎసరు!

(5వ పేజీ తరువాయి)

అనుమతించింది. దీనికి సంబంధించి మార్చి నెలలో ఉత్తర్వులు వచ్చాయి. తీసుకున్న స్థలాన్ని 12 మీటర్ల వెడల్పున రహదారికి ఉపయోగించుకుంటామని మళ్ల రమణ పేర్కొన్నారు. ఈ రహదారిని దరఖాస్తుదారుడు భవిష్యత్తులో బ్లాక్ చేయకూడదని ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

కొండచరియలు విరిగిపడిన ప్రాంతంలో లైన్‌క్లియర్

- మలిగూడ-జిరాటి స్టేషన్ల మధ్య ట్రాక్ పునరుద్ధరణ
- రికార్డు సమయంలో శిథిలాల తొలగింపు

విశాఖపట్నం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): కె.కె. మార్గంలో సవాల్‌తో కూడిన రైల్వే ట్రాక్ పునరుద్ధరణ పనులను తూర్పుకోస్తారైల్వే అధికారులు రికార్డు సమయంలో పూర్తి చేశారు. ఎడతెరిపిలేని వర్షాల కారణంగా కేకే లైనులోని మలిగూడ-జిరాటి స్టేషన్ల మధ్య ట్రాక్‌పై కొండ చరియలు విరిగిపడి రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. బండ రాళ్లతోపాటు ట్రాక్‌లో దాదాపు 25 వేల క్యూబిక్ మీటర్ల బురద కూరుకుపోయింది. దీంతో వాల్తేరు రైల్వే డీఆర్ఎం లలిత్ బొహ్రా, రాయగడ డివిజన్ డీఆర్ఎం అమితాబ్ సింఘాల్, వివిధ విభాగాల అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణలో 16 ఎస్కలేటర్లు, భారీ ఆధునిక యంత్రాలతోపాటు సుమారు 300 మంది సిబ్బంది, కార్మికులు యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టి బండరాళ్లు, బురదను తొలగించారు. పనులు చేస్తున్నప్పుడు కూడా ఏకధాటిగా వర్షం కురుస్తున్నా ఎటువంటి ప్రమాదాలకు తావివ్వకుండా వేగంగా పూర్తి చేయడం విశేషం. శుక్రవారం సాయంత్రానికి ఓవర్ హెడ్ ఎక్విప్‌మెంట్, సిగ్నలింగ్ వ్యవస్థ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రభావిత ప్రాంతంలో పరిమిత వేగంతో రైళ్ల కార్యకలాపాలకు అనుమతి లభించింది. ఈ సందర్భంగా తూర్పుకోస్తారైల్వే జనరల్ మేనేజర్ పరమేశ్వర్ ఫంక్వాల్ మాట్లాడుతూ ప్రతికూల ప్రాంతం, అననుకూల వాతావరణం లో పునరుద్ధరణ పనులను వేగంగా పూర్తి చేయడంలో అధికారులు, సిబ్బంది సామర్థ్యంతోపాటు సమన్వయం, నిబద్ధత, అంకితభావం కనిపిస్తోందని పేర్కొన్నారు. పనులు పూర్తయిన వెంటనే పూర్తిస్థాయిలో రైళ్ల రాకపోకలను ప్రారంభిస్తామని సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు.

సికింద్రాబాద్ వందేభారత్‌కు నేటి నుంచి అదనపు కోచ్‌లు

విశాఖపట్నం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): విశాఖ-సికింద్రాబాద్ మధ్య రాకపోకలు సాగిస్తున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ సర్వీసులకు (20707/20708) శాశ్వత ప్రాతిపదికన నాలుగు ఏసీ ఛైర్‌కార్ కోచ్‌లను జత చేస్తున్నామని రైల్వే అధికారులు తెలిపారు. శాశ్వత ప్రాతిపదికన జత చేసి కోచ్‌లు ఈ నెల 5 (శనివారం) నుంచే అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.

రూర్కెలా రైలుకు శాశ్వత ప్రాతిపదికన అదనపు కోచ్

జగదల్‌పూర్-రూర్కెలా మధ్య రెండు వైపులా రాకపోకలు సాగిస్తున్న ఎక్స్‌ప్రెస్ రైళ్లకు శాశ్వత ప్రాతిపదికన అదనంగా ఒక స్లీపర్ క్లాసు కోచ్ జత చేస్తున్నామని సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. శుక్రవారం నుంచే ప్రయాణికులకు ఈ సౌకర్యం అందుబాటులోకి వచ్చినట్లు పేర్కొన్నారు.

పరిహారం ఇవ్వకుండా ఇళ్ల కూల్చివేతపై అభ్యంతరం



అంబేడ్కర్ కాలనీలో జేసీబీతో ఇళ్లను తొలగిస్తున్న దృశ్యం

మాధవధార, జూలై 4 (ఆంధ్రజ్యోతి): మాధవధార అంబేడ్కర్ కాలనీ-3లోని రోడ్డు పక్క నివాసితుల ఇళ్లను శుక్రవారం సాయంత్రం తొలగించేందుకు జోన్-5 టౌన్‌ప్లానింగ్ అధికారులు యత్నించారు. నష్టపరిహారం ఇవ్వకపోతే ఇళ్ల తొలగింపునకు ఒప్పుకోమని ఇక్కడి నివాసితులు స్పష్టంచేశారు. మూకుమ్మడిగా టౌన్ ప్లానింగ్ ఏసీపీ శాస్త్రి, సహాయ బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ సిబ్బంది, 10 మంది టౌన్ ప్లానింగ్ సెక్రటరీలను అడ్డుకున్నారు. జేసీబీకి అడ్డంగా నిల్చుని కూల్చివేత పనుల్ని అడ్డుకున్నారు. దీంతో ఒకింత ఆవేశంగా అక్కడి నివాసితులపై ఏసీపీ శాస్త్రి దురుసుగా ప్రవర్తించారు. జేసీబీ మెషీన్ ఆపరేటరుకు ఆదేశాలిస్తూ కేకలు వేశారు. 2023 అక్టోబరు నుంచి 60 అడుగుల రోడ్డు విస్తరణ పనులకు ఆటంకం కలిగిస్తున్నారని ఏసీపీ పేర్కొన్నారు. రోడ్డు విస్తరణలో నష్టపోతున్న 22 ఇళ్ల వారు తమకు భవనాల నష్టపరిహారం కూడా పూర్తిగా అందలేదని, టీడీఆర్ జారీ చేస్తామన్న అధికారులు బి-ఫామ్ పట్టాలు కనుక ఇవ్వడానికి అంగీకరించనందునే ముగ్గురు భవన యజమానులు కోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. అక్కడి నుంచి కాలనీ వాసులు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది గోపాలపట్నం అర్బన్ తహసీల్దారు కార్యాలయానికి వెళ్లారు. వీరి పట్టాలను తనిఖీ చేయాలని తహసీల్దార్‌ను ఏసీపీ కోరారు. నాలుగు దశాబ్దాల క్రితమే ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసిందని కాలనీవాసులు తహసీల్దార్ దృష్టికి తెచ్చారు. తహసీల్దారు పర్యవేక్షణలో విచారణ, నష్ట పరిహారం, టీడీఆర్‌లు అందిన తర్వాతే మిగిలిన రోడ్డు విస్తరణ పనులు చేసే లా అంగీకరించిన మేరకు ఇళ్లు కూల్చే పనులు పాక్షికంగా వాయిదా పడ్డాయి.

నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పనులు చేపట్టాలి: కలెక్టర్

మహారాణిపేట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టాలని వివిధ విభాగాల అధికారులను జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ఇటీవల డీఆర్‌సీ దిశా సమావేశాల్లో చర్చించిన అంశాలపై శుక్రవారం కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో సమావేశమయ్యారు. ప్రజా ప్రతినిధులు ప్రస్తావించిన అంశాలపై సమీక్షించుకోవాలని, సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రస్తావించిన అంశాలపై చర్యలు తీసుకోవాలని, నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకు శ్రమించాలని కోరారు. అభివృద్ధి ప్రాజెక్టులు, సంక్షేమ కార్యక్రమాలు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం చేపట్టాలని సూచించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకుని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా లక్ష్యాలు చేరుకోవాలన్నారు. సమావేశంలో డీఆర్‌వో భవానీ శంకర్, జెడ్పీ డిప్యూటీ సీఈవో రాజ్‌కుమార్, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

అప్పన్న సన్నిధిలో నేటి నుంచి ఉత్సవాలు

సింహాచలం, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామి సన్నిధిలో శనివారం నుంచి పలు ఉత్సవాలు జరగనున్నాయి. 6న శుద్ధపక్ష ఏకాదశి సందర్భంగా స్వామివారికి స్వర్ణ తులసీ దళార్చన, 7న ప్రథమాంధ్రా వచన సంకీర్తనాచార్యులు కాంతా కృష్ణమాచార్యులు సంకీర్తనల జయంతి, 9న మూల నక్షత్రం పురస్కరించుకుని నరసింహస్వామి మాస జయంతి, గిరి ప్రదక్షిణ ప్రారంభం, 10న గిరి పూర్ణిమ పురస్కరించుకుని స్వామివారికి తుది విడత చందనం సమర్పణ, ఢిల్లీ విజయోత్సవం నిర్వహించనున్నారు.

మధ్య తరగతికి ఫ్లాట్లు

(5వ పేజీ తరువాయి)

ప్రణవ్ గోపాల్, కమిషనర్ కె.విశ్వనాథన్‌లు శుక్రవారం తెలిపారు. ఇది కాకుండా మిథిలాపురి, మధురవాడ, మారికవలస, వేపగుంట తదితర ప్రాంతాల్లో సంస్థకు ఉన్న స్థలాల్లో మధ్య తరగతి కుటుంబాలకు అందుబాటులో 2 బీహెచ్‌కే, 2.5 బీహెచ్‌కే, 3 బీహెచ్‌కే బహుళ అంతస్థుల అపార్ట్‌మెంట్లు పీపీపీ విధానంలో నిర్మించనున్నామని వెల్లడించారు.

వైద్యుడిపై సీబీఐ

(5వ పేజీ తరువాయి)

డాక్టర్ కృష్ణకిశోర్‌తోపాటు సదరు ఆస్పత్రి డైరెక్టర్‌పై సీబీఐ అధికారులు చార్జిషీట్ దాఖలు చేశారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్‌కు చెందిన వైద్యులు తనిఖీలకు వచ్చిన సమయంలో డమ్మీ బోధకులను ఏర్పాటుచేసి ఆస్పత్రికి అనుమతులు రావడంలో వీరు కీలకంగా వ్యవహరించినట్టు సీబీఐ అధికారులు తేల్చినట్టు తెలిసింది. అయితే, డాక్టర్ కృష్ణకిశోర్ విశాఖలో ఎక్కువగా ఉండరని, విజయవాడకు చెందిన మరో వైద్యుడికి సహాయకుడిగా ఉంటూ ఈ వ్యవహారాన్ని సాగించినట్టు చెబుతున్నారు.

బహిర్గతమైన డొల్లతనం..

నేషనల్ మెడికల్ కౌన్సిల్ అనుమతులు తెచ్చుకునేందుకు అనేక మెడికల్ కాలేజీలు ఈ తరహా అడ్డగోలు వ్యవహారాలకు పాల్పడడం ఎప్పటి నుంచో జరుగుతోందని చెబుతున్నారు. అయితే, ఇప్పుడు వెలుగులోకి రావడంతో దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. నేషనల్ మెడికల్ కౌన్సిల్ మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని కూడా తాజా ఉదంతం నొక్కి చెప్పింది.

వేపగుంట-పినగాడి రహదారికి మోక్షం

(5వ పేజీ తరువాయి)

మాత్రం ముట్టుకోలేదు. ఆ మధ్య వీఎంఆర్‌డీఏ దానిని మాస్టర్ ప్లాన్‌లో భాగంగా అభివృద్ధి చేస్తామని ముందుకువచ్చింది. 150 అడుగుల వెడల్పుతో పనులు చేపట్టాలని ప్రతిపాదించింది. అయితే ఇది రోడ్లు భవనాల శాఖకు చెందిన మార్గం కావడంతో వారికే విడిచిపెట్టింది. ఆ శాఖలో నిధులు లేనందున పనులు ప్రారంభం కాలేదు. ఆ ప్రాంతానికి చెందిన రైతులు కూడా 150 అడుగులు విస్తరిస్తే తమ భూములు పోతాయని, విస్తరణ వద్దని అభ్యంతరం తెలిపారు. అయితే ప్రయాణికులకు కష్టాలు, ప్రమాదాల సంఖ్య రోజురోజుకూ పెరగడంతో ఈ రోడ్డు పనులు చేపట్టాలని ప్రజాప్రతినిధులు కోరడంతో వీఎంఆర్‌డీఏ బోర్డు సమావేశంలో శుక్రవారం చర్చించారు. ఈ మార్గంలో 4 కి.మీ. మార్గం తొలి దశలో 60 అడుగుల వెడల్పున అభివృద్ధి చేయాలని తీర్మానించారు. దీనికి అయ్యే మొత్తం రూ.14.8 కోట్లు ఇవ్వడానికి అంగీకరించారు. మిగిలిన మూడు కి.మీ. మార్గాన్ని జీవీఎంసీ నిధులతో పూర్తిచేయనున్నారు. వీలైనంత త్వరగా ఈ పనులు పూర్తి చేయాలని భావిస్తున్నారు.

'రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషిచేస్తా'

(5వ పేజీ తరువాయి)

చెప్పారు. అదేవిధంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సింహాచలం ఆలయ వైభవాన్ని, అవతార విశిష్టతలను ప్రపంచానికి తెలిపేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. వరాహ పుష్కరిణి, పూదోట, గోశాల వంటి వాటి అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ, భైరవస్వామి క్షేత్రానికి వెళ్లే మార్గాన్ని సంబంధిత అధికారులతో చర్చించి వినియోగంలోకి తీసుకువస్తామన్నారు. మాధవ్‌కు సింహాచల దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాథరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆయన గోత్రనామాలతో అంతరాలయంలో అర్చకులు పూజలు చేశారు. ఆ తరువాత కప్ప స్తంభ ఆలింగనం, గోదాదేవి దర్శనం చేసుకున్న మాధవ్‌కు పండితులు వేదాశీర్వచనాలీయగా, ఈఓ శాలువాతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని, ప్రసాదాలను అందజేశారు. మాధవ్ వెంట బీజేపీ నగర అధ్యక్షులు పరశురామరాజు, 98వ వార్డు పార్టీ అధ్యక్షుడు రచ్చా ఆనందవర్మ ఉన్నారు.

ఇళ్ల లబ్ధిదారులకు అదనపు సాయం

(5వ పేజీ తరువాయి)

వివరాలు ప్రభుత్వానికి పంపారు. వారికి దశల వారీగా ఇంతవరకూ రూ.2.87 కోట్లు నిధులు మంజూరుచేశారు. ఇంకా అర్హులైన లబ్ధిదారులను గుర్తించే పనిలో గృహ నిర్మాణ సంస్థ అధికారులు ఉన్నారు. కాగా ఇప్పటివరకూ 100 మంది ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయగా మరికొందరు పనులు కొనసాగిస్తున్నారని జిల్లా గృహ నిర్మాణ సంస్థ పీడీ సత్తిబాబు తెలిపారు. ఇటీవల ఆనందపురం మండలం శొంఠ్యాంలో అదనపు సాయంతో పూర్తిచేసిన ఇంటిని తనిఖీ చేశామన్నారు. అదే ఇంటికి పక్కన అసంపూర్తిగా ఉన్న ఇంటిని పరిశీలించి అదనపు సాయం కోసం ప్రతిపాదించామన్నారు.

లేఅవుట్‌లలో ఇళ్లకు కూడా...

నగరానికి ఆనుకుని వేసిన 65 లేఅవుట్‌లలో గల బీసీ, ఎస్సీ, ఎస్టీ కేటగిరీ వర్గాల వారికి అదనపు సాయం ఇవ్వనున్నారు. ప్రస్తుతం లక్ష ఇళ్లను కాంట్రాక్టర్లు నిర్మిస్తున్నారు. ప్రభుత్వం మంజూరుచేసిన రూ.1.8 లక్షలతో స్లాబ్ వరకూ నిర్మిస్తారు. వాటిలో రూ.35 వేలు డిపాజిట్ చేసిన డ్వాక్రా సభ్యుల ఇళ్లకు మాత్రమే లోపల, బయట ప్లాస్టింగ్ చేస్తారు. మొత్తం 65 లేఅవుట్‌లలో సుమారు 32 వేల మంది డ్వాక్రా సభ్యులు రూ.35 వేలు వంతున డిపాజిట్ చేశారు. అయితే ప్రభుత్వం ఇచ్చిన సొమ్ములు, డ్వాక్రా సభ్యులు చెల్లించిన సొమ్ములతో కాంట్రాక్టర్లు పనులు పూర్తిచేయాలి. ఆ తరువాత ఆయా లేఅవుట్‌ల నుంచి కాంట్రాక్టర్లు పూర్తిగా వైదొలగాలి. అప్పుడు అర్హులైన బీసీ, ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులను గుర్తించి అదనపు సాయం అందిస్తామని హౌసింగ్ పీడీ సత్తిబాబు తెలిపారు.

సీబీఎస్ఈ వైపు మొగ్గు

(5వ పేజీ తరువాయి)

గుర్తించింది. అలాగే గత ఏడాది ఐదో తరగతిలో 7,777 మంది ఉండగా వారిలో 7,169 మంది ప్రభుత్వ పాఠశాలల్లో ఆరో తరగతిలో చేరారు. మిగిలిన తరగతుల్లో మాత్రం స్వల్పంగా పెరుగుదల కనిపించింది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు (స్టేట్ సిలబస్) కలిపి గత విద్యా సంవత్సరంలో 3,44,209 మంది విద్యార్థులు ఉండగా, ప్రస్తుత విద్యా సంవత్సరంలో బుధవారం వరకు 3,24,180 మంది ఉన్నారు. అంటే 16,587 మంది తగ్గారన్నమాట. గత ఏడాది ఒకటో తరగతిలో 33,531 మంది ఉండగా, ఇప్పుడు 26,813 మంది చేరారు. ఒకటో తరగతిలోనే 6,718 మంది తగ్గారు. ఐదో తరగతిలో 34,068 మంది ఉండగా వారంతా ఆరో తరగతిలో చేరాలి. కానీ ప్రస్తుత విద్యా సంవత్సరంలో 31,892 మంది చేరగా 2,194 మంది సీబీఎస్ఈ సిలబస్‌లో చేరి ఉంటారని ఉపాధ్యాయులు చెబుతున్నారు. మిగిలిన తరగతులకు సంబంధించి గత ఏడాదితో పోల్చితే తగ్గుదలే కనిపించింది.

ఒకటో తరగతిలో ప్రవేశాల తగ్గడానికి జనన రేటు తగ్గడం ఒక కారణం కాగా, సీబీఎస్ఈ సిలబస్‌లో చదివించాలని చాలామంది తల్లిదండ్రులు భావించడం మరో కారణమని ఉపాధ్యాయులు విశ్లేషిస్తున్నారు. స్టేట్ సిలబస్‌తో పోల్చితే సీబీఎస్ఈ సిలబస్ వైపునకు మొగ్గుచూపడానికి అనేక కారణాలు ఉన్నాయంటున్నారు. స్టేట్ సిలబస్ ప్రశ్నలు, జవాబులతో సాగుతుందని, గైడ్లు, మెటీరియల్ నోట్స్ చదువుకుంటే పరీక్షలలో 90 శాతానికి మించి మార్కులు వస్తున్నాయని, అయితే జాతీయ స్థాయిలో పరీక్షల్లో చతికిలపడుతున్నారని ఆనందరావు అనే గణితం టీచర్ వ్యాఖ్యానించారు. సీబీఎస్ఈ సిలబస్‌లో చేర్పిస్తే ఉదయం వెళ్లిన విద్యార్థి రాత్రి వరకు స్కూలులో ఉండే అవసరం లేదని, మధ్యాహ్నం మూడు గంటలకు ఇంటికి చేరతాడని, సాయంత్రం ఆటలు, ఇతర యాక్టివిటీస్ దిశగా వెళ్లేందుకు సమయం ఉంటుందని పేర్కొన్నారు. సీబీఎస్ఈ సిలబస్‌లో పూర్తిగా పాఠ్యపుస్తకం చదవాల్సి ఉంటుందని, దాంతో పోటీ పరీక్షలలో సునాయాసంగా విజయం సాధించేందుకు అవకాశం ఉంటుందని నారాయణ మెడికల్ అకాడమీ డీన్ హనుమంతరావు అన్నారు. జిల్లాలో సీబీఎస్ఈ పాఠశాలల్లో చేరే పిల్లల సంఖ్య పెరిగిందన్నారు. ఈ ఏడాది నీట్, ఐఐటీ అడ్వాన్స్‌డ్‌లో మన పిల్లలకు జాతీయ స్థాయి ర్యాంకులు తగ్గాయని పేర్కొన్నారు. పిల్లలు మానసికంగా అభివృద్ధి చెందేందుకు చదువుతోపాటు ఆటలు, ఇతరత్రా కోర్సులు నేర్చుకోవడం ముఖ్యమని, అందుకు సీబీఎస్ఈ స్కూళ్లలో సమయం దొరుకుతుందని కేంద్రీయ విద్యాలయం టీచర్ లలితకుమారి వివరించారు. భవిష్యత్తులో రాష్ట్ర సిలబస్ నుంచి సీబీఎస్ఈ సిలబస్‌లో మారే పిల్లల సంఖ్య పెరుగుతుందని అన్నారు.

వారాహి మాతకు పూజలు

కూర్మన్నపాలెం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 70 వార్డు ఎల్‌వీ నగర్‌లో కనకదుర్గమ్మ ఆలయంలో శుక్రవారం శ్రీ వారాహి మాత నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు లలిత సహస్రనామ పారాయణం, అమ్మవారి భక్తి గీతాలు ఆలపించారు.

వంగవీటికి ఘన నివాళి

గాజువాక, జూలై 4 (ఆంధ్రజ్యోతి): కాపు సామాజిక వర్గంలో పుట్టి అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి వంగవీటి రంగా అని ఆయన కుటుంబ సభ్యుడు వంగవీటి మేఘనాథ్ అన్నారు. శుక్రవారం వంగవీటి రంగ జయంతి సందర్భంగా 72వ వార్డులో ఆయన విగ్రహానికి మేఘనాథ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ రంగ ఆశయ సాధనకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్ర మంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు

అగనంపూడిలో..

అగనంపూడి : వంగవీటి మోహన్‌రంగ జయంతి మహాత్మ గాంధీ స్వచ్ఛంద సంస్థ సత్రం జంక్షన్‌లో ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా వంగవీటి చిత్రపటానికి జగన్నాథస్వామి ఆలయ ట్రస్ట్ చైర్మన్ కరణం పైడిరాజు దండలు వేసి నివాళులు అర్పించారు. 85వ వార్డు అండమాన్ కొండయ్యవలసలో ఏర్పాటు చేసిన వేడుకల్లో జనసేన నేత సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురంలో...

మల్కాపురం : గాజువాక ఆర్టీసీ డిపో ఆంజనేయస్వామి గుడి వద్ద కాపు నేత వంగవీటి మోహన్ రంగా జయంతి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పీజీవీఆర్ నాయుడు రంగా విగ్రహానికి పూలమాల వేసి, నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంగవీటి బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారన్నారు. ఆయన కాపుల కోసమే కాకుండా పేదవాడు కోసం పోరాడిన మహా నాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం టీడీపీ ముఖ్య నాయకుడు విశ్వనాథుల దినకర్, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ రామ్మోహన్‌నాయుడు, 63వ వార్డు కార్పొరేటర్ గల్లా పోలిపిల్లి (చిన్న),టీడీపీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పాండ్రంగి జయరాజు, పొట్టి మూర్తి, జనసేనా నాయకులు పుర్రె సురేష్, టీడీపీ 62వ వార్డు అధ్యక్షుడు మజ్జి మాలి నాయుడు, 59వ వార్డు నాయకుడు మిలిరెడ్డి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

పీటీడీ కార్మికుల ధర్నా

కూర్మన్నపాలెం,జూలై 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం స్టీల్‌సిటీ ఆర్టీసీ డిపోలో ఏపీపీటీడీ ఈయూ కార్మికులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా పీటీ డీ ఉద్యోగుల యూనియన్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర కమి టీ పిలుపు మేరకు ఈ ధర్నా నిర్వహించామని చెప్పారు. 12వ పీఆర్‌సీ కమిషన్ ఏర్పాటు చేసి మధ్యంతర భృతి ప్రకటించాలని, 11వ పీఆర్‌సీకీ సంబంధించి రెండేళ్ల బకాయిలు విడుదల చేయాలని, పెండింగ్ డీఏ బకాయిలు ఇవ్వాలని, ఉద్యోగులకు ప దోన్న తులు కల్పించాలని డిమాండ్ చేశారు. డబుల్ డ్యూటీలకు వేతనాలు పెంచాలని, సీసీఎస్ కార్యాలయాన్ని ఎండీ కార్యా లయంలోనే కొనసాగించాలన్నారు. ఈ కార్మిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

● **కన్నప్ప** : జగదాంబ, కిన్నెర, శ్రీకన్య, లీలామహల్, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), నటరాజ్ (పెందుర్తి). లిఖిత (శ్రీహరిపురం), అరుణ (పెదగంట్యాడ),

● **కుబేర** : మెలోడి, సంగం, శ్రీరామా, కామేశ్వరి, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), సుకన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)

● **ఎఫ్.1** : రమాదేవి, జగదాంబ,

● **మార్గన్ :** శారద, శరత్, లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక), రమాదేవి,

● **8 వసంతాలు** : శ్రీ వెంకటేశ్వర, కన్య హెవెన్ (గాజువాక).

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 23, టమాటా 34, వంకాయలు (తెలుపు) 42, వంకాయలు (నలుపు) 40, బెండకాయలు 36, పచ్చిమిర్చి 64, కాకరకాయలు 34, బీరకాయలు 38, ఆనపకాయ 18, కాలీఫ్లవర్ 40, క్యాబేజి 20, క్యారెట్ 42, దొండకాయలు 42, బంగాళ దుంపలు 20, అరటికాయ (పె)10, మునక్కాడలు (కిలో) 80, అల్లం (పాతది)50, బరబాటి 38, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 50,బద్ధచిక్కుడు 50, దోస కాయలు 16, వె ల్లుల్లి (పెద్దవి) 90, కొబ్బరికాయ (పెద్దది) 28, బీన్స్ (పెన్సిల్) 100, కీరదోస 32, కాప్సికమ్ 70, పొట్లకాయ (పెద్దది) 40, చేమదుంపలు 34, చిలగడదుంపలు 36, కంద 64, దేముడు చిక్కుడు 78, గోరు చిక్కుడు 42, కూర పెండలం 30, బ్రకోలి 45, నూల్‌కోల్ 34, పనసపొట్టు 160, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 4 , చుక్కకూర (కట్ట) 4, పాలకూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 20, బూడిద గుమ్మడికాయ 20, కర్రపెండలం 24, మామిడి అల్లం 56, బొప్పాయి 30, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	560
విజయనగరం	564
శ్రీకాకుళం	564

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	75
లైవ్ ధర	95
విత్ స్కిన్	160
స్కిన్‌లెస్	170



కరాస ప్రాంతంలో మాట్లాడుతున్న పశ్చిమ ఎమ్మెల్యే పి. గణబాబు



తొలి అడుగు కార్యక్రమంలో పెందుర్తి టీడీపీ ఇన్‌చార్జి గండి బాబ్జీ, తదితరులు

అభివృద్ధి, సంక్షేమమే కూటమి లక్ష్యం

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, పెందుర్తి టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గండి బాబ్జీ

ఎన్‌ఏడీ జంక్షన్, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో గత ఐదేళ్లలో జరిగిన విధ్వంస పాలన నుంచి అభివృద్ధి పథంలోకి కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు పేర్కొన్నారు. 52వ వార్డులోని న్యూ కరాస నుంచి పాత కరాస రామాలయం వరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాదిగా ఈ ప్రాంతంలో జరిగిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాలు అందని వారికి అక్కడిక్కడే దరఖాస్తులు తీసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పశ్చిమ పరిశీలకుడు రంగనాకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు

పెందుర్తి : కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు తీస్తోందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గండి బాబ్జీ అన్నారు. మాజీ జెడ్పీటీసీ సభ్యుడు నారాయణరావు ఆధ్వర్యంలో రాంపురంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గండి బాబ్జీ, పార్టీ పరిశీలకుడు కోరాడ రాజబాబు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. వైసీపీ పాలనకు, కూటమి పాలనకు వ్యత్యాసాన్ని తెలిపారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న సూర్యనారాయణ

పేదల సంక్షేమమే ధ్యేయంగా...

కూర్మన్నపాలెం : పేదల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా కూటమి పాలన సాగిస్తోందని 86 వార్డు టీడీపీ అధ్యక్షుడు నల్లూరు సూర్య నారాయణ అన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని వార్డులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఏడాదిలో కూటమి అమలు చేసిన సంక్షేమ పథకాలను, అభివృద్ధిని ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ రథసారథి చంద్రబాబు

రాష్ట్ర సంక్షేమ రథసారథి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని 71వ వార్డు కార్పొరేటర్ రాజాన రామారావు, టీడీపీ రాష్ట్ర పరిశీలకులు పప్పు రాజారావు అన్నారు. వార్డులోని శ్రీరామ్‌నగర్‌లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే అన్ని సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కూటమికి మాత్రమే దక్కుతుందన్నారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటికి సంక్షేమం

గాజువాక : ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని 65వ వార్డు టీడీపీ అధ్యక్షుడు రట్టి వాసు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా వార్డులోని ప్రభుత్వ సంక్షేమ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకుల పాల్గొన్నారు.

ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన

అక్కిరెడ్డిపాలెం : రాష్ట్ర ప్రజల ఆశయాలకు అనుగుణంగా సుపరిపాలన అందించే సత్తా కూటమి ప్రభుత్వానికి మాత్రమే ఉన్నదని 69 వార్డు నాయకుడు కరణం ముత్యాలనాయుడు అన్నారు. టీడీపీ కమిటీ ఆధ్వర్యంలో హరిజన జగ్గయ్యపాలెం కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి వెళ్లి వివరించి, కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యకమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం

పెదగంట్యాడ : రాష్ట్రంలో అభివృద్ధికి, సంక్షేమానికి ప్రభుత్వం సమాన ప్రాధాన్యతను ఇస్తోందని 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ఆమె సీతానగరంలో ప్రచారం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. కూటమి అధికారంలోకి వచ్చిన ఏడాదిలో పలు సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం

పెదగంట్యాడ, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జీవీఎంసీ శానిటరీ సూపర్‌వైజర్ కోటేశ్వరరావు సూచించారు. డ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం యాతపాలెం సచివాలయం ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా వంటి వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వారానికి ఒక రోజు డ్రై డే పాటించడం వల్ల నిల్వ నీటిలో ఉండే క్రిమి కీటకాలు నాశనమవుతాయని చెప్పారు. ఇళ్లలోని వ్యర్థాలను ఎప్పటికప్పుడు ప్రజారోగ్య సిబ్బందికి అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలోని స్థానిక నాయకులు పాల్గొన్నారు.

గిరి ప్రదక్షిణ ఏర్పాట్లలో నిర్లక్ష్యం వద్దు : ఈఓ

సింహాచలం, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : గిరి ప్రదక్షిణ ఉత్సవ ఏర్పాట్లలో ఎటువంటి అలక్ష్యం తగదని దేవస్థానం ఈఓ వేంద్ర త్రినాథరావు ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. శుక్ర వారం ఆయన అధికారులతో కలిసి ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింహగిరిపై, దిగువన భక్తుల తాకిడికి అనుగుణంగా క్యూలైన్లు ఏర్పాటు చేయాలన్నారు. పోలీసు శాఖతో సమన్వయం చేసుకుంటూ సిసి కెమెరాలు, క్యూలు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే భక్తులకు స్వామివారి దర్శనాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దర్శనానంతరం ఉచిత అన్నప్రసాద వితరణ, తాగునీటి సరఫరాతో పాటు పరిసరాల్లో పారిశుధ్య నిర్వహణపై దృష్టిసారించాలని చెప్పారు. అందుకు తగ్గట్టుగా సిబ్బందికి విధుల కేటాయింపు జరగాలన్నారు.

ములగాడ తహసీల్దార్‌గా రమేశ్

మల్కాపురం, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : ములగాడ తహసీల్దార్‌గా రమేశ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. విశాఖ అర్బన్ నుంచి ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారు.

యూనిఫారాలు పంపిణీ

గోపాలపట్నం, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : స్థానిక జెడ్పీ హైస్కూల్ టెన్ ప్లస్ విద్యార్థులకు గోపాలపట్నం సీఎంఆర్ షాపింగ్ మాల్ సౌజన్యంతో శుక్రవారం యూనిఫారాలు పంపిణీ చేశారు. పాఠశాలలో టెన్ ప్లస్ చదువుతున్న 30 మంది విద్యార్థులకు ఆ సంస్థ ప్రతినిధులు వీటిని అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం స్వర్ణలత, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి

గోపాలపట్నం, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గోపాలపట్నం జేడీ ఫౌండేషన్ సభ్యులు అన్నారు. శుక్రవారం ఆ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నరవలోని కొండవాలు ప్రాంతంలో విత్తన బంతులు వేశారు. ఈ కార్యక్రమంలో బెహరా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, జేడీ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థుల భద్రత ముఖ్యం

పెందుర్తి, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థి భద్రత అందరి బాధ్యత అని సీఐ సతీశ్‌కుమార్ అన్నారు.చినముషిడివాడ జెడ్పీ ఉన్నత పాఠశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు - మానసిక రుగ్మత అన్న అంశంపై శుక్రవారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భద్రత, భవితపై తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. వారిని రేపటి పౌరులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత సమాజంపై ఉందన్నారు.

ఆదర్శప్రాయుడు అల్లూరి సీతారామరాజు

» ఎమ్మెల్యే గణబాబు
» ఘనంగా సీతారామరాజు జయంతి

ఎన్‌ఏడీ జంక్షన్, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 90వ వార్డు ఏపీఎస్‌ఈబీ కాలనీ పార్కులో అల్లూరి సీతారామరాజు 128వ జయంతి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు పార్కులోని అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ వారికి తెలుగు వాడి పౌరుషం,తెగువ ఎలా ఉంటుందో చూపించిన గొప్ప విప్లవకారుడు సీతారామరాజు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్టాండింగ్ కమిటీ మెంబరు, వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ, టీడీపీ వార్డు అధ్యక్షుడు శరగడం అరుణ్‌కుమార్, మాణిక్యం, పైడిరాజు, పట్నాయక్, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

భారతరత్న ఇవ్వాలి

కూర్మన్నపాలెం : బ్రిటీష్ వారిని గడగడలాడించిన స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్ అన్నారు. 87వ వార్డు రాజులపాలెంలో నిర్వహించిన అల్లూరి జయంతి వేడుకలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వార్డు అధ్యక్షుడు విజయరామరాజు, బెల్లంకొండ రాజన్‌రాజు, సుబ్బరాజు, శ్రీనివాసవర్మ, అవిరెడ్డి సూర్యనారాయణ, రామరాజు పాల్గొన్నారు.71వ వార్డు శ్రీనగర్‌లోనూ అల్లూరి జయంతి నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర పరిశీలకుడు పప్పు రాజారావు అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువతరానికి స్ఫూర్తిగా నిలిచిన అల్లూరికి ప్రభుత్వం భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయుడు, ప్రతాపరావు శ్రీనివాసరావు,సతీష్, రాజారావు,రామారావు, జగ్గారావు పాల్గొన్నారు. వడ్లపూడిలోనూ అల్లూరి జయంతి జరిగింది. బీజేపీ నాయకులు దేనంకొండ కృష్ణంరాజు, తదితరులు అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గాజువాక క్షత్రియ సేవా సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. కణితిలో జరిగిన వేడుకలో నాయకులు ప్రగడ వేణుబాబు,ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, ఇల్లపు రాము, బొండా గోవిందరాజులు పాల్గొన్నారు.



ఏపీఎస్‌ఈబీ కాలనీ పార్కులో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గణబాబు, కూటమి నాయకులు

ఉక్కుటౌన్‌షిప్ /గాజువాక : గాజువాకలోని టీడీపీ కార్యాలయంలో అల్లూరి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ గాజువాక సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్‌లో జరిగిన కార్యక్రమంలో క్షత్రియ సంఘం, ఉక్కు కార్మిక నాయకులు కలిసి అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సాయిరాంరాజు, బలిరెడ్డి సత్యనారాయణ రామకృష్ణ, సుబ్రమణ్యంరాజు, సీతరామరాజు పాల్గొన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రవీంద్ర ఇండియన్ పబ్లిక్ స్కూల్ లో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎస్‌వీకె పరశురాం, నాయకులు పాల్గొన్నారు.

పెదగంట్యాడ : పెదగంట్యాడ టీడీపీ కార్యాలయంలో అల్లూరి జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు పులి వెంకట రమణారెడ్డి, స్టీల్‌ప్లాంట్ ట్రేడుయూనియన్ నాయకులు దొమ్మేటి అప్పారావు, దూడ శంకరరెడ్డి, చుక్కా శ్రీరామరెడ్డి, నీలాపు అప్పలస్వామి, కేతా బాబూరావు పాల్గొన్నారు. అలాగే 65వ వార్డులోని టీడీపీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో కార్పొరేటర్ బొడ్డు నరసింహపాత్రుడు, నాయకులు శివంగి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకుంటాం : ఎమ్మెల్యే పంచకర్ల

వేపగుంట, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : వేపగుంటలోని 143 ఎకరాల ఉడా భూముల సమస్యను పరిష్కరించాలని రైతులు, నాయకులు పెందుర్తి ఎమ్మెల్యే రమేశ్‌బాబును కోరారు. శుక్రవారం వారు ఎమ్మెల్యే ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పంచకర్ల మాట్లాడుతూ వివాదంపై ఉడా అధికారులతో త్వరలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. రైతుల సమస్యలను నేరుగా వారికి తెలియపరిచి అక్కడే పరిష్కారమయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీనివాసరావు, దేముడు, అప్పారావు, సాలాపు రమణ, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే రమేశ్‌బాబుతో మాట్లాడుతున్న రైతులు, స్థానిక నాయకులు

పిల్లల్ని ప్రభుత్వ బడుల్లో చేర్చండి

బైక్‌కు లౌడ్ స్పీకర్ ఏర్పాటు చేసుకుని ఉపాధ్యాయుడి వినూత్న ప్రచారం

గోపాలపట్నం, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 91వ వార్డు లక్ష్మీనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు మెట్ట మోహనరావు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరుతూ వినూత్నంగా ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుతం పాఠశాలల్లో అడ్మిషన్లు జరుతుండడంతో విద్యా శాఖ ఎన్‌రోల్మెంట్ డ్రైవ్‌లు నిర్వహిస్తుంది. ఈమేరకు మోహనరావు ఖాళీ సమయంలో బైక్‌పై లౌడ్ స్పీకర్ ఏర్పాటు చేసుకుని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలంటూ ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరిస్తున్నారు.





కృష్ణావతారంలో దర్శనమిచ్చిన జగన్నాథస్వామి

కృష్ణావతారంలో జగన్నాథుడు

అగనంపూడి, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : జగన్నాథుని రథయాత్ర ఉత్సవాల్లో భాగంగా ఇంద్రజ్యుమ్న మందిరంలో కొలువుదీరిన జగన్నాథస్వామి భక్తులకు శుక్రవారం కృష్ణావతారంలో దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. పరిసర గ్రామాలన నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. బొర్రమాంబ పారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలు లలితా, విష్ణు సహస్రనామ పారాయణ చేపట్టారు. అలాగే ఉమామహేశ్వరి భజన మండలి భజనలు చేశారు.

పెందుర్తి రూరల్ : జీవీఎంసీ 95వ వార్డు లక్ష్మీపురం దరి చింతల అగ్రహారం, గవరపాలెం కాలనీలోని శ్రీకృష్ణ గీతా మందిరంలో జగన్నాథస్వామి రథోత్సవాల్లో భాగంగా స్వామివారు కృష్ణావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్వామివారికి అష్టోత్తర శతనామావళితో షోడపచార పూజలు నిర్వహించారు. సాయంత్రం మహిళలు కోలాటాలు ప్రదర్శించారు.

విశాఖ విమల విద్యాలయాన్ని తెరవాలని నిరసన

ఉక్కుటౌన్‌షిప్, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్‌లోని విశాఖ విమల విద్యాలయాన్ని (వీవీవీ) తెరవాలని డిమాండ్ చేస్తూ తెలుగు తల్లి విగ్రహం వద్ద ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉక్కు యాజమాన్యం స్కూల్ తెరిచే విషయంలో నిర్లక్ష్యం వహిస్తోందని, దీంతో ఈ ఏడాది విద్యా ర్థులు చదువు ఆగిపోయే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాల లన్నీ జూన్ 12న ప్రారంభం అయినప్పటికీ ఈ పాఠశాల ఇప్పటివరకు తెరు చుకోలేదన్నారు. పాఠశాలను తెరవాలని డిమాండ్ చేస్తూ శనివారం ప్లాంట్ పరిపాలన భవనం ముందు ఆందోళన చేపడతామని తల్లిదండ్రులు తెలిపారు.

కార్యాలయం ఫోన్ నంబరు మార్పు

ఎంవీపీ కాలనీ, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : 'తల్లికి వందనం' పథకానికి సంబంధించి కొద్ది రోజుల క్రితం పత్రికల్లో వచ్చిన ప్రకటన నేపథ్యంలో అందులో ఉన్న మొబైల్ నెంబరుకు ఇకపై సంప్రదించవద్దని సాంఘిక సంక్షేమ శాఖ డెప్యూటీ డైరెక్టర్ కె. రామారావు ఒక ప్రకటనలో కోరారు. సదరు నెంబరు గల ఉద్యోగి కొద్ది రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందారని, ఇకపై ఎలాంటి సంప్రదింపులకైనా కార్యాలయం ఫోన్ నెంబరు 0891-2551001లో మాత్రమే సంప్రదించాలని కోరారు. ఇది విశాఖ జిల్లాకు మాత్రమే పరిమితమన్నారు.

2 వేల 750 కిలోల రేషన్ బియ్యం పట్టివేత

ఆరిలోవ, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : ఆదర్శనగర్‌లో గల ప్రభుత్వ ఆస్పత్రి సమీపంలో సుమారు 2,750 కిలోల పీడీఎస్ బియ్యాన్ని శుక్రవారం వేకువ జామున పట్టుకున్నట్టు ఆరిలోవ సీఐ మల్లేశ్వరరావు తెలిపారు. ఆదర్శనగర్ నుంచి మద్ది గ్రామానికి వ్యానులో పీడీఎస్ బియ్యం తరలిస్తున్నట్టు సమాచారం అందడంతో దాడి చేసి పట్టుకున్నట్టు సీఐ చెప్పారు. భోగాపురానికి సమీపంలో గల యాతపేటకు చెందిన చెల్లిబోయిన శ్రీనివాస్ ఈబియ్యాన్ని కార్డుదారుల నుంచి కొనుగోలు చేసి తరలిస్తున్నట్టు తెలిపారు. వ్యానుతో పాటు డ్రైవర్ సోమేశ్వరావును కూడా అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్టు సీఐ వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని పౌర సరఫరాల అధికారులకు అప్పగించినట్టు తెలిపారు. వ్యానును సీజ్ చేసినట్టు చెప్పారు. కేసును ఎస్ఐ కృష్ణ దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు.

ప్రజా దర్బార్‌తో సమస్యల పరిష్కారం : గండి బాబ్జీ



వినతులు స్వీకరిస్తున్న మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ

పెందుర్తి, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : పెందుర్తిలోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా దర్బార్‌లో వచ్చిన వినతులను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని చెప్పారు. స్థానికంగా పరిష్కారం కాని వాటిని సీఎం డాష్ బోర్డుకు పంపిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ యువజన నేత గండి వంశీదీప్, నాయకులు రెడ్డి నారాయణరావు, సుఖవాసి అజయ్, నీలంశెట్టి శివ, జుత్తాడ రాజు, కునిగంటి కనకరాజు, బొడ్డు అప్పలరాజు పాల్గొన్నారు.

ఘనంగా రెండవ బేసిక్ హాక్ కన్వర్షన్ గ్రాడ్యుయేషన్

విశాఖపట్నం, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : ఐఎన్ఎస్ డేగాలో రెండవ బేసిక్ హాక్ కన్వర్షన్ గ్రాడ్యుయేషన్ వేడుక శుక్ర వారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రతిష్టాత్మక వింగ్ ఆఫ్ గోల్డ్‌ను రియల్ అడ్మిరల్ జనక్ బెవిల్ చేతుల మీదుగా లెఫ్టినెంట్ అతుల్‌కుమార్ ధుల్, సబ్ లెఫ్టినెంట్ ఆస్తా పూనియా అందుకున్నారు. ఈ సందర్భంగా జనక్ బెవిల్ మాట్లాడుతూ భారత నావికాదళంలో ఇప్పటికే ఎంఆర్ ఎయిర్‌క్రాఫ్ట్, హెలీ కాప్టర్‌లతో పైలట్లుగా, నేవల్ ఎయిర్ ఆపరేషన్స్ ఆఫీసర్లుగా మహిళా అధి కారులను నియమించామని తెలిపారు. తాజాగా నావికాదళంలోని ఫైటర్ స్ట్రీమ్‌లోకి ఫైటర్ పైలెట్‌గా సబ్ లెఫ్టినెంట్ ఆస్తా పూనియా అడుగుపెట్టడం ద్వారా నవశకానికి నాందిపలికామని చెప్పారు.



అడ్మిరల్ జనక్ బెవిల్ నుంచి వింగ్ ఆఫ్ గోల్డ్ అందుకుంటున్న ఆస్తా పూనియా

ఓపెన్ జిమ్‌కు శంకుస్థాపన

పెందుర్తి, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : ఆరోగ్యమే మహా సంపద అని 95 వార్డు కార్పొరేటర్ సేనాపతి వసంత అన్నారు. చినముషిడివాడ ఏకలవ్య కాలనీ, శ్రమశక్తినగర్ ఘంటశాల పార్కులో జీవీఎంసీ నిధులు రూ. 18 లక్షలతో ఏర్పాటు చేయనున్న ఓపెన్ జిమ్‌లకు శుక్రవారం ఆమె శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సేనాపతి శంకరరావు, శంకర్ ప్రసాద్, చిన్నాజీ, మూర్తి తదితరులు పాల్గొన్నారు,

విశాఖ టు సీలేరు సీ ప్లేన్

- గుంటవాడ జలాశయాన్ని పరిశీలించిన అధికారులు
- మారెమ్మ ఆలయం వద్ద స్నానాల ఘాట్ ప్రాంతం అనువుగా ఉంటుందని గుర్తింపు

సీలేరు, జూలై 4 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం నుంచి అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలం సీలేరుకు సీ ప్లేన్ నడపాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం స్థానిక జెన్‌కో అధికారులతో కలసి తహశీల్దార్ రామకృష్ణ గుంటవాడ జలాశయం వద్ద పలు ప్రదేశాలను పరిశీలించారు. స్థానిక మారెమ్మ ఆలయం వద్ద గల స్నానాల ఘాట్, మెయిన్‌డ్యామ్ దిగువన, ఎర్త్ డ్యామ్ దిగువన ఉన్న ప్రాంతాలను పరిశీలించారు. ఏ ప్రాంతం సీ ప్లేన్ ల్యాండింగ్‌కు అనుకూలంగా ఉంటుందో చర్చించుకున్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రామకృష్ణ విలేకరులతో మాట్లాడుతూ పర్యాటకాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అల్లూరి సీతారామరాజు జిల్లా సీలేరుకు విశాఖపట్న నుంచి సీ ప్లేన్ నడిపేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించిందన్నారు. ఈ మేరకు ఎనిమిది నెలల క్రితమే సీలేరు, జోలాపుట్ జలాశయాలను పరిశీలించామన్నారు. త్వరలోనే సీలేరుకు సీ ప్లేన్ నడపనున్నారని చెప్పారు. దీనికి సంబంధించిన డీపీఆర్ సిద్ధమవుతుందన్నారు. డ్యామ్ దగ్గర అమ్మవారి గుడి వద్ద ప్రదేశం అనుకూలమన్నారు. సీ ప్లేన్‌కు స్థానిక జెన్‌కో అధికారులు కూడా అంగీకారం తెలిపారన్నారు. సీలేరు కాంప్లెక్సు ఎస్ఈ చంద్రశేఖర్‌రెడ్డి, ఈఈ శ్రీనివాసరెడ్డి, పంప్ స్టోరేజీ ఏడీఈ అప్పలనాయుడు, వీఆర్వో స్వరూప్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పర్యాటక సర్క్యూట్ ఏర్పాటుకు కృషి

- నవంబరులో భీమిలి, డిసెంబరులో విశాఖ ఉత్సవ్
- పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్
- పాండ్రంగిలో ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు



అల్లూరి విగ్రహానికి పూలమాల వేస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

పద్మనాభం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పర్యాటక సర్క్యూట్‌ను ఏర్పాటు చేసి, పద్మనాభంలోని దర్శనీయ ప్రాంతాలను కలుపుతామని పర్యాటక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ చెప్పారు. పాండ్రంగిలో శుక్రవారం అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అల్లూరి జన్మస్థలంలో మ్యూజియంతో పాటు, పద్మనాభం అనంత పద్మనాభుని ఆలయం, పొట్నూరు శ్రీ కృష్ణదేవరాయుల విజయస్థూపం, పద్మనాభ యుద్ధ స్థలంలోని రెండో విజయరామరాజు సమాధి, రంగనాథస్వామి ఆలయాలతో సర్క్యూట్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. విప్లవ వీరుడు అల్లూరి గిరిజనుల ఇబ్బందులపై చలించి విప్లవ శంఖంపూరించారన్నారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ నవంబరులో భీమిలి, డిసెంబరులో విశాఖ ఉత్సవ్‌లను నిర్వహిస్తామన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ పాండ్రంగిలో భరతమాత ఆలయాన్ని నిర్మించి ఏటా జాతర చేస్తామన్నారు. ఈ సందర్భంగా పార్కులో అల్లూరి విగ్రహానికి, జననగృహంలోని విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి ఆర్ఎస్‌డీపీ అప్పలనర్సింహరాజు, జనసేన భీమిలి ఇన్ చార్జి పంచకర్ల సందీప్, భీమిలి ఆర్డీఓ సంగీత్ మాథుర్, టూరిజం శాఖ రీజనల్ డైరెక్టరు జగదీష్, అధికారులు, పాల్గొన్నారు.



అల్లూరి విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న మంత్రి దుర్గేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎమ్మెల్యే గంటా తదితరులు

బీచ్‌రోడ్డులో కలెక్టర్ ఘన నివాళి

బీచ్ రోడ్డు: అల్లూరి సీతారామరాజు ఆశయ సాధనకు యువత కృషి చేయాలని కలెక్టర్ హరేంధిరప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారంబీచ్ రోడ్డులోని అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సమ సమాజ స్థాపనకు స్థాపించాలని అల్లూరి పోరాడారన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో అల్లూరి పాత్ర నిరుపమానమన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ రమణమూర్తి, సీపీఐ నేత జె.వి.సత్యనారాయణ మూర్తి, రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

ఆరిలోవ, జూలై 4 (ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ఎంపికకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ్‌కుమార్ తెలిపారు. ఈ నెల 13లోగా ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా సమర్పించాలన్నారు.

నగరంలో రూ.2.5 కోట్లతో స్కేటింగ్ పార్కు

- అనకాపల్లి జిల్లా కొత్తూరులోకొత్త పార్కు
- వీఎంఆర్‌డీఏ బోర్డు సమావేశంలో తీర్మానం

విశాఖపట్నం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి జిల్లాలోని కొత్తూరులో రూ.5.35 కోట్లతో పెద్ద పార్కు నిర్మించాలని వీఎంఆర్‌డీఏ నిర్ణయించింది. ఇక్కడ శుక్రవారం జరిగిన బోర్డు సమావేశంలో దీనిపై తీర్మానం చేశారు. సర్వే నంబరు 608/1పిలో 5.68 ఎకరాల విస్తీర్ణంలో పార్కు నిర్మిస్తారు. అందులో పిల్లల కోసం ఆటస్థలం, యోగాసనాలు వేసుకోవడానికి వీలుగా ఏర్పాట్లు, యోగా ముద్రలతో కూడిన విగ్రహాలు, జిమ్ పరికరాలు, యాంఫీ థియేటర్, బాస్కెట్ బాల్, బ్యాడ్మింటన్, టెన్నిస్, ఫుట్ బాల్ కోర్టులు, స్కేటింగ్ రింక్ ఏర్పాటు చేస్తామని వీఎంఆర్‌డీఏ ఛైర్మన్, కమిషనర్ కె.విశ్వనాథన్‌లు తెలిపారు. అలాగే విశాఖపట్నం బీచ్ రోడ్డులోని పార్కులో స్కేటింగ్ రింక్ పక్కనే రూ.2.5 కోట్ల వ్యయంతో 63వ జాతీయ రోలర్ స్కేటింగ్ పోటీల నిర్వహణకు, అంతర్జాతీయ పోటీలకు అనుగుణంగా స్కేట్ బోర్డ్ పార్క్ నిర్మించనున్నామని తెలిపారు. ఈ సమావేశంలో పురపాలన, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్ వర్చువల్‌గా పాల్గొన్నారు.

బాలికపై యువకుడి అత్యాచారయత్నం

- నిందితుడిపై పోక్సో కేసు నమోదు.. రిమాండ్‌కు తరలింపు




నిందితుడు చంద్రశేఖర్

మద్దిలపాలెం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): బాలికపై యువకుడు అత్యాచారయత్నానికి ఒడిగట్టాడు. ఈ సంఘటన రేసపువానిపాలెంలో గురువారం జరిగింది. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు త్రీటౌన్ పోలీసుల నిందితుడిని పోక్సో చట్టం కింద అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సీఐ పైడయ్య తెలిపిన వివరాలిలా ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లా రణస్థలానికి చెందిన పిన్నింటి చంద్రశేఖర్ (26) నగరంలో స్విగ్గీ బాయ్‌గా పని చేస్తూ రేసపువానిపాలెంలోఉంటున్నాడు. 11 ఏళ్ల బాలిక ఇంటికి వెళ్లిన చంద్రశేఖర్ ఆమె ఒంటరిగా ఉండడం చూసి మాట కలిపాడు. మాయ మాటలు చెప్పి తన గదికి తీసుకెళ్లి అసభ్యంగా ప్రవర్తించాడు. బాలిక భయపడి వెళ్లిపోవాలని ప్రయత్నించగా బలవంతం చేయబోయాడు. అతడి నుంచి తప్పించుకొని బయటపడిన బాలిక విషయాన్ని తల్లిదండ్రులకు వివరించింది. బాలిక తల్లి మూడోపట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈస్ట్ ఏసీపీ లక్ష్మణమూర్తి సంఘటనా స్థలానికి చేరుకుని కేసు దర్యాప్తు చేశారు. నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించారు.

చిత్రజ్యోతి
★ SINCE 1965 ★

రెండో షెడ్యూల్‌లో ఎన్సీ 24




నాగచైతన్య కథానాయకుడిగా కార్తీక్ దండు దర్శకత్వంలో ఓ చిత్రం (ఎన్సీ-24- వర్కింగ్ టైటిల్) తెరకెక్కుతోంది. బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతోంది. శుక్రవారం హైదరాబాద్‌లో రెండో షెడ్యూల్‌ను ప్రారంభించినట్లు యూనిట్ తెలిపింది. నెలరోజుల పాటు సాగే ఈ షెడ్యూల్‌లో నాగచైతన్యతో పాటు ప్రధాన తారాగణం అంతా పాల్గొంటోంది. ఈ సందర్భంగా యూనిట్ నాగచైతన్య పోస్టర్‌ను విడుదల చేసింది. ఒక చేతిలో గొడ్డలి, మరో చేతిలో తాడుతో మాస్ లుక్‌లో నాగచైతన్య ఆకట్టుకున్నారు. ఈ చిత్రానికి అజనీష్ బి లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ: రఘుల్ ధరుమాన్

వైరల్ వయ్యారి



గాలి జనార్ధన్ రెడ్డి తనయుడు కిరీటి రెడ్డి కథానాయకుడిగా పరిచయమవుతున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'జూనియర్'. రాధాకృష్ణ దర్శకత్వంలో వారాహి చలనచిత్రం బేనర్‌పై రజనీ కొర్రపాటి నిర్మించారు. శ్రీలీల కథానాయిక. ఈ నెల 18న ఈ చిత్రం విడుదలవుతోంది. చిత్ర బృందం ప్రచార కార్యక్రమాల్లో వేగం పెంచింది. 'జూనియర్' నుంచి రెండో పాటను యూనిట్ శుక్రవారం విడుదల చేసింది. 'వైరల్ వయ్యారి' అంటూ సాగే ఈ గీతానికి కల్యాణ్ చక్రవర్తి సాహిత్యం అందించారు. దేవి శ్రీ ప్రసాద్ స్వరాలందించడంతో పాటు హరిప్రియతో కలసి ఆలపించారు. దేవి సంగీతంతో పాటు కిరీటి రెడ్డి, శ్రీలీల స్టెప్పులు ఈ పాటకు ప్రత్యేకాకర్షణగా నిలిచాయి. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: కె. కె. సెంథిల్ కుమార్

పల్లెటూరి సరదాలు



మనోజ్ చంద్ర, మోనిక టి, ఉషా బోనెల ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతోన్న గ్రామీణ నేపథ్య వినోదాత్మక చిత్రం 'కొత్తపల్లిలో ఒకప్పుడు'. నటి, నిర్మాత ప్రవీణ పరుచూరి ఈ సినిమాతో దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు. రానా దగ్గుబాటి సమర్పణలో గోపాల కృష్ణ పరుచూరి, ప్రవీణ పరుచూరి నిర్మిస్తున్నారు. ఈనెల 18న థియేటర్లలో విడుదలవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ ఈ చిత్ర టీజర్‌ని విడుదల చేశారు. మనోజ్ చంద్ర రికార్డ్ డ్యాన్స్ స్టూడియోని నడుపుతున్న యువకుడిగా కనిపించాడు. పల్లెటూరి జీవితాన్ని, సరదాలని అద్భుతంగా ఈ చిత్రంలో చూపించబోతున్నామని చిత్రబృందం పేర్కొంది.

రుణ మంజూరు ప్రక్రియను సులభతరం చేయాలి

- బ్యాంకర్లు, అధికారులకు కలెక్టర్ హరేంధిర ప్రసాద్ సూచన

విశాఖపట్నం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): సామాన్యులు, రైతుల ఆర్థిక లక్ష్యాలకు బ్యాంకర్లు సహకరించాలని కలెక్టర్ ఎంఎన్ హరేంధిరప్రసాద్ పేర్కొన్నారు. వార్షిక రుణ ప్రణాళిక మేరకు సేవలను విస్తృతంచేయడంతోపాటు రుణ మంజూరు ప్రక్రియలో సరళతర విధానాలు పాటించాలన్నారు. కలెక్టరేట్ సమావేశమందిరంలో బ్యాంకర్లు, సంబంధిత శాఖల అధికారులతో శుక్రవారం ఆయన సమీక్షించారు. స్వయంశక్తి సంఘాల సభ్యులకు అందించే రుణాలను రెన్యువల్ చేయాలని, వారి పొదుపు ఖాతాలోని 50శాతం సొమ్మును ఫిక్స్‌డ్ డిపాజిట్ అయ్యేలా చూడాలని అధికారులు, బ్యాంకర్లను ఆదేశించారు. రైతులు, ఎంఎస్ఎంఈ ఔత్సాహికులకు అండగా నిలవాలన్నారు. రుణాల కోసం దరఖాస్తు చేసుకునే వారిని పదేపదే తిప్పించుకోరాదని, ఏదైనా కారణంతో దరఖాస్తు తిరస్కరిస్తే విషయం చెప్పాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రాయోజిత పథకాలు, ప్రాజెక్టులపై శ్రద్ధ వహించాలన్నారు. నాబార్డు ద్వారా అందించే ఆర్థిక సాయం, అమలయ్యే ప్రాజెక్టులు, గృహరుణాల మంజూరు, బ్యాంకు లింకేజ్ తదితర అంశాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలన్నారు. పీఎం సూర్యఘర్‌కు అధిక ప్రాధాన్యమివ్వాలని, డిపాజిట్ల సేకరణతోపాటు రుణ మంజూరుపై దృష్టిసారించాలన్నారు. ఆగస్టు 15లోగా కిసాన్ క్రెడిట్, మత్స్యకార సేవా పథకాల కార్డుల జారీ ప్రక్రియ పూర్తిచేయాలన్నారు. సమావేశంలో లీడ్‌బ్యాంకు మేనేజరు శ్రీనివాసరావు, హౌసింగ్, జీవీఎంసీ యూసీడీ, డీఆర్‌డీఏ పీడీలు సత్తిబాబు, సత్యవాణి, లక్ష్మీపతి, నాబార్డు ఏజీఎం బసంతకుమార్, మత్స్య, పశు సంవర్థక, వ్యవసాయశాఖ జేడీలు లక్ష్మణరావు, కరుణాకరరావు, అప్పలస్వామి, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

జెన్కో జోరు.. రికార్డు స్థాయిలో విద్యుదుత్పత్తి

- మార్కెట్లో కొనకుండానే కరెంటు సరఫరా
- అందుబాటులోకి శ్రీశైలం జలవిద్యుత్
- మొత్తం 199.498 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి
- డిమాండ్‌కు సరిపడా అందడంతో.. బయట కొనుగోలు చేయని డిస్కంలు

అమరావతి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): బహిరంగ మార్కెట్లో విద్యుత్ కొనుగోళ్లకు వెళ్లకుండానే.. డిమాండ్‌కు సరిపడా కరెంటును ఏపీ జెన్‌కో ఉత్పత్తి చేస్తోంది. శుక్రవారం రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసింది. రాష్ట్ర విద్యుదుత్పత్తి సంస్థలు అందించిన సమాచారం మేరకు.. శుక్రవారం 199.498 మిలియన్ యూనిట్లను అవి ఉత్పత్తి చేశాయి. దీంతో.. మార్కెట్లో ఒక్క యూనిట్‌ను కూడా కొనుగోలు చేయకుండా డిస్కంలు డిమాండ్‌ను తట్టుకున్నాయి. శుక్రవారం ఏపీ జెన్కో ఆధ్వర్యంలోని థర్మల్ విద్యుత్కేంద్రాల్లో 78.015 మిలియన్ యూనిట్లు, జలవిద్యుత్కేంద్రాల్లో 19.869 మిలియన్ యూనిట్లు, జెన్కో సోలార్ కేంద్రాల్లో 1.588 మిలియన్ యూనిట్లు, సెంట్రల్ జనరేటింగ్ స్టేషన్లు 10.938 మిలియన్ యూనిట్లు, ఐపీపీ (సెయిల్, హెచ్ఎన్‌పీసీఎల్) 37.945 మిలియన్ యూనిట్లు, పవన విద్యుత్ 57.946 మిలియన్ యూనిట్లు, ప్రైవేటు సోలార్ 18.383 మిలియన్ యూనిట్లు, అంతర్రాష్ట్ర ఉత్పత్తి 1.206 మిలియన్ యూనిట్లు.. మొత్తం 199.498 మిలియన్ యూనిట్లను విద్యుత్ సంస్థలు అందించాయి. డిమాండ్ కూడా అంతే ఉండడంతో డిస్కంలు మార్కెట్లో కొనుగోలు చేయలేదు. శ్రీశైలం కుడిగట్టు జలవిద్యుత్కేంద్రంలో ఉత్పత్తి కొనసాగుతోంది. 720 మెగావాట్లు అందుబాటులోకి వచ్చింది. కృష్ణపట్నం థర్మల్ మూడో యూనిట్ నుంచి 750 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అయింది. వీటితో కలిపే 199.498 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి జరిగింది. ఇంకోవైపు.. థర్మల్ విద్యుదుత్పత్తి బాగానే ఉన్నందున ప్లాంట్లలో బొగ్గు నిల్వలను ఇంకా పెంచాలని విద్యుత్ రంగ నిపుణులు చెబుతున్నారు. వీటీపీఎస్‌లో రోజుకు 41,500 మెట్రిక్ టన్నుల బొగ్గు అవసరం కాగా.. 13 రోజులకు సరిపడా 5,48,586 టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయి. ఆర్టీపీపీలో రోజుకు 28,500 టన్నులు అవసరం కాగా.. రెండున్నర రోజులకు సరిపడా 74,549 టన్నుల నిల్వలే ఉన్నాయి. కృష్ణపట్నం థర్మల్ ప్లాంట్‌లో రోజుకు 29,000 టన్నుల బొగ్గు అవసరం కాగా.. భారీగా 2,30,020 టన్నుల నిల్వలు ఉన్నాయి. సెయిల్‌లో రోజుకు 20,000 మెట్రిక్ టన్నుల బొగ్గుకు గాను 4,72,705 టన్నుల నిల్వలు ఉన్నాయి.

బకాయిలతో డిస్కంలు విలవిల..

రూ.7,562.48 కోట్ల బకాయిలు రాష్ట్ర డిస్కంలను భయపెడుతున్నాయి. నెలలోపే విద్యుత్ బకాయిలను తీర్చాలన్న నిబంధనలను దాటిన మొత్తాలు రూ.3,513.34 కోట్లు ఉన్నాయి. ఈ నెలలో చెల్లించాల్సిన బకాయిలు రూ.4,049.14 కోట్లు. ఈ మొత్తాలను తీర్చడానికి నిధుల కోసం డిస్కంలు అన్వేషణ ప్రారంభించాయి. అప్పులు తీర్చడానికి కొత్త అప్పులు చేయడానికి సిద్ధమవుతున్నాయి.

ఇక 'స్మార్ట్' రేషన్ కార్డులు

- ఏటీఎం కార్డుల్లా రూపకల్పన
- క్యూఆర్ కోడ్‌తో వివరాలు ప్రత్యక్షం
- పాత కార్డుల స్థానంలో కొత్త కార్డులు
- నేతల ఫొటోలు లేకుండా ముద్రణ
- ప్రభుత్వ అధికారిక చిహ్నం, లబ్ధిదారు ఫొటో ఉండేలా చర్యలు
- సిద్ధమవుతున్న కొత్త స్మార్ట్ కార్డులు
- వచ్చే నెలలో పంపిణీకి ఏర్పాట్లు



అమరావతి, జూలై 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రేషన్ కార్డుల రూపుమారుతోంది. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో తయారవుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వం కార్డులకు పార్టీ రంగులు పులిమేసి.. వాటిపై ఒకవైపు జగన్ బొమ్మ, మరోవైపు వైఎస్ రాజశేఖరరెడ్డి బొమ్మను ముద్రించి పంపిణీ చేసింది. ఇప్పుడు వాటికి స్వస్తి చెప్పి.. రాజకీయ పార్టీల రంగులు లేకుండా, నేతల బొమ్మలు ముద్రించకుండా కొత్త కార్డులను రూపొందిస్తున్నారు. పాత వాటి స్థానంలో ఈ కొత్త కార్డులు జారీ చేయడంతో పాటు ఇకపై కొత్తగా మంజూరు చేసే కార్డులన్నీ కూడా స్మార్ట్ కార్డులుగానే ఉండనున్నాయి. బ్యాంకు ఏటీఎం కార్డు తరహాలో క్యూఆర్ కోడ్‌తో ఈ స్మార్ట్ రేషన్ కార్డును రూపొందిస్తున్నారు. ఈ కార్డుల జారీకి పౌరసరఫరాల శాఖ ఇప్పటికే కసరత్తును పూర్తి చేసింది. స్మార్ట్ రేషన్ కార్డుపై ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వ అధికారిక చిహ్నం, మరోవైపు కార్డుదారు (కుటుంబ పెద్ద) ఫోటో ఉంటాయి. ఆ రేషన్ కార్డు నంబరు, రేషన్‌షాపు నంబరు తదితర వివరాలుంటాయి. కార్డు వెనుకవైపు లబ్ధిదారు కుటుంబ సభ్యుల వివరాలుంటాయి. ఈ స్మార్ట్ రేషన్ కార్డును రేషన్ డీలర్ల వద్ద ఉండే ఈ-పోస్ యంత్రాల సహాయంతో స్కాన్ చేస్తే ఆ కుటుంబానికి సంబంధించిన వివరాలతో పాటు రేషన్ సరుకుల వినియోగానికి సంబంధించిన పూర్తి సమాచారం ప్రత్యక్షమవుతుంది. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించే ఈ కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల ముద్రణ కోసం ఏపీటీఎస్ ద్వారా టెండరు ప్రక్రియ పూర్తి చేశారు. ప్రస్తుతం ముద్రణ దశలో ఉన్న కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను వచ్చే నెలలో పంపిణీ చేసేందుకు పౌరసరఫరాలశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

2 లక్షల కుటుంబాలకు కొత్తగా లబ్ధి

రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 1.46 కోట్లకుపైగా కుటుంబాలకు రేషన్ కార్డులు ఉన్నాయి. వైసీపీ హయాంలో అర్హతలున్న నవదంపతులు, పేదలు రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నా అప్పటి ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో లక్షల సంఖ్యలో దరఖాస్తులు మూలనపడి ఉన్నాయి. అధికారంలోకి వచ్చాక కూటమి ప్రభుత్వం.. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రంలో అర్హులైనవారందరికీ కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసింది. దీంతోపాటు తల్లిదండ్రుల నుంచి వేరుపడిన వారికి స్ప్లిట్ కార్డులు, ఉన్న రేషన్ కార్డులలో సభ్యుల చేర్పులు, తొలగింపులు, చిరునామాల మార్పులకు అవకాశం కల్పిస్తూ గత మే నెలలో దరఖాస్తులను స్వీకరించిన సంగతి తెలిసిందే. దీంతో ప్రతి జిల్లా నుంచి లక్షలాదిగా వచ్చిపడిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల కోసం 1,47,187 మంది దరఖాస్తులు చేసుకోగా.. వారిలో 89,864 మందికి కొత్త కార్డులు మంజూరు చేశారు. 38,046 మంది దరఖాస్తులను వివిధ కారణాలతో తిరస్కరించారు. కుటుంబ విభజన (స్ప్లిట్) కార్డుల కోసం 1,43,745 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 1,09,787 మందికి కొత్త కార్డులు మంజూరు చేశారు. 20,403 దరఖాస్తులను తిరస్కరించారు. ఇలా కొత్తగా మంజూరు చేసిన దాదాపు 2 లక్షల కొత్త రేషన్ కార్డులలోని లబ్ధిదారులకు సెప్టెంబరు నెల నుంచి రేషన్ సరుకులు పంపిణీ చేసే అవకాశం ఉంది. కొత్తగా వచ్చిన కార్డులతో రాష్ట్రంలో మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 1.48 కోట్లకు చేరింది.